teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు ... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 79 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 11 జూలై 2024 | పేజీలు : 08 | వెల ₹ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## విడాకుల తర్వాత ముస్లిం మహిళలకు భర్త నుంచి భరణం



**భరణం పెళ్లయిన మహిళలకే కాక మహిళలందరికీ చెల్లుబాటు**

**స్పష్టం చేసిన సుప్రీంకోర్టు**

న్యూ ఢిల్లీ, జులై 10 (తీన్మార్ న్యూస్): క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 125 ప్రకారం ముస్లిం మహిళ తన భర్త నుంచి భరణం పొందేందుకు అర్హులని సుప్రీంకోర్టు బుధవారం పేర్కొంది. సెక్షన్ 125 సిఆర్‌పిసి కింద విడాకులు తీసుకున్న తన భార్యకు మధ్యంతర భరణం చెల్లించాలనే ఆదేశాలకు వ్యతిరేకంగా వ్యక్తి దాఖలు చేసిన

మిగతా 2 లో



### ఫోన్ ట్యాపింగ్ కేసులో మీడియాకు

## హైకోర్టు ఆదేశాలు

**ట్యాపింగ్‌కు గురైన జడ్జిల పేర్లు వెల్లడించద్దని ఉత్తర్వులు జారీ**

ఫోన్ ట్యాపింగ్ కేసులో మీడియాకు తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుపై బుధవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం ఫోన్ ట్యాపింగ్ కేసులో మీడియా సంయమనం పాటించాలని, ట్యాపింగ్ కు గురైన జడ్జిల వివరాలను వెల్లడి చేయొద్దని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ పలు రాజకీయ నాయకులు, హైకోర్టు జడ్జీల ఫోన్లు సైతం ట్యాపింగ్ చేసినట్లు పత్రికల్లో వచ్చిన కథనాలు వచ్చాయి. వాటిని సుమోటోగా స్వీకరించిన హైకోర్టు బుధవారం విచారణ జరిపింది.

హైదరాబాద్, జూలై 10 (తీన్మార్ న్యూస్): మరోవైపు ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుల్ని విచారించిన అధికారులు కీలక విషయాలను రాబట్టారు. అందులో హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్లు కూడా ట్యాప్ చేశామని నింధితులు విచారణలో ఒప్పుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ కు గురైన జడ్జీల పేర్లు ఎక్కడ వాడొద్దు. వారి ఫోన్ నెంబర్లు, కుటుంబ సభ్యుల పేర్లు, ఫోటోలు బహిర్గతం చేయవద్దని హైకోర్టు ఆదేశించింది. వాళ్ల వ్యక్తిగత జీవితాల్లోకి వెళ్లి అనవసరంగా రాద్ధాంతం చేయొద్దు అని మీడియా సంస్థలను హైకోర్టు ఆదేశించింది. అనంతరం ఈ కేసు విచారణను తెలంగాణ హైకోర్టు జూలై 23కి వాయిదా వేసింది.




# ఆదాయపన్ను చెల్లిస్తే రుణమాఫీ బంద్!

**రాజకీయ నేతలు, ప్రభుత్వ ఉద్యోగులకు కూడా అంతే**

**చిన్న, సన్నకారు రైతులకే రుణమాఫీ**

ఐటీ రిటర్నులు దాఖలు చేసినవారికీ పథకం వర్తింపు

రైతు రుణమాఫీ మార్గదర్శకాలపై కొనసాగుతున్న కసరత్తు

ముఖ్యమంత్రి కార్యాలయంలో ఐటీ చెల్లింపుదారుల జాబితా



తెలంగాణ బ్యూరో, జులై 10 (తీన్మార్ న్యూస్): రుణమాఫీ మార్గదర్శకాలపై కసరత్తు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. ఆదాయపు పన్ను చెల్లింపుదారులను, రాజకీయ నాయకులను, ప్రభుత్వ ఉ ద్యోగులను పథకం నుంచి మినహాయించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలుచేసే రైతులు, చిరు ఉద్యోగులకు మాత్రం రుణమాఫీ వర్తింపజేయాలనే ఆలోచనలో ఉ న్నట్లు సమాచారం. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో విధివిధానాలు

మిగతా 2 లో

### పోలీసుశాఖలో మార్పులకు

## సీఎం రేవంత్ శ్రీకారం

**తెలంగాణ డీజీపీ మార్పు**



హైదరాబాద్, జులై 10 (తీన్మార్ న్యూస్): సీఎం రేవంత్ రెడ్డి పోలీసుశాఖలో కీలక మార్పులకు శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే తెలంగాణ డీజీపీని మార్చింది. ఆంధ్ర ప్రదేశ్ క్యాడర్ కు చెందిన జితేందర్ రెడ్డిని, తెలంగాణ పోలీసు బాస్ గా నియమించింది. ఇప్పటికే అన్నిరకాల అధికారిక ఫార్మాలిటీస్ పూర్తి చేసుకొని తెలంగాణ డీజీపీగా నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత డీజీపీ రవిగుప్తను హోం శాఖ స్పెషల్ సెక్రటరీగా బదిలీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం మహబూబాబాద్ పర్యటనలో ఉన్న నేపథ్యంలో అధికారిక ఉత్తర్వులు వెలువడటానికి కాస్త ఆలస్యమైందంట. మరోవైపు ఏపీ సీఎం చంద్రబాబు–తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి భేటీ తరువాత పోలీస్ బాస్ ను మార్చడం ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిన తొలి డీజీపీగా గా జితేందర్ కావడం విశేషం. ప్రస్తుతం డీజీపీ హోదాలో జితేందర్ హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా, విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ జనరల్ గా అదనపు బాధ్యతలు నిర్వర్తించారు.

### ఇంటింటా ఇన్నోవేటర్

## 2024 కార్యక్రమం

**ఆరో ఎడిషన్ కోసం దరఖాస్తుల ఆహ్వానం**

**విజేతలకు ఆగస్టు 15న అవార్డులు**

ఇంటింటా Innovator Exhibition

.. వివరాలు 2లో

### గ్రూప్-2, 3 పరీక్షలు వాయిదా

## పడినట్లు జోరుగా ప్రచారం

**తీవ్ర గందరగోళంలో అభ్యర్థులు**

**పరీక్షలు వాయిదా ప్రచారాన్ని ఖండించిన టీజీపీఎస్సి**




హైదరాబాద్, జులై 10 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో గ్రూప్–2, గ్రూప్–3 పరీక్షలు వాయిదా పడినట్లు సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. దీంతో అభ్యర్థులు తీవ్ర గందరగోళంలో

మిగతా 2 లో



## ఆర్టీసీ ఉద్యోగాలపై ఎండీ వీసీ సజ్జనార్ కీలక ప్రకటన

**ఉద్యోగ నోటిఫికేషన్ల పేరిట ఆన్‌లైన్ మోసాలను నమ్మొద్దు**

**ఉద్యోగార్థులకు ఎండీ వీసీ సజ్జనార్ అలర్ట్**

హైదరాబాద్, జులై 10 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఆర్టీసీలో భర్తీ చేసే ఉద్యోగాలపై ఎండీ వీసీ సజ్జనార్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. ఉద్యోగ నోటిఫికేషన్ల పేరిట ఆన్‌లైన్‌లో వస్తున్న లింకులను నమ్మవద్దని ఆయన కోరారు. ఆర్టీసీలో ఉద్యోగాల భర్తీ కోసం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ ఉ ద్యోగాల భర్తీకి సంబంధించి ఎండీ వీసీ సజ్జనార్

మిగతా 2 లో

## మహిళలందరిని ఎస్‌హెచ్‌జీలలో చేర్పించాలి

**20.02 కోట్ల మొక్కలు నాటాలని టార్గెట్ : సీఎస్**

ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయాలి

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోండి

జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ



హైదరాబాద్, జులై 10 (తీన్మార్ న్యూస్): వచ్చే ఐదేండ్లలో రాష్ట్రంలోని 25 వేల గ్రామ సమైఖ్య సంఘాల (ఎస్‌హెచ్‌జీ) కు కోటి రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించే యాక్షన్ ప్లాన్ సమర్థంగా అమలు చేయాలని సీఎస్ శాంతి కుమారి కలెక్టర్లను ఆదేశించారు. అలాగే మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యాన్ని సాధించేందుకు త్వరలోనే ఒక పాలసీ పేపర్ విడుదల చేస్తామన్నారు. వనమహోత్సవం

మిగతా 2 లో



## నిరుద్యోగుల భావోద్వేగాలతో రాజకీయాలా

**ఓయూలో ఆమరణ నిరాహార దీక్షకు కేటీఆర్, హరీశ్ లకు దమ్ముందా..?సీఎం రేవంత్ రెడ్డి**

పదేండ్లు నిరుద్యోగులను గోస పుచ్చుకున్నరు

మేం వెంటవెంటనే ఉద్యోగాలు భర్తీ చేస్తుంటే అడ్డుకుంటున్నరు

పోటీ పరీక్షలు వాయిదా వేస్తే కోచింగ్‌సెంటర్లే లాభపడ్తయ్

అందుకే కిరాయి మనుషులతో ధర్నాలు చేయిస్తున్నరు

కేసీఆర్ నీకు ముందుంది ముసళ్ల పండుగ

తెలంగాణ బ్యూరో, జులై 10 (తీన్మార్ న్యూస్): నిరుద్యోగుల భావోద్వేగాలతో రాజకీయ లబ్ధి పొందేందుకు కేటీఆర్, హరీశ్‌రావు కుట్ర చేస్తున్నారని విద్యార్థుల శవాల మీద బీఆర్ఎస్ పార్టీని బతికించుకోవాలని చూస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. డీఎస్సీని వాయిదా వేయాలని స్టూడెంట్లను రెచ్చగొడ్తున్న హరీశ్, కేటీఆర్‌కు దమ్ముంటే

మిగతా 2 లో




### ఈ నెల 18 నుంచి ఆగస్టు 5 వరకు

## డీఎస్సీ పరీక్షలు

**వెబ్‌సైట్‌లో అందుబాటులోకి రానున్న హాల్‌టిక్కెట్లు**

**పాఠశాల విద్యాశాఖ వెల్లడి**

తెలంగాణ బ్యూరో, జులై 10 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 18వ తేది నుంచి వచ్చే నెల 5వ తేదివరకు ఆన్‌లైన్‌లో జరిగే డీఎస్సీ పరీక్షలకు సంబంధించిన హాల్‌టిక్కెట్లు నేటి నుంచి వెబ్‌సైట్‌లో

మిగతా 2 లో

## ప్రభుత్వ హాస్టళ్ల పరిస్థితి అధ్వాన్నంగా మారింది

**కాంగ్రెస్ పాలనపై మాజీ మంత్రి కేటీఆర్ విమర్శలు**

తెలంగాణ బ్యూరో, జులై 10 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ హాస్టళ్ల పరిస్థితి అధ్వాన్నంగా మారిందని విమర్శించారు మాజీ మంత్రి కేటీఆర్. కాంగ్రెస్ పాలనపై ట్వీట్ చేసిన కేటీఆర్ మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అని మొత్తానికి కాంగ్రెసోళ్లు వచ్చి పెద్ద మార్పే తెచ్చారని సెటైర్ వేశారు. ఆనాటి కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ



మిగతా 2 లో




## జర్నలిస్టులపై పోలీసుల దాడులేలా..

పోలీసుల దాడులను ఖండించిన మీడియా ప్రతినిధులు

సచివాలయం వద్ద నల్ల బ్యాడ్జీలతో జర్నలిస్టులు నిరసన వ్యక్తం

హైదరాబాద్, జూలై 10 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో వరుసగా జర్నలిస్టులపై జరుగుతున్న పోలీసుల దాడులపై మీడియా ప్రతినిధులు ఖండించారు. పోలీసుల వైఖరికి నిరసనగా బుధవారం రాష్ట్ర సచివాలయం వద్ద కలిగిన

మిగతా 2 లో

# ఇంటింటా ఇన్నోవేటర్ 2024 కార్యక్రమం

తెలంగాణ బ్యూరో, జులై 10 (తీన్మార్ న్యూస్): ఇంటింటా ఇన్నోవేటర్ 2024 ఆరో ఎడిషన్ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం తెలిపింది. గ్రామాల నుంచి ఇన్నోవేషన్లను ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అన్ని వర్గాల్లో ఉన్న ఆవిష్కర్తలు, ముఖ్యంగా గ్రామీణ తెలంగాణలో వారు, వారి అద్భుతమైన ఆలోచనలను, ప్రాజెక్టులను సమర్పించవచ్చు. విజేతలకు ఆగస్టు 15న అవార్డులు అందజేస్తారు. ఆవిష్కర్తలు వారి దరఖాస్తులను నేరుగా వాట్సాప్ నంబర్ 9100678543కు పంపించవచ్చు. పేరు, వయసు, ఫోటో, వృత్తి, గ్రామం, మండలం, ఆవిష్కరణ పేరు, 100 పదాలలో ఆవిష్కరణ వివరణ, ఆవిష్కరణకు సంబంధించిన నాలుగు ఫొటోలు, ఆవిష్కరణ విధులను ప్రదర్శించే రెండు వీడియోలు వచ్చే నెల మూడో తేదీలోపు పంపాలి.

# గ్రూప్-2, 3 పరీక్షలు వాయిదా పడినట్లు జోరుగా ప్రచారం

**మొదటి పేజీ తరువాయి**

పడిపోయారు. ఈ నేపథ్యంలో గ్రూప్స్ పరీక్షలు పోస్ట్‌పోన్ అయినట్లు జరుగుతోన్న ప్రచారంపై ఎట్టకేలకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) క్లారిటీ ఇచ్చింది. గ్రూప్-2, 3 పరీక్షలు వాయిదా వేశారన్న ప్రచారాన్ని టీజీపీఎస్సీ ఖండించింది. తెలంగాణలో యథావిధిగా గ్రూప్-2, 3 పరీక్షలు జరుగుతాయని స్పష్టం చేసింది. పరీక్షలు వాయిదా పడినట్లు సోషల్ మీడియాలో జరుగుతోన్న ప్రచారాన్ని అభ్యర్థులు ఎవరూ నమ్మొద్దని సూచించింది. కాగా, డీఎస్సీ, గ్రూప్స్ పరీక్షలు వెంట వెంటనే ఉంటడంతో ప్రిపేర్ అయ్యేందుకు సమయం లేదని ఏదో ఒక పరీక్షను వాయిదా వేయాలని గత కొన్ని రోజులుగా నిరుద్యోగులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నిరుద్యోగుల డిమాండ్‌కు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి గ్రూప్స్ పరీక్షలను పోస్ట్ పోన్ చేసిందని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారంతో అభ్యర్థులు అయోమయంలో పడిపోగా తాజాగా ఈ ఇష్యూపై స్పందించిన టీజీపీఎస్సీ పరీక్షలు వాయిదా పడినట్లు జరుగుతోన్న ప్రచారమంతా ఫేక్ అని యథావిధిగా గ్రూప్-2, 3 పరీక్షలు జరుగుతాయని స్పష్టం చేసింది. టీజీపీఎస్సీ తాజాగా క్లారిటీతో గ్రూప్-2, 3 పరీక్షల నిర్వహణపై నెలకొన్న గందరగోళానికి తెరపడింది.

# ఆర్టీసీ ఉద్యోగాలపై ఎండీ వీసీ సజ్జనార్ కీలక ప్రకటన

**మొదటి పేజీ తరువాయి**

కీలక అలర్ట్ ఇచ్చారు. ఆర్టీసీ ఉద్యోగార్థులకు ముఖ్య గమనిక అంటూ ఆయన అప్‌డేట్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి మేరకు సంస్థలో 3035 కొలువుల భర్తీకి సంబంధించిన కసరత్తును టీజీఎస్ఆర్టీసీ ప్రారంభించిందని సజ్జనార్ పేర్కొన్నారు. 3035 పోస్టులకు నోటిఫికేషన్ విడుదలైందని, ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలంటూ కొన్ని లింక్ లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఉద్యోగార్థుల అర్హతలు, దరఖాస్తు ఫీజు, తదితర వివరాలను అందులో పేర్కొన్నారు. అవన్నీ ఫేక్. ఆ లింక్‌లను ఉద్యోగార్థులు నమ్మొద్దు. క్లిక్ చేసి వ్యక్తిగత వివరాలను నమోదు చేయొద్దని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం విజ్ఞప్తి చేస్తోంది. అని ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ అలర్ట్ ఇచ్చారు.

# మహిళలందరిని ఎస్‌హెచ్ జీలలో చేర్పించాలి

**మొదటి పేజీ తరువాయి**

మహిళాశక్తి, ప్రజాపాలన సహాయ కేంద్రాలు, అమ్మ ఆదర్శ స్కూళ్ల పనులు, వ్యవసాయ సంబంధ అంశాలు, ధరణి, ఉద్యోగుల బదిలీలు, గృహనిర్మాణం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ చేశారు. సీఎం వరంగల్‌లో వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారని రాష్ట్రంలో ఈ సీజన్ లో 20.02 కోట్ల మొక్కలు నాటాలని టార్గెట్ పెట్టుకున్నామని తెలిపారు. జిల్లాల వారీగా కేటాయించిన లక్ష్యాల మేరకు నాణ్యమైన మొక్కలను నాటాలన్నారు. నాటిన ప్రతీ మొక్కను జియోట్యాగింగ్ చేయడంతో పాటు వాటి మనుగడకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. గ్రామాల్లో 100 శాతం ఖాళీ స్థలాలు కవర్ అయ్యే విధంగా మొక్కలు నాటాలని సూచించారు. ఎస్‌హెచ్‌జీలలో ఇప్పటికీ చేరని మహిళలందందరినీ చేర్పించాలని, రానున్న ఐదేండ్లలో స్వయం సహాయక మహిళలను కోటీశ్వరులు చేయాలన్న లక్ష్య సాధనకు త్వరలోనే ఒక విధాన నిర్ణయ పత్రాన్ని విడుదల చేయనున్నట్టు తెలిపారు. అన్ని జిల్లాల్లో ఇందిరా క్యాంటీన్ ల ఏర్పాటు ను స్పీడప్ చేయాలన్నారు. అసంపూర్తిగా గా ఉన్న అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను రెండు వారాల్లో పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. వర్షాకాల సీజన్‌లో వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ప్రజలను చైతన్య పర్చడంతోపాటు, ఫాగింగ్, యాంటీ లార్వా ఆపరేషన్, ఇంటింటి ఆరోగ్య సర్వే నిర్వహించాలని పేర్కొన్నారు. జిల్లా కేంద్రాలలో 24/7 పనిచేసే హెల్ప్ లైన్లను ఏర్పాటు చేయడంతో పాటు ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటు చేయాలన్నారు.

**ధరణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు**

ధరణిలో ఫిర్యాదుల పరిష్కారానికి మరింత శ్రద్ధ చూపించాలని సీఎస్ కలెక్టర్లను ఆదేశించారు. రెండున్నరేండ్లుగా 57 వేల దరఖాస్తులకు పైగా జిల్లాల్లో పరిష్కారించారని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటినీ పరిష్కరించడానికి ప్రణాళికాబద్ధంగా పనిచేయాలన్నారు. ధరణి దరఖాస్తుల పరిష్కారంలో మంచి పురోగతి ఉందని ప్రశంసించారు. మిగిలినవి రాబోయే 10 రోజుల్లో పరిష్కరించాలన్నారు.

**20లోగా బదిలీలు పూర్తి చేయాలి.**

ఉద్యోగుల బదిలీల ప్రక్రియను ఈనెల 20 వ తేదీ లోగా ఎట్టిపరిస్థితిలో పూర్తి చేయాలని సీఎస్ స్పష్టం చేశారు. రూల్స్‌ప్రకారం బదిలీల ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 49 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినందున, ఒక్కో పాఠశాల ఏర్పాటుకు కనీసం 20 ఎకరాల ప్రభుత్వ భూమిని వెంటనే సేకరించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

# జర్నలిస్టులపై పోలీసుల దాడులేలా..

**మొదటి పేజీ తరువాయి**

మీడియా పాయింట్ వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. మీడియా ప్రతినిధులపై దాడులు చేయడం వారిని అరెస్ట్ చేయడం మీడియా స్వేచ్ఛను హరించడమేనని మండిపడ్డారు. ఇవాళ ఉస్మానియా యూనివర్సిటీలో డీఎస్సీ అభ్యర్థులు, నిరుదోగులు నిరసనలను కవర్ చేసేందుకు వెళ్లిన జీ న్యూస్ రిపోర్ట్, వీడియో జర్నలిస్ట్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. అలాగే నిన్న బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద 10టీవీకి చెందిన మహిళా జర్నలిస్ట్ తో పోలీసులు దురుసుగా ప్రవర్తించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఇందుకు సంబంధించిన వీడియోలు సైతం సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.

# విడాకుల తర్వాత ముస్లిం మహిళకు భర్త నుంచి భరణం

**మొదటి పేజీ తరువాయి**


పిటిషన్‌ను న్యాయమూర్తులు బివి నాగరత్న మరియు అగస్టిన్ జార్జ్ మసిహ్‌లతో కూడిన ధర్మాసనం కొట్టివేసింది. దరఖాస్తు పెండింగ్‌లో ఉన్న సమయంలో, మహిళ విడాకులు తీసుకుంటే, ఆమె (వివాహంపై హక్కుల పరిరక్షణ) 2019 చట్టాన్ని ఆశ్రయించవచ్చని కూడా బెంచ్ తీర్పు చెప్పింది. సెక్యులర్ చట్టంపై ముస్లిం మహిళల (విడాకుల హక్కుల పరిరక్షణ) చట్టం 1986 ప్రబలంగా ఉండదని ధర్మాసనం పేర్కొంది. సెక్షన్ 125 సీఆర్పీసీ కింద పరిహారంతో పాటు 2019 చట్టం కింద పరిహారం కూడా ఉంటుందని బెంచ్ పేర్కొంది. భరణం కోరే చట్టం కేవలం పెళ్లయిన మహిళలకే కాకుండా మహిళలందరికీ చెల్లుబాటు అవుతుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

# నిబంధనలకు విరుద్ధంగా ఉమాదేవి ఆసుపత్రిలో వైద్యం..?

**నిబంధనలను పాటించని ఆసుపత్రిపై చర్యలకై కలెక్టర్ కు వినతి**

**రిజిస్ట్రేషన్ పై ఎంక్వైరీ చేయాలని డిఎం అండ్ హెచ్ఓకి ఆదేశాలు**

**కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలిపిన అర్జీదారు ఎం. క్రాంతి కుమార్**



హన్మకొండ, జూలై 10 (తీన్మార్ న్యూస్): హన్మకొండ జిల్లా పరకాల పట్టణ కేంద్రంలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ రిజిస్ట్రేషన్ మరియు రెగ్యులరేషన్ చట్టం నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఉమాదేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ పై విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బుధవారం కలెక్టర్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్యకి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని క్రాంతికుమార్ తెలియచేశారు. ఈ ఉమాదేవి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి యొక్క ప్రొవిజినల్ సర్టిఫికెట్ మే 2023 రోజున ఇష్యూ కావడం జరిగిందని ఇలా ఇష్యూ చేసిన సర్టిఫికెట్లో నోట్ అని సూచిస్తూ ఈ సర్టిఫికెట్ పొందిన తేదీ నుండి మూడున్నర నెలల తర్వాత నుండి, చట్టం ప్రకారం గడువు ముగియడానికి 30 రోజుల ముందు పర్మినెంట్ రిజిస్ట్రేషన్ కు దరఖాస్తు చేసుకోమని ఉండగా గడువు ముగిసినా కూడా చట్టాన్ని వ్యతిరేకిస్తూ నిబంధనలకు విరుద్ధంగా ఆస్పత్రిలో వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ఈ హాస్పటల్లో ఎక్కడ కూడా రిజిస్ట్రేషన్ నెంబర్, టారిఫ్ వివరాలు, బహిర్గతంగా ప్రదర్శించలేదని, ఎందుకంటే డబ్బు, పలుకుబడి ఉందనే ధీమాతో ఈ దవాఖానను నిర్వహించడం జరుగుతుందని, ఇందులో ఉన్న పేషెంట్లను డబ్బులు కట్టమని వేధిస్తూ ఉంటారన్నారు. ఓ సందర్భంలో ఈ ఆసుపత్రిలో డిశ్చార్జ్ వరకు సమయం ఇవ్వాలని కోరినా కూడా మాట వినకపోగా స్వయంగా డాక్టర్లే బెదిరించ్చారని మారపెల్లి క్రాంతికుమార్ అన్నారు. ఇంకా నిబంధనలకు విరుద్ధంగా ఈ హాస్పిటల్ కార్యకలాపాలను నిర్వహిస్తుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యని కలిసి ఈ హాస్పిటల్ పై శాఖపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయవలసిందిగా కోరడం జరిగిందన్నారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందిస్తూ తక్షణమే డిఎం అండ్ హెచ్ఓకి ఈ హాస్పిటల్ యొక్క రిజిస్ట్రేషన్ వివరాలకు సంబంధించి మరియు క్లినికల్ రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులరైజేషన్ యాక్ట్ ద్వారా నిర్వహించబడుతుందా లేదా అనే విషయాన్ని పూర్తిగా విచారణ జరిపించాలని డిఏంహెచ్ఓకి పిర్యాదు ద్వారా ఆదేశించడం జరిగిందన్నారు. ఇట్టి విషయంపై తక్షణమే స్పందించిన కలెక్టర్ ప్రావీణ్యకి అర్జీదారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# ఆదాయపన్ను చెల్లిస్తే రుణమాఫీ బంద్!

**మొదటి పేజీ తరువాయి**

ఖరారుచేసి, ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపారు. ఈ నివేదికలో పలురకాల ప్రతిపాదనలను వ్యవసాయశాఖ అధికారులు పొందుపరిచినట్లు సమాచారం. రాష్ట్రంలో ఆదాయ పన్ను చెల్లిస్తున్న వారు ఎంతమంది? పన్ను చెల్లించకపోయినా ఐటీ రిటర్నులు దాఖలు చేస్తున్నవారెందరు? అనే వివరాలకోసం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసిన విషయం విదితమే! ఆ వివరాలు ఢిల్లీ నుంచి వచ్చాయని, ఆ జాబితాను ప్రభుత్వం ముందు వ్యవసాయశాఖ ఉంచినట్లు సమాచారం. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పీఎం- కిసాన్ పథకంలో కూడా ఐటీ చెల్లింపుదారులను, రాజకీయ నాయకులను మినహాయించారు.

ఈ క్రమంలో అధిక ఆదాయం ఉండి.. పన్ను చెల్లించేవారికి రుణమాఫీ వర్తింపజేయాల్సిన అవసరంలేదని సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు తెలిసింది. అయితే పిల్లల చదువుల కోసం, ఇంటి నిర్మానం కోసం రుణాలు తీసుకుంటున్న కొందరు రైతులు కూడా ఐటీ రిటర్నులు దాఖలుచేస్తున్నారు. ఇలాంటివారికి రుణమాఫీ వర్తింపజేయాలని భావిస్తున్నట్లు సమాచారం. రాజకీయ నాయకులు, వివిధ పదవుల్లో ఉన్న ప్రజాప్రతినిధులను కూడా రుణమాఫీ పథకం నుంచి మినహాయించే అవకాశాలున్నాయి. పీఎం-కిసాన్ పథకంలో కూడా ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, జడ్పీ చైర్మన్లు, మునిసిపల్ చైర్మన్లు... తదితర ప్రజాప్రతినిధులకు పెట్టుబడి సాయాన్ని కేంద్ర ప్రభుత్వం ఇవ్వటంలేదు. అవే మార్గదర్శకాలను రుణమాఫీ పథకానికి వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వ భావిస్తున్నట్లు తెలిసింది. ఇక ప్రభుత్వ ఉద్యోగుల విషయానికి వచ్చేసరికి.. ఎక్కువ జీతం తీసుకునేవారికి రుణమాఫీ వర్తింపజేసే ఉద్దేశం లేదని, అయితే తక్కువ జీతం తీసుకునే చిరు ఉద్యోగులు రైతుల జాబితాలో ఉంటే... వారి వరకు రుణమాఫీ చేద్దామనే ఉద్దేశంతో ఉన్నట్లు సమాచారం. గత ప్రభుత్వాలు రుణమాఫీ పథకం అమలుచేసిన సందర్భంలో ఈ నిబంధన లేదు.

నిర్ణీత గడువు, కటాఫ్ అమౌంట్ పెట్టుకొని రుణమాఫీ చేశారు. దాంతో కొందరు బడా బాబులు, భూస్వాములకు కూడా రుణమాఫీ పథకం వర్తించింది. అలాంటివారికి ఇప్పుడు రుణమాఫీ వర్తింపజేస్తే... ప్రజాధనం దుర్వినియోగం చేసినట్లే అవుతుందని, చిన్న, సన్నకారు రైతులు, అర్హులకు రుణమాఫీ చేస్తే నిధులు సద్వినియోగం చేసినట్లు అవుతుందనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. కాగా రుణమాఫీ పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను రెండు రోజుల్లో విడుదలచేస్తామని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తాజాగా ప్రకటించారు. దీంతో రుణమాఫీ మార్గదర్శకాలపై రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ అమలుకు ఆగస్టు-15 డెడ్‌లైన్‌గా పెట్టుకున్న విషయం విదితమే! ఈ రెండు, మూడు రోజుల్లో మార్గదర్శకాలతో కూడా జీవో విడుదలైతే... పథకాన్ని అమలుచేయటానికి ఇంకా నెల రోజులు మాత్రమే ఉంటుంది.

రుణమాఫీకి రూ. 31 వేల కోట్లు అవసరమవుతాయనే అంచనా ఉండగా... రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కొన్ని నిధులు సమకూర్చింది. మరో రెండు, మూడు వారాల్లో రుణమాఫీకి సరిపడా నిధులు సమకూర్చుకొని రుణమాఫీ ప్రక్రియను పూర్తిచేయాలని భావిస్తోంది. మరోవైపు 'నేషనల్ ఇన్‌ఫర్మేటిక్ సెంటర్'(ఎన్ఐసీ)లో... బ్యాంకర్లు, పీఏసీఎసల నుంచి వచ్చిన రైతులు, రైతుకుటుంబాలు, అప్పుల జాబితాను జల్లెడ పడుతున్నారు. రేషన్‌కార్డు, సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా రైతు కుటుంబాలను డిసైడ్ చేస్తున్నారు. ఆధార్ కార్డుల ఆధారంగా నంబర్లను సరిపోలుస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు కుటుంబానికి రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేయాలనే లక్ష్యంతో ఉన్న నేపథ్యంలో ఈ కసరత్తు జరుగుతోంది. ప్రభుత్వం మార్గదర్శకాలపై కసరత్తు పూర్తిచేసేలోపు... ఎన్ఐసీలో డేటా ప్రాసెసింగ్ ప్రక్రియను పూర్తిచేయనున్నారు.



# ప్రభుత్వ హాస్టళ్ల పరిస్థితి అధ్వాన్నంగా మారింది

**మొదటి పేజీ తరువాయి**

హాస్టళ్లలో దుస్థితి పురుగుల అన్నం, నీళ్ల చారు పెడితే ఈ నాటి కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ హాస్టళ్లలో బల్లిపడిన టిఫిన్లు, చిట్టెలుకలు తిరిగే చట్నీలు పెడుతున్నారంటూ ట్వీట్ చేశారు. ఇకనైనా ప్రభుత్వం తన తీరు మార్చుకోవాలని కోరారు. మంగళవారం కోమటిపల్లి హాస్టల్లో ఉప్మాలో బల్లి పడి 20 మంది విద్యార్థులకు వాంతులు. సుల్తాన్ పూర్ జేఎన్టీయూ హాస్టల్ లో చట్నీలో చిట్టెలుక దర్శనంతో విద్యార్థులు బెంబేలు. ఈ విషాహారం తింటే విద్యార్థుల ప్రాణాలకు గ్యారెంటీ ఎవరు అల్లారుముద్దుగా పెంచుకున్న తల్లిదండ్రులకు భరోసా ఎక్కడ కలుషిత ఆహారం వల్ల పిల్లలు ఆడుకోవాల్సిన వయసులో ఆసుపత్రుల పాలవుతున్నారు. అస్తవ్యస్థంగా మారిన ప్రభుత్వ వ్యవస్థ వల్లే విద్యార్థులకు ఈ అవస్థ ఈ అస్వస్థత ఇకనైనా కాంగ్రెస్ సర్కారు కళ్లు తెరవాలి. లేకపోతే భావిభారత పౌరుల నిండు ప్రాణాలకే ప్రమాదం వైఫల్యాలను సరిచేయకపోతే ఊహించని విషాదం అంటూ పోస్ట్ చేశారు కేటీఆర్.

# ఈ నెల 18 నుంచి ఆగస్టు 5 వరకు డీఎస్సీ పరీక్షలు

**మొదటి పేజీ తరువాయి**

అందుబాటులోకి రానున్నాయి. డీఎస్సీ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తెలంగాణ అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లి తమ హాల్‌టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకోగలరని పాఠశాల విద్యాశాఖ తెలిపింది. రాష్ట్రంలో మొత్తం 11,062 డీఎస్సీ పోస్టులకు ఈ ఏడాది ఫిబ్రవరిలో నోటిఫికేషన్ వెలువడిన సంగతి తెలిసిందే. ఈ పోస్టుల భర్తీకి మార్చి 4 నుంచి జూన్ 20 వరకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం ఖాళీల్లో సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులు 6,508 ఉండగా, స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 2,629 ఉన్నాయి. లాంగ్వేజ్ పండిట్ పోస్టులు 727, పీఈటీలు పోస్టులు 182 ఉన్నాయి. ప్రత్యేక కేటగిరీ విభాగంలో స్కూల్ అసిస్టెంట్లు 220 పోస్టులు, ఎస్జీటీలు 796 పోస్టులకు నోటిఫికేషన్ వెలువడింది. ఇక, ఈ పరీక్షలకు షెడ్యూలును పాఠశాల విద్యాశాఖ గతనెల 28న ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ షెడ్యూల్ ప్రకారమే జులై 18 నుంచి ఆగస్టు 5 వరకు డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నారు. మొదటిసారిగా కంప్యూటర్ ఆధారిత విధానంలో రోజుకు రెండు షిఫ్టుల్లో ఈ పరీక్షలు జరగనున్నాయి.

**పరీక్షలు వాయిదాపై అభ్యర్థులు ఆందోళనలు**

డీఎస్సీ పరీక్షలను మూడు నెలల పాటు వాయిదా వేసి, మొత్తం 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించాలని అభ్యర్థులు ఓపక్క ఆందోళనలు చేస్తున్నా తెలంగాణ విద్యాశాఖ మాత్రం ముందుగా ప్రకటించిన షెడ్యూలు ప్రకారమే డీఎస్సీ పరీక్షలను నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఈపరీక్షలకు సంబంధించిన హాల్‌టక్కెట్లు నేటి నుంచి అందుబాటులోకి రానున్నాయి.

# నిరుద్యోగుల భావోద్వేగాలతో రాజకీయాలా

**మొదటి పేజీ తరువాయి**

ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్‌కాలేజీ ముందు ఆమరణ నిరాహార దీక్షకు దిగాలి. మిమ్మల్ని ఎవరూ ఆపరు మేమే మీకు కాపలా ఇస్తం. ఎన్ని రోజులు దీక్ష చేస్తరో చూద్దాం. మీ బావబామ్మర్దులిద్దరికీ నిజంగా నిరుద్యోగుల మీద ప్రేమ ఉంటే ఆర్ట్స్ కాలేజీ వద్దకు రండి అని ఆయన సవాల్ విసిరారు. పోటీ పరీక్షలు వాయిదా వేస్తే ప్రభుత్వానికి వచ్చే నష్టం లేదని, కానీ లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలు ఆగమైతాయని, కోచింగ్ సెంటర్లు లాభపడుతాయని తెలిపారు. నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడొద్దన్నారు. కేసీఆర్ ఎప్పుడు బలహీనపడతడో, పతనం అయితడో అప్పుడు విద్యార్థులను రెచ్చగొడ్తడు. వారిని సావగొట్టి వారి శవాల మీద పార్టీని బతికించుకోవాలనే ప్రయత్నం చేస్తడు. ఆరు అడుగులు ఉన్న హరీశ్‌రావు తెలంగాణ ఉద్యమంలో 100 రూపాయలు పెట్టి పెట్రోల్ తెచ్చుకున్నడు కానీ, పది పైసలు పెట్టి అగ్గిపెట్టె తెచ్చుకోలే. ఈయన నాడు డ్రామా ఆడితే అది నిజమని నమ్మిన శ్రీకాంతాచారి లాంటి వందలాది మంది తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసుకున్నరు. కానీ, కేసీఆర్ కుటుంబంలో ఒక్కరైనా బలిదానం చేసుకున్నరా.. అని సీఎం నిలదీశారు. ఇప్పుడు అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ నేతలు మళ్లీ అలాంటి యాక్టింగ్ మొదలుపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేండ్లు నిరుద్యోగులను పట్టించుకోని కేసీఆర్ 2022లో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి ఆ తర్వాత ఎందుకు ఆ పరీక్షలు నిర్వహించలేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. క్యాలెండర్ డేట్ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి పరీక్షలు పెడుతుంటే బీఆర్ఎస్ నేతలు అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. డీఎస్సీ ఎగ్జామ్‌ను పోస్టుపోన్ చేయాలని మోతీలాల్‌అనే లంబాడీ బిడ్డను రెచ్చగొట్టి దీక్షకు కూర్చోబెట్టిన్రు. తర్వాత ఒక దళిత వ్యక్తిని కూర్చోబెట్టిన్రు. ఇప్పుడు మరో కోచింగ్ సెంటర్ ఆయన వచ్చి దీక్షలో కూర్చున్నడు. ఎందుకు మోతీలాల్ కూర్చోవాలె? ఎందుకు జడ్స్ కూర్చోవాలె.. నేను హరీశ్ రావు, కేటీఆర్‌కు సవాల్ విసురుతున్నా. మీ ఇద్దరు దీక్షలో కూర్చోండి. మీరు సావనైనా సావాలె. పరీక్షలు వాయిదా అన్నా పడాలె. మీకు ధైర్యం ఉందా.. ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కాలేజీ దగ్గరికి రండి. ఆమరణ దీక్షకు కూర్చోండి అని సీఎం రేవంత్ అన్నారు. ఇప్పటికే నిరుద్యోగులు ఏండ్ల తరబడి హైదరాబాద్ లో ఉండి పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయిన్రు. ఇంకా కోచింగ్ సెంటర్లలో వేల రూపాయలు ఫీజులు కట్టాల్సిన పని లేకుండా మా ప్రభుత్వం వెంబడి వెంబడే పరీక్షలు పెట్టి ఉద్యోగాలు ఇస్తామంటున్నది. ఒక వేళ పరీక్ష రాసి ప్రభుత్వఉద్యోగం రానివాళ్లు, ఏదైనా ప్రైవేట్ జాబ్ చూసుకొని సెటిలయ్యే అవకాశం ఉంది. ఇందులో తప్పేముంది మీలాగా (బీఆర్ఎస్) పరీక్షలు నిర్వహించి ఫలితాలు ఇవ్వకుండా ఉంటే పేద పిల్లలు కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరిగి, ఇంటికి రాలేక, పట్నంలో ఉండలేక అన్ని రకాలుగా దెబ్బతినే ప్రమాదం లేదా అని సీఎం ప్రశ్నించారు. పోటీ పరీక్షలను పోస్టు పోన్ చేస్తే నష్టపోయేది విద్యార్థులైతే లాభపడేది కోచింగ్ సెంటర్లని అన్నారు. 2022లో నోటిఫికేషన్లు ఇచ్చిన కేసీఆర్ అప్పుడే ఎందుకు పరీక్షలు పెట్టలేదు. ఈ రెండేండ్లుగా నిరుద్యోగులు చదువుతూనే ఉన్నారు. కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. వాయిదా వేస్తే కోచింగ్ సెంటర్లు నడుపుకోవచ్చని వాటి నిర్వాహకులు పైరవీలు కూడా చేస్తున్నరు. నిరుద్యోగుల బలహీనతలను వ్యాపారంగా మార్చుకోవాలని కొందరు ఆర్టిఫిషియల్ ఉద్యమాలను మన కండ్లకు కట్టినట్లు చూపించే ప్రయత్నం చేస్తున్నరు అని మండిపడ్డారు.

**గ్రూప్ 1 ఆగిపోవాలని చూస్తున్నరు**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2022లో గ్రూప్ వన్ నోటిఫికేషన్ ఇచ్చి పరీక్షలు పెడితే ప్రశ్నపత్రాలు లీకై జిరాక్స్ సెంటర్లు, చౌరస్తాల్లో అమ్ముకున్న పరిస్థితి. దీంతో పరీక్షలు రద్దయ్యాయి. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గ్రూప్-1 నోటిఫికేషన్ ఇచ్చి ప్రిలిమ్స్ ఎగ్జామ్స్ నిర్వహించినం. 3 లక్షల మంది పరీక్షలు రాస్తే 31 వేల మంది మెయిన్స్‌కు క్వాలిఫై అయిన్రు. ఇప్పుడు మెయిన్స్ ఎగ్జామ్స్ పెట్టాలంటే 1:50 రేషియోలో కాకుండా 1:100 పిలవాలని బీఆర్ఎస్ అంటున్నది. 1:100 పిలువగానే కోర్టు స్టే ఇస్తదనే దొంగ ఆలోచన చేస్తున్నరు. నోటిఫికేషన్‌లో 1:50 ఇచ్చి, పరీక్షలు అయిపోయాక 1:100 ఎలా ఇస్తారని కోర్టు పరీక్షలు రద్దు చేస్తే పరిస్థితి మళ్లీ మొదటికొస్తది. నిరుద్యోగులు ఆలోచించాలి అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. 2011 తర్వాత 13 ఏండ్లుగా గ్రూప్ వన్ జరగలేదని, డిసెంబర్‌లోగా వెయ్యి మంది ఆఫీసర్లను చేయాలని తాము ప్రయత్నిస్తుంటే, ఈ దొంగలు పరీక్షలను పోస్టుపోన్ చేయాలని అనుకుంటున్నారని బీఆర్ఎస్ నేతలపై ఫైర్ అయ్యారు.

**మోదీ చుట్టూ కేటీఆర్, హరీశ్ పిల్లుల్లాగా తిరుగుతున్నరు**

అసెంబ్లీ ఎన్నికలు జరిగిన నెల తిరగక ముందే తమ ప్రభుత్వాన్ని పడగొడ్తామని బీజేపీ, బీఆర్ఎస్ నేతలు కామెంట్లు చేశారని, మూడు నెలలు కూడా ఉండనీయమని మాట్లాడారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇప్పుడు ఏమైంది? ఈ భూమి మీద బీఆర్ఎస్ ఉండదు. పాతాళానికి పోయింది. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో పెట్టుకుంటే నీ (కేసీఆర్) పార్టీకి పుట్టగతులుండవని ఆ రోజే చెప్పిన. మా పార్టీ కార్యకర్తల ఉసురుతో దుమ్ము కొట్టుకుపోతావ్. నీకు రాజకీయంగా మనుగడ లేదు. ఇప్పటికైనా అర్థం చేసుకో. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని మేం కష్టపడుతున్నం. తెలంగాణ ప్రజలకు నువ్వు క్షమాపణ చెప్పాలి. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ కు అడ్డుపడకుండా శాతనైతే సహకరించు. లేకుంటే ఫామ్‌హౌస్‌లో పడుకొని ఏడ్వు' అని కేసీఆర్‌పై ఫైర్ అయ్యారు. ప్రజా ప్రభుత్వం కాళ్లలో కట్టె పెట్టడానికి తండ్రీకొడుకు, మామాఅల్లుడు (కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు) చూస్తున్నారని, కాళ్లలో కట్టె పెట్టాలని చూస్తే వీపులు విమానం మోత మోగుతాయని ఆయన హెచ్చరించారు. తన దాక వస్తేగాని తెల్వదన్నట్లుగా ఈ రోజు కేసీఆర్ దాకా వస్తేగాని తెలుస్తలేదు. నాలుగు రోజులుగా హరీశ్, కేసీఆర్ ఢిల్లీలో మోదీ చుట్టూ పిల్లుల్లాగా తిరుగుతున్నరు. ఏదో ఒకటి చేసి తమను ఎట్లయినా కాపాడండని మోదీని అడుగుతున్నరు' అని సీఎం అన్నారు.

**కేసీఆర్‌కు ముందుంది ముసళ్ల పండుగ**

తాము చెప్పినట్లు ఈ ప్రభుత్వం వింటలేదని బీఆర్ఎస్ లీడర్లు అంటున్నరు. పదేండ్లు కాంగ్రెస్ కార్యకర్తలను కొట్టి, సంపి, కేసులుపెట్టి, జైలులో పెట్టినప్పుడు కేసీఆర్ కు ఈ దుఃఖం ఎక్కడికిపోయింది. అప్పుడు నీ హయాంలో రాజనీతి, ప్రజాస్వామం ఏమయ్యాయి అని కేసీఆర్‌ను సీఎం రేవంత్‌రెడ్డి నిలదీశారు. నీలాగా దొంగ దెబ్బ తీస్తలేం. అక్రమ కేసులు పెడ్తలేం. బాజాప్త ప్రజలతో ఎన్నికై ఇక్కడికి వచ్చినం. ఆరు నెలల్లో అంతా అయిపోయిందని ఏదేదో మాట్లాడినవ్. కేసీఆర్ నీకు ముందుంది ముసళ్ల పండుగ. ఆ ఎమ్మెల్యే పోయిండు ఈ ఎమ్మెల్సీ మారిండని సన్నాయి నొక్కులు నొక్కుతున్నవ్. అప్పట్లో మా ఎమ్మెల్యేలను గద్దలాగా నువ్వు తన్నుకుపోయింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు.


తీన్మార్
తెలుగు దినపత్రిక

# దెబ్బ తీస్తున్న ప్లాస్టిక్...

పర్యావరణాన్ని కోలుకోని రీతిలో దెబ్బతీస్తున్న ప్రమాదకరమైన అంశాల్లో ప్లాస్టిక్ వినియోగం ఒకటి. గతంలో పట్టణాలకే పరిమితమైన ప్లాస్టిక్ వినియోగం నేడు పల్లెలకూ పాకింది. టీ షాపులు, పండ్ల దుకాణాలు, కిరాణా అంగళ్లలో ప్లాస్టిక్ సంచుల వాడకం బాగా పెరిగింది. ఇలా విచ్చలవిడిగా పెరుగుతున్న ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని నివారించి, వాటికి తగిన ప్రత్యామ్నాయాలు వెతుక్కోవాలనే సంకల్పంతో ఏటా ఏటా జులై 3న అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ ఫ్రీ డే పేరిట జరుపుకుంటున్నాము. 2022లో ప్రపంచంలోనే తొలిసారి బంగ్లాదేశ్ ప్లాస్టిక్ బ్యాగులను నిషేధించింది. ఆ తర్వాత మనదేశంతో బాటు అనేక దేశాలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాయి. మన తెలంగాణ ప్రభుత్వమూ సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌ను 2022లోనే నిషేధించింది. 75 మైక్రాన్ల కంటే తక్కువగా ఉన్న ప్లాస్టిక్‌ను వినియోగిస్తే కఠినచర్యలు తీసుకునేలా జీవో ఇచ్చి.. రెండేళ్లవుతున్నా.. అది అమలులోకి రాలేదు. నేటికీ తెలంగాణ వ్యాప్తంగా అన్ని దుకాణాల్లోనూ యధేచ్ఛగా ప్లాస్టిక్ సంచుల వినియోగం సాగుతూనే ఉంది. ప్లాస్టిక్‌లో బీపీఏ (బిస్ఫెనాల్) అనే రసాయనం హార్మోన్ల అసమతుల్యతకు కారణమవుతుంది. ఇది పునరుత్పత్తి వ్యవస్థ పనితీరును కోలుకోలేని రీతిలో దెబ్బతీయటంతో బాటు కేన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకూ కారణమవుతుంది. ప్లాస్టిక్‌లో థాలేట్స్, ఇతర అనేక రసాయనాలు మనుషుల ప్రాణాలను హరిస్తున్నా.. ప్రజల్లో ఈ విషయంపై చైతన్యం అంతంతమాత్రంగానే ఉంది. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించటానికి ఉద్యమాలేమీ అవసరం లేదు. మనవంతుగా దానిని వాడకపోతే సరి. జీరోవేస్ట్ ఒకరోజులోనే సాధ్యంకాదు గనుక ఇంపర్ఫెక్ట్ జీరో వేస్ట్ (కొంతైనా ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించాలి) అనే పద్ధతిని ప్రయత్నించొచ్చని నిపుణులు చెబుతున్నారు. దీనికోసం వారు అనే ఫార్ములాను సూచిస్తున్నారు. ఇందులో తొలి అంశం..తిరస్కరించటం . బజారులో 4 రకాల కూరగాయలు కొంటే.. 4 ప్లాస్టిక్ సంచులు ఇంటికి చేరుతున్నాయి. ఇవిగాక.. కూల్‌డ్రింక్ సీసాలు, స్ట్రాలు, టిఫిన్ పార్సిల్‌లో ప్లాస్టిక్ స్పూన్, చివరికి గుడిలో ప్రసాదానికీ ప్లాస్టిక్ ప్లేట్లు. అందుకే గుడ్డ సంచీలు వాడటం, ఇంటిలో అటకెక్కించిన స్టీలు, గాజు, రాగి, మట్టి పాత్రలు, గ్లాసులు తీసి వాడుకోవాలని, భోజనానికి ఆకుల విస్తర్లు వాడుకోవాలని నిపుణు?లు సూచిస్తున్నారు. దీనినే 'సస్టెయినబుల్ లివింగ్' (పర్యావరణ హితమైన జీవన విధానం) అంటున్నాం. షాపుల వాళ్లు.. క్యారీబ్యాగ్స్, డిస్పోజబుల్ గ్లాసులు ఇచ్చినా.. వద్దని తిరస్కరించాలి. బయటికి వెళ్లేటప్పుడు గుడ్డసంచీ పట్టుకుపోతే.. 10 క్యారీ బ్యాగ్స్ వాడకం ఆగిపోయినట్లే. ఇక.. రెండవ అంశ.. తగ్గించటం . ఈ విధానంలో వనరుల దుర్వినియోగాన్ని తగ్గించటం ప్రధాన అంశం. అంటే.. ప్రతి పనికీ వాహనం వాడకపోవటం, ఆఫీసులో అత్యంత అవసరం ఉంటేనే ప్రింటవుట్ తీయటం, వీలుంటే ఆ ప్రింటవుట్ రెండోవైపు వాడుకోవటం, ఇంటిలో ఎల్ఈడీ దీపాలు వాడుకోవటం, వాష్‌రూమ్‌లో షవర్ల బదులు కుళాయిలు వాడటం, ప్లాస్టిక్ బదులు గాజు సీసాలు వాడుకోవటం, అనవసరంగా విద్యుత్ దీపాలు, ఏసీలు వాడకపోవటం వంటివి. ప్రతి వనరును మితంగా వాడుకోవటం వల్ల పర్యావరణం మీద ఒత్తిడి తగ్గుతుందనేది ఇందులో లాజిక్. మూడవ అంశం పునర్వినియోగం. ఆలోచించాలే గానీ పాత బట్టలు, బొమ్మలు, ఫర్నిచర్ వంటివాటిని రీయూజ్‌కు వాడుకోవచ్చు. ఇక.. బొత్తిగా పనికి రాదనుకున్నప్పుడు మాత్రమే వాటిని వదిలించుకోవాలి. నాల్గవ అంశం.. మరోలా మార్చటం . ఇంట్లో అవసరం లేని వాటిని మరో రూపానికి మార్చి వాడుకోవటం. ఈ విషయంలో మనదేశంలో ఇంకా తగినన్ని సదుపాయాలు లేవనే చెప్పాలి. చివరి అంశం.. నిర్మూలించటం (ఖీనీబి). పాతరోజుల్లో ఖాళీ స్థలాలలో పెద్ద గొయ్యి తీసి అందులో అట్టముక్కలు, ఎండుటాకులు, టీపొడి, కోడిగుడ్డు పెంకులు, రంపపు పొట్టు, పండ్లు, కూరగాయలు వంటివన్నీ వేసేవారు. ఏడాదికి అదంతా సేంద్రియ ఎరువుగా మారేవి. కనుక ఇలాంటి ప్రయత్నాలూ అవసరమే. ప్రభుత్వం కేవలం ప్లాస్టిక్ నివారణకు ఆదేశాలు జారీ చేసి ఊరుకోవటమే గాక దాని ప్రత్యామ్యాయాల తయారీ, వినియోగాన్ని ప్రోత్సహించాలని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా.. ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులు, జూట్ బ్యాగ్స్ వాడొచ్చిన చెబుతున్నా.. వాటికి ప్రభుత్వం నుంచి తగిన ప్రోత్సహకాలు లభించటం లేదు. అయితే ప్రభుత్వం చొరవతీసుకుని ప్రభుత్వ కార్యాలయాలు, రైతుబజార్లు, దేవాలయాలు, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సులు, ఇతర వాణిజ్య సముదాయాల్లో వీటిని వాడాలనే నియమం తెస్తే వీటి వినియోగం పెరగటమే గాక తయారీ దారులకు డిమాండ్ కూడా పెరుగుతుంది. మరోవైపు.. ప్రజలు కూడా వ్యర్థాల నియంత్రణలో రీథింక్ అనే సూత్రాన్ని పాటించాల్సి ఉంది. ఏదైనా వస్తువు కొనేముందు ఒకటికి రెండు సార్లు ఆలోచించాలి. భవిష్యత్ తరాల కోసం సంపద పోగేయటమే కాదు.. వారికి మంచి ఆరోగ్యాన్ని అందించాల్సిన బాధ్యతా మనమీద ఉందని గుర్తిస్తే.. నేటి నుంచే మనం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకోగలము.

# జర్నలిస్టుల సమస్యల పై వినతి

- జిల్లా లో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలి
- హెల్త్ కార్డులను అన్ని ప్రవేట్ ఆసుపత్రుల్లో పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలి
- జర్నలిస్టుల పిల్లలకు విద్యాసంస్థల్లో ఉచితంగా విద్య అందించాలా చట్టం తీసుకురావాలి
- ప్రక్క రాష్ట్రం కర్ణాటకలో అమలు చేస్తున్న జర్నలిస్ట్ ల పెన్షన్ విధానం తెలంగాణలో అమలు చేయాలి
- విధి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టులకు 10 లక్షల రూపాయలు ప్రకటించాలి
- రైతు భీమా లాగ జర్నలిస్టు లకు బీమా సౌకర్యం కల్పించాలి
- మోడీ ప్రభుత్వంలో రద్దయిన జర్నలిస్టుల రైల్వే పాస్ రాయితీల విషయంపై ఎంపీలు పార్లమెంట్ లో మాట్లాడాలి
- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మహబూబ్ నగర్ జిల్లా కమిటీ
- ముఖ్యమంత్రి తరపున వినతి పత్రాలు తీసుకున్న స్థానిక శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి



Telangana Working Journalist's Federation (TWJF)
(Regd.No. H2843) MAHABUBNAGAR UNIT
Office : 1-7-156/B, New Gunj, Near Boyapally Gate, Mahabubnagar Dist.

| అధ్యక్షులు | కార్యదర్శి | కోశాధికారి | కార్యనిర్వాహక అధ్యక్షులు |
| --- | --- | --- | --- |
| సెల్ : 9553844392 | సెల్ : 9154682826 | సెల్ : 9381641579 | సెల్ : 9989985850 |

Date 9/7/2024



మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, జులై 10(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తొలిసారి జిల్లా కేంద్రానికి అధికారిక కార్యక్రమాల నిమిత్తం వచ్చిన నేపథ్యంలో అభినందనలతో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మహబూబ్నగర్ జిల్లా కమిటీ జర్నలిస్ట్ ల సమస్యల పై నివేదిక అందించింది. జిల్లా అధ్యక్షులు వాకిట అశోక్ కుమార్ కార్యదర్శి గోపాల్ ఆద్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ముఖ్యమంత్రి తరపున మహబూబ్ నగర్ స్థానిక శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి అందరి నుండి వినతులు స్వీకరించి ముఖ్యమంత్రి కి అందజేశారు. మంగళ వారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు ఎమ్మెల్యేలు అధికారుల తో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా లో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టు ల సమస్యల పై జిల్లా ఫెడరేషన్ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు.

**వినతి పత్రంలోని అంశాలు**

జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ప్రభుత్వం ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని కోరారు. హెల్త్ కార్డు లను అన్ని ప్రైవేటు ఆసుపత్రులలో పని చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం జర్నలిస్ట్ లకు ఉన్న రైల్ వే పాస్ రాయితీ లను తొలగించిందని, కేంద్రంలో ప్రతి పక్ష పార్టీగా ఉన్న కాంగ్రెస్ ఎంపీ లు పార్లమెంట్ లో మాట్లాడాలని లేఖలో కోరారు. జర్నలిస్టుల పిల్లలకు విద్యాసంస్థల్లో ఉచితంగా విద్యా అందించేలా చట్టాలు తీసుకురావాలి అని కోరారు. పక్క రాష్ట్రం కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం అక్కడ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించిందని, తెలంగాణ రాష్ట్రంలో కూడా జర్నలిస్ట్ లకు పెన్షన్ అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. విధి నిర్వహణలో జర్నలిస్టులు చనిపోతే కేవలం లక్ష రూపాయలు ఇస్తున్నారని, రైతు బీమా మాదిరిగా జర్నలిస్టులకు 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలి వారి కుటుంబాలకు భరోసా కల్పించాలని వినతి పత్రం ద్వార కోరారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా ముందుగా గుర్తుకు వచ్చేది జర్నలిస్ట్ ప్రజా సమస్యలను అధికారులకు నాయకులకు చెరవేసే వారధి లాగ పని చేస్తూ ప్రపంచానికి తెలిసేలా చేసి పరిష్కరించే దిశగా మార్గం చూపడానికి జర్నలిస్ట్ లు ముందుంటారు. అలాగే ఆ సమస్యలను పరిష్కరించేందుకు ఆ జర్నలిస్టులు నిరంతరం పోరాటం చేసి ఈ సమస్యను పరిష్కరించాలి అని అధికారిని కోరతారు. ఏ వార్త అయిన 365 రోజులు 24/7 పనిచేస్తుంటారు. అలాంటి జర్నలిస్టు జీవితానికి కష్టం వస్తే ఆ సమస్యను పరిష్కరించడానికి ఎవరు ముందు ఉంటారో తెలియని పరిస్థితి నేడు రాష్ట్రం లో నెలకొంది. సంవత్సరాల తరబడి జర్నలిస్ట్ వృత్తిని నమ్ముకుని ప్రజల సమస్యలను తన బుజాన వేసుకొని తమ సమస్యలను పక్కన పెట్టుకుంటూ ముందుకు నడుస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రుల, మంత్రుల, శాసనసభ్యుల, నాయకులు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వార్తల రూపంలో ప్రపంచానికి చాటే జర్నలిస్ట్ లను ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తున్నాయి.

జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇండ్ల స్థలాలు పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చింది ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ మహబూబ్ నగర్ జిల్లా కమిటీ కోరుతున్నది. స్వరాష్ట్ర సాధన నుంచి తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములుగా ముందుకు సాగుతున్న జర్నలిస్టుల కుటుంబాలకు డబల్ బెడ్ రూమ్ కేటాయింపు చేస్తామని నాటి నుంచి నేటి వరకు కాలయాపన కొనసాగుతుందని లేఖ ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటి కొండ కృష్ణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పరిపూర్ణం లు ఉన్నారు.

# మెపా జిల్లా సోషల్ మీడియా ఇంఛార్జిగా తాడేం వినయ్

## నియామక పత్రం అందజేసిన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు



వరంగల్, జూలై 10 (తీన్మార్ న్యూస్): బుధవారం చెన్నారావుపేట మండల కేంద్రం మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ) సమావేశం నర్సంపేట డివిజన్ అధ్యక్షులు పెండ్యాల యాదగిరి ముదిరాజ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై వరంగల్ జిల్లా సోషల్ మీడియా ఇంఛార్జిగా చెన్నారావుపేట మండలం, లింగగిరి గ్రామానికి చెందిన తాడెం వినయ్ ముదిరాజ్ ను నియమించి, నియామక పత్రం అందించారు. అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ జాతి అభివృద్ధి ఐక్యత కోసం ముదిరాజ్ యువత ముందుకు రావాలని కోరారు. రానున్న రోజుల్లో ముదిరాజ్ ఐక్యంగా ఉండి రిజర్వేషన్ కోసం పోరాడాలని అన్నారు. అనంతరం నూతనంగా వరంగల్ జిల్లా సోషల్ మీడియా ఇంఛార్జిగా నియామకం అయిన తాడెం వినయ్ ముదిరాజ్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన మెపా రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బొట్లపల్లి సంజీవన్ కుమార్ ముదిరాజ్ లతో పాటు జిల్లా, మండల నాయకులకు ధన్యవాదాలు తెపుపుతూ జాతి అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తానని, ముఖ్యంగా వరంగల్ జిల్లాలోనీ అన్ని స్థాయిల్లో సంఘ పటిష్ట కోసం సోషల్ మీడియా పరంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కార్యదర్శులు సింగారపు రామ కృష్ణ,దండు చిరంజీవి, నీరటి రాజు, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, గౌరవ అధ్యక్షులు పిట్టల కుమార్, మోటం రవి,దోని చేరాలు, దొంతరబోయి నగేష్ దుండి అశోక్ లతో పాటు కుల బంధువులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా జాతీయ మత్స్య కృషి వలుల దినోత్సవం



ములుగు, జూలై 10 (తీన్మార్ న్యూస్): బుధవారం జిల్లా మత్స్య శాఖ కార్యాలయం, ములుగు నందు జాతీయ మత్స్య కృషి వలుల దినోత్సవంను జిల్లాలోని మత్స్యకారులతో కలిసి ఘనంగా నిర్వహించనైంది. ఈ కార్యక్రమంలో బాగంగా మత్స్యకారులు, చేపల పెంపకందారులు మరియు సంబంధిత వాటాదారులందరికీ సంఘీభావం తెలిపేందుకు ప్రతి సంవత్సరం జూలై 10న జాతీయ మత్స్య రైతుల దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు, ములుగు ముఖ్య అతిథిగా పాల్గొని, ఫీల్డ్ ఆఫీసర్ పి. రమేష్ తో పాటు పలువురు మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా ఒడిశాలోని అంగుల్‌లో 10 జూలై, 1957న ప్రధాన కార్ప్‌ల విజయవంతమైన ప్రేరేపిత పెంపకాన్ని సాధించడంలో చేసిన కృషికి ప్రొఫెసర్ డాక్టర్ హీరాలాల్ చౌదరి మరియు అతని సహోద్యోగి డాక్టర్ అలీకున్హి స్మారకార్థం ఈ వార్షిక కార్యక్రమం జరుపుకోవడం జరుగుతుంది. సంవత్సరాలుగా ప్రేరేపిత పెంపకం యొక్క ఈ మార్గదర్శక పని ఆక్వాకల్చర్ రంగం యొక్క వృద్ధిని సాంప్రదాయ నుండి ఇంటెన్సివ్ ఆక్వాకల్చర్ పద్ధతులకు మార్చింది మరియు ఆధునిక ఆక్వాకల్చర్ పరిశ్రమ విజయానికి దారితీసింది అని తెలియజేయడం జరిగింది. ఈ కార్ర్యమంలో సాధు రఘు, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకర సంఘం అధ్యక్షులు, ములుగు, మత్స్య శాఖ ఫీల్డ్ ఆఫీసర్, పి. రమేష్, మహిళ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షురాలు శ్రీమతి దోలి కళావతి, గరిగే ఉమావతి, ఎరువా రాధిక, మత్స్య రైతులు జి.జోసెఫ్ రెడ్డి-విజయ రాణి, చెరుకుల సమ్మక్క,మత్స్య శాఖ సిబ్బంది ఫిషరీస్ అసిస్టెంట్ లు శ్రీమతి మౌనిక, నిహారిక, ఫిషెర్మన్ బి.కృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లంపల్లి లో వైద్య శిబిరం



టేక్మాల్, జూలై 10(తీన్మార్ న్యూస్): మెదక్ జిల్లా, టేక్మాల్ మండలం, ఎల్లంపల్లి గ్రామంలో టేక్మాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా బుధవారం హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఇందులో భాగంగా మురికికుంటలో నీరు నిలవకుండా జాగ్రత్త పడటం మరియు డెంగ్యూ మలేరియా వ్యాధులు అరికట్టడానికి పరిసరముల పరిశుభ్రత మరియు వ్యక్తిగత పరిశుభ్రత గురించి ఆరోగ్య విద్యను ఊరి ప్రజలకు తెలియజేశారు. ఇందులోనే భాగంగా ఇంటింటికి వెళ్లి ఆశా కార్యకర్తలు సర్వే చేసి ఎక్కడైతే జ్వరముతోగానీ, డయేరియ తోగాని బాధపడుతున్న వ్యక్తులను గుర్తించి వెంటనే వైద్య శిబిరంలో చికిత్సను అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షఫిక్ అహ్మద్, మండల ఆరోగ్య విస్తరణ అధికారి పి సుగుణాకర్, ఏఎన్ఎంలు నవీన, అనసూయ, మరియు ఆశా కార్యకర్త రాణి, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



గోవిందరావుపేట, జూలై 10 (తీన్మార్ న్యూస్): గోవిందరావుపేట మండల పరిధిలో గల దుంపల్లగూడెం గ్రామ పంచాయతీలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త అయిన లాలీ బాయ్ భర్త భూక్య సమ్మయ్య మరణించగా ఈ విషయం తెలుసుకున్న మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్ మృతుని కుటుంబాన్ని బుధవారం పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నరసింహ మాజీ సర్పంచ్ నంద నాయక్ మాజీ సర్పంచ్ మోహన్ రాథోడ్ సురేష్ నాయక్ టీచర్ సోమానాయక్ రిటైర్డ్ టీచర్ అజ్మీర సారయ్య మాజీ సర్పంచ్ రాజు మరియు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొని కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది.

# బోనం ఎత్తుకొని సందడి చేసిన మంత్రి కొండా సురేఖ



వరంగల్, జూలై 10 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లా గీసుగొండ మండలం వంచనగిరిలో బోనాల మహోత్సవం సందర్భంగా మంత్రి కొండా సురేఖ బోనం ఎత్తుకొని సందడి చేశారు. అనంతరం అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కట్టమైసమ్మకు బోనం సమర్పించిన మంత్రి కొండా సురేఖ మొక్కులు చెల్లించుకున్నారు. సకాలంలో వర్షాలు కురిసి ... తెలంగాణ ప్రజలందరూ పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని కట్టమైసమ్మ తల్లిని ప్రార్థించానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, కాంగ్రెస్ నేతలు, మహిళలు పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం, దేవాలయాల అభివృద్ధికి రేవంత్?రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు

# సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**- జవహర్ నగర్ మేయర్స్ శాంతి కోటేష్ గౌడ్**



జవహర్ నగర్, జులై 10(తీన్మార్ న్యూస్): ఏళ్ళనాటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నామని, జవహర్ నగర్ రూపురేఖలు పూర్తిగా మార్చి అందమైన నగరంలా తీర్చిదిద్దుతామని మేయర్ శాంతి అన్నారు. జవహర్నగర్ కార్పొరేషన్ చెన్నాపురం చౌరస్తాలో రూ. 3లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మేయర్ శాంతి హాజరై మాట్లాడుతూ చెన్నాపురం ప్రధాన చౌరస్తాలో రోడ్డు పాడై అనేక ఇబ్బందులు తలెత్తాయని, ఇకపై ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శాశ్వతంగా పరిష్కారం చేశామని అన్నారు. జవహర్నగర్ కార్పొరేషన్ అభివృద్ధిలో వెనకడుగు వేసేదిలేదని, ప్రగతే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు లలితా యాదవ్, ప్రేమల శ్రీనివాస్, సాయి, లావణ్య సతీష్ గౌడ్, రవి, నవీన్, రాజ్కుమార్, శారదమనోధర్రెడ్డి, బల్లి రోజా శ్రీనివాస్, కాంట్రాక్టర్ బాలరాజ్, ఉమర్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**- మావంతు సహకారం అందిస్తాం**

**- ట్రస్ట్ చైర్మన్ ఈపూరి నర్సింహాస్వామి**



రామన్నపేట, జులై 10(తీన్మార్ న్యూస్): మేము మీకు ఏ రకంగానైనా మావంతు సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నామని, మీరు ఉత్తీర్ణత సాధించి చూపాలని, ప్రముఖ న్యాయవాది, ఈపూరి నరసింహ స్వామి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఈపూరి నరసింహస్వామి అన్నారు. రామన్నపేట మండల పరిధిలోని మునిపంపుల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు గత 16 సంవత్సరాల నుండి ట్రస్టు ద్వారా ఉచిత నోటు పుస్తకాలను పంపిణీ చేస్తున్నారు. రెండు పాఠశాలల విద్యార్థులకు సుమారు 1000 నోటు పుస్తకాలను అందజేశారు. విద్యార్థులకు చేస్తున్న మంచి సేవలను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి.స్వామి, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కంచి రవికుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్స్ ధనమ్మ, మహేశ్వరిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుమలరెడ్డి, వెంకటేశ్వర్లు, వసంత, త్రివేణి ప్రసాద్, రేవతి, కృష్ణయ్య, ఉమ, తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అనాధ బాలికలను ఆదుకున్న కాంగ్రెస్ నాయకులు బాదం ప్రవీణ్

**అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తానని హామీ**



ములుగు, జులై 10 (తీన్మార్ న్యూస్): నాడు అమ్మ నేడు ఆలనా పాలన చూసుకునే నాన్న కూడా మరణించడంతో ఇద్దరు బాలికలు అనాధగా మారారు. ఇట్టి విషయం యూట్యూబ్ రాజేష్ మరియు మార్త శ్రీను నుండి తెలుసుకున్న ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకులు బాదం ప్రవీణ్ వెంటనే హైదరాబాద్ బయలుదేరి అనాధ బాలికకు నేనున్నానంటూ ఆదుకొని తన వంతు సహకారంగా తక్షణంగా పదివేలు రూపాయలు అందించి, గుండె ధైర్యాన్ని ఇచ్చారు. బుధవారం హైదరాబాద్ నగరంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని అనాధ బాలికలకు వారు ఉద్యోగం పొందే వరకు పూర్తి విద్యను అందిస్తానని మరియు జీవనానికి అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. అనాధలు దేవుళ్ళతో సమానమని బాదం ప్రవీణ్ అన్నారు వారు మాట్లాడుతూ. బాలికల తండ్రి కొన్నేళ్ల క్రితం బ్రతుకుతెరువు కోసం ఆంధ్రా నుంచి వలస వచ్చి ఇక్కడ జీవనం సాగించాడు సంవత్సరం క్రితం బాలికల తల్లి మృతి చెందగా నిన్న ఆలన పాలన చూసుకునే తండ్రి కూడా మరణించడంతో పిల్లలను పోషించేవారు కరువై దిక్కుతోచని స్థితిలో మిగిలిపోయారు అన్నారు. పెద్ద బాలిక పదవ తరగతి చదువుతుండగా చిన్న బాలిక తొమ్మిదవ తరగతి చదువుతుంది ఈ కుటుంబ పరిస్థితి దీనంగా ఉందని ప్రవీణ్ తెలిపారు.

# అక్రమ భూకబ్జాలపై సత్వరమే చర్యలు చేపట్టాలి

***- తెలంగాణ రాష్ట్ర చైర్మన్ గీత సెల్ డిపార్ట్మెంట్ కేశం నాగరాజ్ గౌడ్***



ఆత్మకూర్, జులై 10(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో అక్రమ భూకబ్జాలపై మరోసారి కొరడ దులిపించిన తెలంగాణ రాష్ట్ర చైర్మన్ గీత సెల్ డిపార్ట్మెంట్ కేశం నాగరాజ్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన ఆత్మకూరు మండల ఎమ్మార్వో రాజు మరియు ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ నాగరాజును సంప్రదించి అక్రమ భూకబ్జాలపై సరైన సర్వే చేయించి త్వరలోనే భూకబ్జాలో పాల్పడిన నాయకులను శిక్షించి ప్రభుత్వ భూములను ప్రభుత్వ ఆధీనంలోకి స్వాధీనం చేసుకోవాలని స్థానిక తహసిల్దార్ ను కమిషనర్ ను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తులసిరాజ్ యాదవ్, ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు, ఆత్మకూర్ పట్టణ యూత్ అధ్యక్షులు సందేపాగ వంశీ, గడ్డం శ్రీకాంత్, ఆత్మకూర్ పట్టణ నాయకులు, పలు గ్రామాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈత,తాటి చెట్లను నరికిన వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలి

**- విచారణ జరిపిన ఎక్సైజ్ ఎస్ఐ గోవర్ధన్**



పెబ్బేరు, జులై 10(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండలం, రంగాపురం గ్రామంలో తాటి ఈత చెట్లు నరికించిన యాదవ కులస్తులు పెండెం బాలయ్య, పెండెం రాజు, పెండెం వెంకటయ్య మరియు వారి కుటుంబ సభ్యులపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని పెబ్బేరు మండల గౌడ సంఘం అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ డిమాండ్ చేశారు. పెబ్బేరు మండలం, రంగాపురం గ్రామంలో యాదవ కులస్తులు అయిన పై వ్యక్తులు జాలు కాలువ ఒడ్డున ఉన్న తాటి ఈత చెట్లను నరికి వేసిన వాటిని సందర్శించి ఎక్సైజ్ సీఐ కార్యాలయంలో మంగళవారం ఎక్సైజ్ ఎస్సై గోవర్ధన్ కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు తీసుకున్న అధికారులు బుధవారం రోజున రంగాపురం గ్రామంలో ఎక్సైజ్ ఎస్సై గోవర్ధన్ ఆధ్వర్యంలో విచారణ చేశారు. అనంతరం మండల గౌడ సంఘం అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ తమ గౌడ సంఘం వృత్తికి దెబ్బ తీసే విధంగా దాదాపు 300 ల తాటి, ఈత చెట్లను నరికించిన యాదవ కులానికి చెందిన పెండెం బాలయ్య, పెండెం రాజు, పెండెం వెంకటయ్య, పెండెం సత్యన్న మరియు వారి కుటుంబ సభ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎవరు ఏమి చేయరనే అహంకారంతో చెట్లను నరికించారని అన్నారు. ప్రభుత్వం ఒకవైపు



హరితహారంలో భాగంగా కోట్లాది రూపాయలు వెచ్చించి గౌడుల అభివృద్ధి, పర్యావరణ రక్షణ కోసం కోసం తాటి ఈత చెట్లను నాటుతుంటే గ్రామాల్లో పెత్తందారులు చెట్లను నరికి వేస్తూ గీత కార్మికుల ఉపాధిని దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిని వెంటనే అరెస్టు చేసి ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం ఎక్సైజ్, పోలీస్, అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని మండల గౌడ సంఘం తరపున డిమాండ్ చేశారు. వారిని అరెస్ట్ చేయని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేయవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రంగాపురం గ్రామస్తులు మరియు గౌడ కుల సంఘం నాయకులు రాజు గౌడ్,వేణు గౌడ్,వెంకట స్వామి గౌడ్, సింగల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య, మరియు గ్రామ రైతులు, ఎక్సైజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యలో ఉన్నత స్థానాలకు ఎదగాలి

**- రామన్నపేట సిసి బ్యాంక్ మేనేజర్ ఉప్పల రవీందర్ కుమార్**



రామన్నపేట, జులై 10(తీన్మార్ న్యూస్): రామన్నపేట మండల పరిధిలోని ఇస్కిల్లా గ్రామంలో గుండ్ల సత్తయ్య మెమోరియల్ అప్పర్ ప్రైమరీ స్కూల్ ఇస్కిల్లా లో చదువుల తల్లి సరస్వతి దేవి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామన్నపేట సహకార బ్యాంకు మేనేజర్ ఉప్పల రవీందర్ కుమార్ హాజరయ్యారు. స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయుల బృందం, అంగన్వాడీ టీచర్స్ కాకులారపు కవిత, మరియు సరిత, నూతన సరస్వతి దేవి విగ్రహం స్కూల్లో విగ్రహ ప్రతిష్టను కు స్కూల్ పిల్లల



తల్లిదండ్రులు పాల్గొని, 18 మంది పిల్లలకు సరస్వతి దేవి పూజా కార్యక్రమంలో అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సహకార బ్యాంకు మేనేజర్ ఉప్పల రవీందర్ కుమార్ మాట్లాడుతూ విద్యాలయంలో సరస్వతి విగ్రహాన్ని పెట్టడం చాలా సంతోషంగా ఉందని పిల్లల భవిష్యత్తు నిర్వహించేది విద్యాలయంలో బోధించే టీచర్ల చేతులో ఉందని వాళ్ల భవిష్యత్తును ముందు తరానికి ఉపయోగపడాలని సూచించారు. అంగన్వాడి పిల్లలకు స్లేట్స్ చాక్ పీస్ ఇట్టి కార్యక్రమానికి వచ్చిన పేరెంట్స్ కు ప్రతి ఒక్కరిని శాలువాతో సన్మానించారు.

# ముదిరాజులను బీసీ (డి) నుండి బీసీ (ఏ)లోకి మార్చాలి

**వాల్ పోస్టర్ ఆవిష్కరించిన శాసన మండలి ఉప సభాపతి బండా ప్రకాష్ ముదిరాజ్**





హన్మకొండ, జులై 10 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకి ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ డీ నుంచి ఏ గ్రూప్ కి మార్చాలని కోరుతూ ఈ నెల 15 నుంచి 20వ తేదీ వరకు ప్రతి మండల రెవిన్యూ ఆఫీసులో ఎంఆర్ఓలకి అలాగే కలెక్టర్ లకి వినతి పత్రాలు ఇవ్వాలని పిలుపునిస్తూ వాల్ పోస్టర్ (గోడ పత్రాల) తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసన మండలి ఉప సభాపతి బండా ప్రకాష్ ముదిరాజ్ బుధవారం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో వారితో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు బల్ల సత్తయ్య, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్ద విజయ్ కుమార్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వరద భాస్కర్ ముదిరాజ్, గణేష్ ముదిరాజ్, కురుమయ్య ముదిరాజ్ ఎర్ర వెంకటయ్య ముదిరాజ్, అశోక్ ముదిరాజ్, గోనెల రాములు, పడాల వెంకటయ్య, మడుగు శంకర్ వరద లక్ష్మయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# డాటా ఎంట్రీ పోస్టుల పరీక్షలకు అభ్యర్థులు హాజరు కావాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు, జులై 10 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ మెడికల్ కళాశాలలో డాటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 11,13,14, 15వ తేదీలలో టైపింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు బుదవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టుల భర్తీకి మే15న నోటిఫికేషన్ నెం.02/2024, తేది 15.05.2024 ద్వారా తేది. 17.05.2024 నుండి 22.05.2024 వరకు దరఖాస్తులు స్వీకరించడమైనదని, తేది.11.06.2024 న అభ్యర్థుల ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్ లను వెబ్ సైట్ https://mulugu.telangana.gov.in/ లో పొందుపరిచి అభ్యర్థనలు స్వీకరించడమైనదని తెలిపారు. 10 డాటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులకు 626 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. అందులో అర్హులైన 502 మందికి టైపింగ్ పరీక్షను గోవిందరావుపేట మండలం పస్రా జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులు అప్లికేషన్ అక్నాలెడ్జ్మెంట్ కార్డ్, ఫోటో కలిగిన గుర్తింపు కార్డుతో పరీక్షకు హాజరుకాగలరని పేర్కొన్నారు. సందేహాలు నివృత్తికి హెల్ప్ డెస్క్ Ph.No: 7013952246 కి ఆఫీస్ సమయంలో (ఉదయం 10:30 నుండి సాయంత్రం 05:00 వరకు) సంప్రదించాలని తెలిపారు.

# ఐఆర్సీటీసీ ద్వారా కాజీపేట, వరంగల్ నుండి ప్రత్యేక టూర్ ప్యాకేజీ


**దివ్య దక్షిణ జ్యోతిర్లింగ యాత్ర**



వరంగల్, జులై 10 (తీన్మార్ న్యూస్): ఐఆర్సీటీసీ ద్వారా కాజీపేట, వరంగల్ నుండి ప్రత్యేక టూర్ ప్యాకేజీతో దివ్య దక్షిణ జ్యోతిర్లింగ యాత్ర. ఈ యాత్ర భారత్ గౌరవ్ ప్రత్యేక టూరిస్ట్ ట్రైన్ లో మొత్తం 8 రాత్రులు 9 పగలుతో ఆగస్టు 4వ తేదీన సికింద్రాబాద్ నుండి ప్రారంభమై ఆగస్టు 12వ తేదీ వరకు సాగుతుంది. ఈ యాత్ర సికింద్రాబాద్, కాజీపేట, వరంగల్, ఖమ్మం, విజయవాడ, తెనాలి, ఒంగోల్, నెల్లూరు, గూడూరు, రేణిగుంట మీదుగా ప్రయాణం సాగుతుంది.ఈ యాత్రలో భాగంగా రామేశ్వరం, అరుణాచలం, మదురై, కన్యాకుమారి, త్రివేంద్రం, తిరుచ్చి, తంజావూరు లాంటి తదితర పుణ్యక్షేత్రాలను సందర్శించడం జరుగుతుంది. ఈ ట్రైన్ లో నాన్ ఏసీకి రూ. 14250, 3ఏసీ కి 21900, 2ఏసీకి 28450గా టికెట్లు అందుబాటులో ఉంటాయి. ఇందులో హోటల్ రూములు, భోజనం, రోడ్డు రవాణా, ప్రయాణ బీమా, టూర్ ఎస్కార్ట్స్ మరియు సీసీ కెమెరాలతో కూడిన సెక్యూరిటీ ఉంటుంది. టికెట్ బుకింగ్ కోసం 9281030749, 8287932229,8287932228 నెంబర్లకు సంప్రదించవచ్చు ఇతర వివరాలకు www.irctctourism.com వెబ్ సైట్ ను చూడగలరు.

# నిరీక్షణ చిల్డ్రన్ హోమ్ ను సందర్శించిన జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ఏ.జయరాజు

**- ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వి.మాధవిలత**



భువనగిరి జిల్లా ప్రతినిధి, జులై 10(తీన్మార్ న్యూస్): భువనగిరి జిల్లా అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు సూచనలు మరియు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ సర్కులర్ ఆదేశాల మేరకు భువనగిరిలోని నిరీక్షణ చిల్డ్రన్ హోమ్ ను న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వి. మాధవిలత సందర్శించి హోమ్ లో బాల, బాలికలకు నిర్వాహకులు కల్పిస్తున్న వసతులు, నిర్వహణ అంశాలను పరిశీలించి జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ మరియు రక్షణ) చట్టం, 2015 పరిధులు, నియమావళి అనుసరించి హోము నిర్వహణ చేయాలని తగు సూచనలు చేసారు. వీరితో పాటు భువనగిరి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్ రావు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు బండారు జయశ్రీ, జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి, భువనగిరి టౌన్ సిఐ. కె. సురేష్ కుమార్, డిసిపిఒ సైదులు, డి.సి.పి.యు. కేర్ టేకర్ అలివేలు, నిర్వాహకులు పి.స్వామిదాస్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలను అరికట్టాలి

**– సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్**



మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, జులై 10(తీన్మార్ న్యూస్): కేంద్ర బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలను అరికట్టాలని, బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చింది కదా 10 ఏళ్లుగా సాగించిన సంస్కరణలు ప్రైవేటీకరణ విధానాలను వేగవంతం అమలు చేసేందుకు సిద్ధమైందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శారద ఆరోపించారు. బుధవారం నాడు వనపర్తి జిల్లా, మదనాపురం మండల కేంద్రంలో కార్మికుల డిమాండ్స్ డే సందర్భంగా తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ జులై 10న ధర్నా నిర్వహించడం జరిగిందని చెప్పారు. అంగన్వాడి టీచర్లకు రిటైర్మెంట్ బెన్ఫిట్ ను రెండు లక్షలు ఇవ్వాలని ఆయాలకు లక్ష రూపాయలు ఇవ్వాలని వారికొచ్చే వేతనంలో సగం పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆశ కార్యకర్తలకు ఫిక్స్ ఆప్టన్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కార్మికులందరికీ కనీస వేతనము 26 వేలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరుణ జిలేఖ బేగం, సలీమా, విజయలక్ష్మి, తార, గంగా, భాగ్య, రాణి, యశోద, కవిత, బుచ్చమ్మ, జ్యోతి, పుష్పావతి, సుజాత, రేష్మ, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆత్మకూరు మండలానికి ఎమ్మెల్యే రాక





ఆత్మకూరు, జులై 10(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి రానున్నారు. అదేవిధంగా స్థానిక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆత్మకూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు రహమతుల ఒక ప్రకటనలో తెలిపారు.

# రాష్ట్రంలో డిఎస్సి యథాతథం.. షెడ్యూల్ ప్రకారమే పరీక్షలు

హైదరాబాద్: రాష్ట్రంలో డిఎస్సి పరీక్షలు యథాతథంగా షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని రాష్ట్ర విద్యాశాఖ స్పష్టం చేసింది. ఈ నెల 18 నుంచి ఆగస్టు 5 వరకు ఆన్‌లైన్‌లో డిఎస్సి పరీక్షలు జరుగనుండగా, ఈ నెల 11వ తేదీ సాయంత్రం డిఎస్సి హాల్ టికెట్లు వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంచుతామని, అభ్యర్థులు తమ హాల్ టికెట్లను డౌన్‌లో డ్ చేసుకోవాలని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఇవి నరసింహారెడ్డి ప్రకటించారు.ఇటీవల టెట్ ఫలితాలు విడుదల కాగా, టెట్‌కు, డిఎస్సికి భిన్నమైన సిలబస్ ఉండటంతో చదవడానికి సమయం సరిపోవడం లేదని పలువురు ఆశావహులు ఆందోళనకు దిగారు. ఈ క్రమంలోనే సోమవారం లక్డీకాపూల్‌లోని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడికి అభ్యర్థులు యత్నించారు. ఈ నేపథ్యంలోనే డిఎస్సి పరీక్షల నిర్వహణలో ఎలాంటి మార్పు లేదని పేర్కొంటూ స్పష్టం చేస్తూ పాఠశాల విద్యాశాఖ ప్రకటన విడుదల చేసింది.

18 నుంచి ఆగస్టు 5 వరకు పరీక్షలు

రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహించనున్న డిఎస్సి –2024 పరీక్షలు ఈనెల 18 నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు నిర్వహించనున్నారు. తొలిసారి కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సిబిటి) విధానంలో డిఎస్సి పరీక్ష జరగనున్నది. రోజుకు రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహించనున్నట్లు డిఎస్సి పరీక్ష నిర్వహించనున్నారు. ఈ మేరకు ఇటీవల సబ్జెక్టుల వారీగా పరీక్షల తేదీలను ప్రకటించారు. డిఎస్సి 2024 ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ మార్చి 4న ప్రారంభంకాగా?గత నెల 20వ తేదీతో గడువు ముగిసిం ది. ఈ ఉద్యోగాలకు మొత్తం 2,79,966 మంది చేసుకున్నారు.

# 42 వీఆర్వో వ్యవస్థను పునరుద్ధరించాలి

**పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సీఎంకు లేఖ**



జగిత్యాల: ప్రభుత్వ పథకాలను అమలు చేయడంలో కీలకపాత్ర పోషించే వీఆర్వో వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి కోరారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖను పంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో అర్హులైన వారికి అందించడంతో పాటు భూసమస్యలు పరిష్కారంలో గ్రామ రెవెన్యూ అధికారులు కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీతో పాటు పదోన్నతుల్లో వివక్ష చూపుతున్నారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తోనే తమ ఉద్యోగాలకు భద్రత లభిస్తుందని, తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే విశ్వాసంతో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సైతం గ్రామ గ్రామాన ప్రజల్లో తెలంగాణ భావజాల వ్యాప్తి పెంపొందించడంతో పాటు తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించి, భాగస్వాములు అయిన వీఆర్వో వ్యవస్థనే రద్దు చేయడం దురదృష్టకమన్నారు. క్షేత్రస్థాయిలో వీఆర్వో వ్యవస్థకు ఎటువంటి ప్రత్యామ్నయం ఏర్పాటు చేయకుండ రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ కార్యాలయాల్లోని వీఆర్వో వ్యవస్థను ఏకపక్షంగా రద్దు చేస్తున్నామంటూ రాష్ట్ర వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న సుమారు ఐదు వేల వీఆర్వో పోస్టులను ఒక్క కలం పోటుతో రద్దు చేసి, రెవెన్యూ వ్యవస్థను నిర్వీర్యం చేయడంతో పాటు ఇతర ప్రభుత్వ విభాగాల్లో ఐదు వేల ఖాళీ పోస్టుల్లో వీఆర్వోలను సర్దుబాటు చేయడంతో సుమారు 10 వేలకు పైగా ప్రభుత్వ విభాగాల్లో భర్తీ చేసే పోస్టులను రద్దు చేసి, నిరుద్యోగులకు తీరని అన్యాయం చేశారని అన్నారు. గ్రామాల్లోని రెవెన్యూ భూముల సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో పర్యటించి, భూసమస్యలు పరిష్కరించడంతో పాటు, ప్రకృతి వైపరీత్యాలతో రైతులు పంటలు నష్టపోయినప్పుడు, నష్టపరిహారం అంచనా వేయడంతో పాటు వాస్తవిక పరిస్థితులకు అనుగుణంగా నివేదిక రూపొందించి, పరిహారం సైతం పంపిణీ చేయటంలో, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అర్హులను ఎంపిక చేయడంతో పాటు, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలు పకడ్బందీగా అమలు చేయటంలో ప్రధాన భూమిక పోషించడంలో కీలక పాత్ర పోషించిన వీఆర్వోల సేవలను మరోమారు క్షేత్రస్థాయిలో భూసమస్యల పరిష్కారంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత పకడ్బందీగా అమలు కోసం వీఆర్వోల వ్యవస్థను పునరుద్ధరించి, రెవెన్యూ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు తగు చర్యలు చేపట్టగలరని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖ లో కోరినట్లు తెలిపారు.

# సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి**

కోరుట్ల, సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి సూచించారు.

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మంగళవారం ఉదయం పట్టణంలోని పారిశుద్ధ్య పనులను అధికారులతో కలసి పర్యవేక్షించారు.

వర్షాకాలం దృశ్య డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గూన్యా తదితర అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు పాటించాలని కమిషనర్ వార్డు ప్రజలకు వివరించారు.. వార్డులోని ఇండ్లల్లో నిల్వ ఉన్నటువంటి నీటిని తీయించారు... ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ అంటు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని పట్టణ ప్రజలకు తెలిపారు. ఇంటి ఆవరణలో నిలువ నీటిని ఉంచుకోకూడదని. ఇంటి చుట్టూ ఎలాంటి చెత్తాచెదారం లేకుండా చూడాలని, దోమలు గుడ్లు పెట్టి పెరుగుదలకు అనుకూలంగా ఉండే పూల కుండీలు, డ్రమ్ములు, పాత టైర్లు, కూలర్లు, కొబ్బరి చిప్పలు, మూత పెట్టని నీళ్ల కుండీలలో నిలువ నీరు ఉండకుండా చూసుకోవాలని, ప్లాస్టిక్ వ్యర్థాలను, పాత సామాన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, దోమ కాటు బారి నుండి తప్పించుకునేందుకు దోమతెరలను, నివారణ మందులను ఉపయోగించాలని చేతులు, కాళ్ళు పూర్తిగా కప్పి ఉంచే పొడవాటి దుస్తులను మాత్రమే ధరించాలని, సాయంత్రం వేళలో కిటికీలు, తలుపులు మూసి ఉంచాలని, నీటి నిల్వలు గల వాటిని ఖాళీ చేయించాలని, ప్రతి ఆదివారం ఉదయం 10 గంటల 10 నిమిషాలు

డ్రై డే ను పాటించాలని తెలిపారు...పట్టణ ప్రజలందరూ తగు సూచనలు పాటించి వ్యాధుల బారి నుండి దూరంగా ఉండాలని కమిషనర్ సూచించారు.

# సీజన్ వ్యాధులపై అప్రమత్తం

సిద్దిపేట: వర్షాకాలం దృష్ట్యా జిల్లా లో సీజనల్ వ్యాధులు భారిన పడకుండా ప్రతి ఒక్కరినీ అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కాన్ఫరెన్స్ హల్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటి సమావేశం జిల్లా అదనపు కలెక్టర్ అధ్యక్షత జరిగింది.ముందుగా ప్రోగ్రామ్ ఆపిసర్ డాక్టర్. విజయ రాణి వర్షకాలం లో ఎదుర్కనే చర్యల గుర్చి క్లుప్తంగా వివరించారు.

ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.జిల్లాలో ప్రతి గ్రామములో ఓఆర్ఎస్ కార్నర్ ఏర్పాటు చేయాలని, ఎవరికైనా డయేరియా తో బాధపడుతున్నట్లయితే వెంటనే తగు చర్యలు తీసుకొని ఎలాంటి ప్రాణహాని లేకుండా కాపాడాలని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని ఆదేశించారు.

అన్ని అంగన్వాడి కేంద్రాల్లో మరియు పాఠశాలలో వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత ముఖ్యంగా చేతుల శుభ్రత పైన వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలి.అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, అంగన్వాడి కేంద్రాల్లో పాఠశాలలో, జీపి లో తగినన్ని ఓఆర్ఎస్ మరియు జింకు టాబ్లెట్లు అందుబాటులో ఉంచాలి. జిల్లాలో రక్షిత మంచినీరు సరఫరా చేసే విధంగా సంబంధిత నీటిపారుదల శాఖ వారు చర్యలు తీసుకోవాలని అలాగే క్లోరినేషన్ ప్రక్రియ సైతం పర్యవేక్షణ చెయ్యాలి.ఆశా కార్యకర్త గ్రామంలో డయేరియాతో బాధపడుతున్న వారిని గుర్తించి లైన్ లిస్టును సిద్ధం చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారికి, ఎమ్మార్వో ఎంపీడీవో, ఇవ్వాలని ఆదేశించారు.గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ లలో సీజనల్ వ్యాధుల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు.వర్షాకాలంలో సాధారణంగా అంటూ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నది కాబట్టి అందులో ప్రధానంగా డయేరియా ఎక్కువైతే ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది. ఎవరికైనా డయేరియా లక్షణాలు ఎక్కువ ఉన్నట్లయితే వెంటనే వారిని ఉన్నతమైన ప్రభుత్వ దవాఖానకు పంపాలి. ప్రతి ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు ప్రతి ఒక్కరూ ఈ డయేరియాను అంతం చేయడానికి ప్రయత్నం చేస్తున్నం.ఈ కార్యక్రమము ఆగస్టు 31 వరకు నిర్విరామంగా జరుగుతుందని తెలిపారు. డయేరియా వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ద్వారా తగిన చికిత్సలు తీసుకొని ఆరోగ్యంగా ఉండేటట్లు సహకరించాలని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిఎంఅండ్ఎచ్ఓ డా. పుట్ల శ్రీనివాస్, డిఆర్డిఎ పీడి జయదేవ్ ఆర్యా, డిపిఓ దేవకి దేవి, డీడబ్ల్యూవో శారద, డిఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డబ్లుఎస్ ఈఈ గిరిధర్, మున్సిపల్ కమిషనర్లు, ఆర్సిఓ నిర్మల, డిప్యూటీ డిఎంఅండ్ఎచ్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు సైబర్ నేరాలపై సిటిజన్ స్కూల్ విద్యాయూర్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించిన

**సిద్దిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్**

సిద్దిపేట: ఈ సందర్భంగా టూటౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ మాట్లాడుతూ. గంజాయి ఇతర మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని ఒకసారి అలవాటు పడితే జీవితాలు దుర్భరంగా మారుతాయని చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు ఎవ్వరూ బానిస కావద్దని, తల్లిదండ్రుల పడుతున్న కష్టాన్ని చూసుకుంటూ చదువుకోవాలని సూచించారు.మనిషి మనుగడకు చదువు చాలా ముఖ్యమని చదువుకుంటే ఎక్కడైనా ఏ ప్రదేశం లోనైనా బతకవచ్చని తెలిపారు. మీరు ఉంటున్న ప్రదేశంలో కానీ మీకు తెలిసిన వారు కానీ ఎవరైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడినట్లు కానీ అమ్ముతున్నట్లుగానే తెలిస్తే వెంటనే స్కూల్ యాజమాన్యానికి లేదా పోలీసులకు సమాచారం అందిం చాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాల న్నారు ఈ మధ్యకాలంలో కొరియర్ల పేరుతో సైబర్ నేరాలు జరుగుతున్నాయి వాటిపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని పేర్కొన్నారు. లోన్ యాప్,లాటరి, పార్ట్ టైమ్ జాబ్, విదేశీ ప్రయాణం, తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభం, పాన్ కార్డ్ అప్డేట్స్, ఆధార్ కార్డు లింక్, పేర్లతో సైబర్ మోసాలు, మెసేజ్ రాగానే ఆశపడి మోసపోకండి అప్రమత్తంగా ఉండండి. చాలా ముఖ్యమని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు తక్షణమే కాల్ చేసినచో అమౌంటు ఫ్రిజ్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. సైబర్ నేరగాళ్లు ఆశ, భయం అనే రెండు అంశాల మీద సైబర్ నేరస్తులు సైబర్ నేరాలు చేస్తున్నారు. నకిలీ లాటరీలు, నకిలీ ఉద్యోగ ప్రకట నలు, నకిలీ బ్యాంకు అకౌంట్ సమాచారం మరియు నకిలీ గిఫ్టు బాక్సులు, లోన్ యాప్ ,పార్ట్ టైమ్ జాబ్, తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభం, పింక్ వాట్సాప్ పేర్లతో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మన వ్యక్తిగత సమాచారాన్ని ఎప్పుడు సామాజిక మాధ్యమాలలో పంచుకోకూడదు ఎందుకంటే సైబర్ నేరగాళ్లు ఇలాంటి అవకాశాల కోసం వేచి చూస్తారు కావున ఫోన్లు వాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ మరియు కరస్పాండెంట్ శ్రీజ, బాలకృష్ణ హరి అకాడమిక్ ఇంచార్జ్ సుధాకర్, విద్యార్థినీ విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేతన్నలు, చేనేతల ప్రాణాలు తీస్తున్న కాంగ్రెస్ సర్కార్

**బతుకమ్మ చీరల పంపిణీ నిలిపివేసే కుట్ర చేస్తున్న సీఎం**

**కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మళ్లీ ఆత్మహత్యలు. ఇప్పటికే 10 మంది నేతన్నల ఆత్మహత్యలు**

**ఆనాలోచిత నిర్ణయాలు మాని నేతన్నలు, చేనేతలకు ఉపాధి కల్పించాలని కేటీఆర్ డిమాండ్**

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక నేతన్నలు, చేనేతల పై కక్ష గట్టి వారి ప్రాణాలు తీస్తుందని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక నేతన్నలు, చేనేతల ఆత్మహత్యలు నివారించి వారికి ఉపాధి కల్పించే ఉద్దేశంతో బతుకమ్మ చీరల పంపిణీని ప్రారంభించామన్నారు. 7 ఏళ్ల పాటు కొనసాగిన ఈ బతుకమ్మ చీరల ఆర్డర్ల కారణంగా రాష్ట్రంలో చేనేతలు, నేతన్నల ఆత్మహత్యలు ఆగిపోయాయని గుర్తు చేశారు. ఏటా రూ. 350 కోట్ల బడ్జెట్ తో బతుకమ్మ, రంజాన్, క్రిస్ మస్ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం కోటి చీరలను పంపిణీ చేసేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బతుకమ్మ చీరల పంపిణీని నిలిపివేయాలని కుట్ర చేస్తుందని కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ సదుద్దేశంతో చేపట్టిన బతుకమ్మ చీరల పంపిణీ కారణంగా పేద మహిళలకు పండుగ పూట ప్రభుత్వ కానుకగా చీర అందేదన్నారు. అదే విధంగా చేనేత కార్మికులు, నేతన్నలు అనుబంధంగా ఎంతో మంది ఉపాధి పొందే వారన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. తమ ప్రభుత్వం మీద కక్షతో నేతన్నలు, చేనేతల ఉసురు తీయవద్దని ట్విట్టర్ వేదికగా ప్రభుత్వాన్ని కోరారు. బతుకమ్మ చీరల ఆర్డర్లు నిలిపివేసిన కారణంగా ఇప్పటికే 10 మంది ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బతుకమ్మ ఆర్డర్లు రద్దు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు ఓ ఆంగ్ల పత్రికలో వచ్చిన ఆర్టికల్ ను ట్విట్టర్ లో కేటీఆర్ పోస్ట్ చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాలోచిత చర్యలు మాని వెంటనే బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇచ్చి నేతన్నలు, చేనేతలకు ఉపాధి కల్పించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# ఈ సారి ఉద్యోగులకు గుడ్ న్యూస్

న్యూఢిల్లీ, ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం బడ్జెట్ (బడ్జెట్ 2024) ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు ప్రారంభించింది. జూలై 22న పార్లమెంటులో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టవచ్చని భావిస్తున్నారు. అయితే తేదీ మాత్రం ఇంకా ఖరారు కాలేదు. ఇదిలా ఉంటే ఈ సారి బడ్జెట్ లో పీఎఫ్ ఖాతాదారులకు ప్రభుత్వం భారీ గిఫ్ట్ ఇవ్వొచ్చని, వేతన పరిమితిని పెంచే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) ఉద్యోగుల వేతన పరిమితిని పెంచవచ్చని ఒక నివేదిక పేర్కొంది. దశాబ్దకాలంగా ఈ పరిమితిని రూ.15,000గా ఉంచిన కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ కొన్నేళ్లుగా ప్రావిడెంట్ ఫండ్ పరిమితిని పెంచే అంశాన్ని పరిశీలిస్తోంది. ప్రభుత్వం ఈ పరిమితిని రూ.25 వేలకు పెంచే అవకాశం ఉందని ఇందుకు కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసిందని తెలుస్తోంది.

చివరి మార్పు 2014, సెప్టెంబర్ లో జరిగింది

పీఎఫ్ అనేది కేంద్ర ప్రభుత్వం మద్దతిచ్చే పొదుపు, విరమణ నిధి. ఇది సాధారణంగా ఉద్యోగులు, వారి యజమాన్యుల భాగస్వామ్యంతో స్థాపించబడుతుంది. ఉద్యోగి, కార్మికుల విరమణ సమయంలో ఆర్థిక భద్రత కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశం. ఇది ఉద్యోగులకు సురక్షితమైన, పన్ను–ప్రభావవంతమైన విరమణ ప్రయోజనాల్లో ఒకటిగా పరిగణించబడుతుంది. ప్రావిడెంట్ ఫండ్ పరిమితి ప్రస్తుతం రూ.15,000 గా ఉంది. ఉద్యోగుల భవిష్య నిధి కింద కంట్రిబ్యూషన్ గరిష్ట పరిమితిని కేంద్రం చివరిసారిగా 2014, సెప్టెంబర్ 1న రూ.6,500కు సవరించింది.

ఈపీఎఫ్ 1 ముఖ్యమైన విషయాలు

1 ఉద్యోగులు, కార్మికుల కోసం కేంద్రం అమలు చేస్తున్న సామాజిక భద్రతా పథకం ఇది.

2. మీ జీతం నెలకు రూ.15,000 అయితే ఈ స్కీమ్ లో చేరడం తప్పనిసరి.

3. మీరు ఉద్యోగం చేస్తే, మీ కంపెనీ మీ జీతం నుంచి కొంత భాగాన్ని మీ ఈపీఏపీ ఖాతాలో వేస్తుంది.

4. ఈ డబ్బు కేంద్ర ప్రభుత్వ నిధిలో ఉంటుంది. అవసరమైన సమయంలో వడ్డీతో ఉపయోగించవచ్చు.

5. మీ కంపెనీ మీకు ఈపీఎఫ్ అకౌంట్ నెంబర్ ఇస్తుంది. ఈ ఖాతా నెంబరు కూడా మీకు బ్యాంకు ఖాతా వంటిది, ఎందుకంటే మీ డబ్బు మీ భవిష్యత్తు కోసం ఇందులో ఉంది.

వేతన పరిమితిని ఎప్పుడు, ఎంత పెంచారు..

1 నవంబర్, 1952 నుంచి 31 మే, 1957 వరకు రూ.300

1 జూన్, 1957 నుంచి 30 డిసెంబర్, 1962 రూ.500

31 డిసెంబర్, 1962 నుంచి 10 డిసెంబర్, 1976 రూ.1000

11 డిసెంబర్, 1976 నుండి 31 ఆగస్టు, 1985 రూ.1600

1 సెప్టెంబర్, 1985 నుంచి అక్టోబర్ 31, 1990 రూ.2500

1 నవంబర్, 1990 నుండి 30 సెప్టెంబర్, 1994 రూ.3500

1 అక్టోబర్, 1994 నుండి 31 మే, 2011 వరకు రూ.5 వేలు

1 జూన్, 2001 నుండి 31 ఆగస్టు, 2014 వరకు రూ.6500

ప్రస్తుతం 1 సెప్టెంబర్ 2014 నాటికి రూ.15 వేలు

ఈపీఎఫ్ఓ చట్టాన్ని పరిశీలిస్తే ఏ ఉద్యోగికైనా బేస్ పే, డీఏలో 12 శాతం పీఎఫ్ ఖాతాలోనే ఉంటుంది. దీనిపై సంబంధిత కంపెనీ కూడా అదే మొత్తాన్ని అంటే 12 శాతం ఉద్యోగి పీఎఫ్ ఖాతాలో జమ చేస్తుంది. అయితే కంపెనీ చేసిన కంట్రిబ్యూషన్ లో 3.67 శాతం ఈపీఎఫ్ ఖాతాకు, మిగిలిన 8.33 శాతం పెన్షన్ స్కీమ్ కు వెళ్తోంది.

# 10 లక్షల వరకు ఆయుష్మాన్ భారత్

హైదరాబాద్, ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఈ నెలలో పూర్తి బడ్జెట్ (కేంద్ర బడ్జెట్ 2024)ను ప్రవేశపెట్టనుంది. ఈ సారి దేశంలో సంకీర్ణ ప్రభుత్వం ఉంది కాబట్టి అది జనాకర్షకంగా ఉంటుందని సర్వత్రా భావిస్తున్నారు. ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన (పీఎంజేఏవై), ఆయుష్మాన్ భారత్ పథకానికి సంబంధించి ప్రభుత్వం ఈ బడ్జెట్ లో కొన్ని కీలక ప్రకటనలు చేసే అవకాశం ఉంది. ఆయుష్మాన్ భారత్ పథకం కింద కవరేజీ పరిమితిని రూ. 5 లక్షల నుంచి పెంచే అంశాన్ని కేంద్రం పరిశీలిస్తోంది, ఆయుష్మాన్ భారత్–ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన లబ్ధిదారుల సంఖ్య, భీమా మొత్తాన్ని పెంచాలని ఎన్డీయే ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ పథకం కింద లబ్ధిదారులకు లభించే కవరేజీ పరిమితిని ఏడాదికి రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. వచ్చే మూడేళ్లలో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకం కింద లబ్ధిదారుల సంఖ్యను రెట్టింపు చేయాలని ఎన్డీయే ప్రభుత్వం భావిస్తోంది.రాబోయే మూడేళ్లలో ఏబీ–పీఎంజేఏవై కింద లబ్ధిదారుల సంఖ్యను రెట్టింపు చేస్తామని ప్రభుత్వం ప్రకటిస్తే.. దేశ జనాభాలో మూడింట రెండొంతుల మందికి ఆరోగ్య రక్షణ లభిస్తుంది. చికిత్స కోసం భారీగా ఖర్చు చేయడం కుటుంబాలను అప్పుల ఊబిలోకి నెట్టడానికి ప్రధాన కారణాల్లో ఒకటి కాబట్టి ప్రభుత్వం ఈ విషయాన్ని పరిశీలిస్తోందని నివేదిక వర్గాలు తెలిపాయి. ఆయుష్మాన్ యోజన కవరేజీ పరిమితిని ప్రస్తుతం ఉన్న రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచే ప్రతిపాదనను కూడా ప్రభుత్వం పరిశీలిస్తోందని తెలిపారు.కేంద్రం ఈ నెలలో సాధారణ బడ్జెట్ ను ప్రవేశపెట్టబోతోంది. జూలై 23న బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నట్లు నిర్ణయించారు. ఈ ప్రతిపాదనలు లేదంటే అందులోని కొన్ని భాగాలను ఈ బడ్జెట్‌లో ప్రకటించే అవకాశం ఉంది. ఈ ప్రతిపాదనలకు ఆమోదం లభిస్తే జాతీయ ఆరోగ్య ప్రాధికార సంస్థ రూపొందించిన అంచనాల ప్రకారం ప్రభుత్వ ఖజానాపై ఏటా రూ.12,076 కోట్ల అదనపు భారం పడుతుంది. 70 ఏళ్లు పైబడిన వారితో సహా మరో 4–5 కోట్ల మంది లబ్ధిదారులు ఈ పథకం పరిధిలోకి వస్తారని తెలుస్తోంది.ఆయుష్మాన్ భారత్–పీఎంజేఏవైకి రూ.5 లక్షల పరిమితిని 2018లో నిర్ణయించారు. ఇప్పుడు ద్రవ్యోల్బణం, మార్పిడితో సహా ఇతర ఖరీదైన చికిత్సల విషయంలో కుటుంబాలకు ఉపశమనం కలిగించేందుకు, ఈ పథకం కింద అందుబాటులో ఉన్న కవరేజీ పరిమితిని రెట్టింపు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నారు. జూన్ 27న పార్లమెంట్ సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ 70 ఏళ్లు పైబడిన వృద్ధులందరికీ ఆయుష్మాన్ పథకం వర్తిస్తుందని, వారికి ఉచిత వైద్యం అందుతుందని చెప్పారు.

# రేవంత్ చెప్పినట్టే చేద్దాం...

హైదరాబాద్, సీఎం రేవంత్ రెడ్డి లాంటి వాళ్లు చెబితేనో నా బాధ్యత నాకు గుర్తు రాదని నేను ఎప్పుడు బాధ్యతతోనే ఉంటానంటూ హీరో సిద్ధార్థ్ చేసిన కామెంట్స్ వైరల్‌గా మారాయి. డ్రగ్స్‌పై కచ్చితంగా సినిమా వాళ్లు వీడియో చేయాలన్న ప్రతిపాదనపై భారతీయుడు 2 ప్రెస్‌మీట్‌లో అతను ఇలా స్పందించాడు. కాసేపటికి మరో వీడియో రిలీజ్ చేశాడు. తన మాటలను వక్రీకరించారని... ఇలాంటి విషయాల్లో ప్రభుత్వాలకు తన సపోర్ట్ ఎప్పుడూ ఉంటుందని అన్నాడు. రేవంత్ రెడ్డి చెప్పినట్టు పిల్లల భవిష్యత్ మనలాంటి వాళ్లపై కూడా ఆధార పడి ఉంటుందని అందుకే డ్రగ్స్‌కు దూరంగా ఉంచడం అందరి బాధ్యత అని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తన ఫుల్ సపోర్టు ఉంటుందని చెప్పుకొచ్చాడు.  కొన్నేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వాలు.. సినీ పరిశ్రమపై ప్రత్యక్షంగా ప్రభావం చూపించడం మొదలుపెట్టాయి. ప్రభుత్వాలు మారుతున్నకొద్దీ ఏదో ఒక విధంగా సినీ పరిశ్రమపై ప్రభావం పడుతూనే ఉంది. అదే విధంగా తెలంగాణలో ప్రభుత్వం మారి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా మారిన తర్వాత ఇండస్ట్రీలో ఒక పెద్ద మార్పు తీసుకురావాలని ఆయన అనుకున్నారు. అందుకే పాన్ ఇండియా చిత్రాలకు టికెట్ రేట్లు పెరగాలంటే ఆ సినిమాలో పనిచేసిన యాక్టర్లు.. ఏదో ఒక సోషల్ మెసేజ్‌ను రికార్డ్ చేసి విడుదల చేయాలని ఆయన అన్నారు. దీనిపై తాజాగా 'భారతీయుడు 2' తెలుగు ప్రెస్ మీట్‌లో హీరో సిద్ధార్థ్ స్పందించాడుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన కొత్త రూల్ గురించి మాట్లాడుతూ యాక్టర్లుగా మీకు సామాజిక బాధ్యత ఉందా అంటూ 'భారతీయుడు 2' ప్రెస్ మీట్‌లో కమల్ హాసన్, సిద్ధార్థ్, రకుల్ ప్రీత్ సింగ్‌కు ప్రశ్న ఎదురయ్యింది. ఆ ప్రశ్న నచ్చని సిద్ధార్థ్.. సీరియస్‌గా రిప్లై ఇచ్చాడు. "నా పేరు సిద్ధార్థ్. గత 20 ఏళ్లుగా నేను తెలుగు ప్రేక్షకులకు తెలుసు. మొదటిసారి ఒక తెలుగు సినిమా తరపున కండోమ్ చేతిలో పట్టుకొని ప్లీజ్ కండోమ్ వాడండి అని చెప్తూ పెద్ద బిల్‌బోర్డ్స్‌పై నా మొహం కనిపించేలా నేను ప్రభుత్వంతో సహకరించాను'' అంటూ అప్పటి రోజులను గుర్తుచేసుకున్నాడు సిద్ధార్థ్. అలాంటి అవగాహనలో పాల్గొన్న మొదటి హీరో తానే అని చెప్పుకొచ్చాడు.2005 నుంచి 2011 వరకు ఎక్కడ మీకు సేఫ్ సె× అనే బోర్డింగ్ కనిపించినా సిద్ధార్థ్ అనే వ్యక్తి చేతిలో కండోమ్ ఉండేది. అలా చేయడం నా బాధ్యత. ఒక ముఖ్యమంత్రి చెప్పారని ఆ బాధ్యత నాకు రాదు. ఒక యాక్టర్‌కు బాధ్యత ఉందా అనే ప్రశ్నకు నేను నో కామెంట్స్ అని చెప్పాలి. ఎందుకంటే అసలు ఆ ప్రశ్నే నాకు అర్థం కాలేదు. ప్రతీ యాక్టర్‌కు సామాజిక బాధ్యత ఉంటుంది. మాకు ఉన్నంత తెలివిలో మేము పనిచేస్తుంటాం. ఏ ముఖ్యమంత్రి అయినా మమ్మల్ని ఏదైనా చేయమని రిక్వెస్ట్ చేస్తే ఆ పని మేము చేస్తాం.

కానీ ఏ సీఎం కూడా మాతో అలా చెప్పలేదు" అని క్లారిటీ ఇచ్చాడు సిద్ధార్థ్. అంతే కాకుండా ఆ ప్రశ్నకు సమాధానం ఇవ్వద్దని రకుల్‌ను, కమల్ హాసన్‌ను కోరాడు సిద్ధు.కొంతకాలం పాటు సినిమాలకు దూరంగా ఉన్న సిద్ధార్థ్.. మళ్లీ యాక్టివ్ అయ్యాడు. బ్యాక్ టు బ్యాక్ తెలుగు, తమిళ సినిమాల్లో నటిస్తున్నాడు. అందులో భాగంగానే శంకర్, కమల్ హాసన్ కాంబినేషన్‌లో తెరకెక్కిన 'భారతీయుడు 2'లో సెకండ్ హీరోగా నటించాడు. ఇప్పటికే ఎన్నో ఇబ్బందుల మధ్య షూటింగ్ పూర్తి చేసుకొని, ఎన్నోసార్లు వాయిదాలు పడిన 'భారతీయుడు 2'.. ఫైనల్ జులై 12న ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమయ్యింది. విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో మూవీ టీమ్ అంతా యాక్టివ్‌గా ప్రమోషన్స్‌లో పాల్గొంటోంది. అలా తాజాగా హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్‌తో పాటు ప్రత్యేకంగా ప్రెస్ మీట్ కూడా జరిగింది.

# పిల్లలమర్రి వృక్షానికి తలమానికం

మహబూబ్ నగర్, ఆ మహా వృక్షానికి ఎంతోపేరు ఉంది. విశ్వంలోనే విశాల వృక్షంగా పేరు సంపాదించుకుంది. 7 దశాబ్దాల చరిత్ర కలిగిన ఆ చెట్టు ప్రపంచంలోనే రెండవ అతి పెద్ద వృక్షంగా చెప్పుకుంటారు.పాలమూరు పర్యాటకానికే తలమానికంగా చెప్పుకునే ఆ వృక్షమే పిల్లల మర్రి. మహబూబ్ నగర్ జిల్లా లో దాదాపు మూడున్నర ఎకరాల పరిధిలో విస్తరించి ఉంది ఈ పిల్లల మర్రి. అయితే నాలుగేళ్ల క్రితం పిల్లల మర్రికి చెందిన ఓ శాఖ చెట్టునుండి విడిపడి నేలకొరిగింది. అప్పటినుంచి పర్యాటకులు చాలా దూరం నుంచే ఈ చెట్టును చూసి వెళ్లవలసి వచ్చింది.నాలుగేళ్లకు ముందు దాకా వైభవోపేతంగా నిలచిన ఈ మహావృక్షానికి తెగులు సోకింది. పైగా చెట్టు కాండానికి చెదలు కూడా వచ్చి చేరాయి.

దీనితో పిల్లల మర్రి శాఖల కొమ్మలు, ఆకులు బాగా దెబ్బతిన్నాయి. చూపులకు పచ్చని పందిరిగా కనిపించే ఈ చెట్టు అలా తయారవడంతో పర్యాటక ప్రేమికులు బాధపడ్డారు. ఇక ఈ చెట్టు ఇలాగే చరిత్రలో కలిసిపోవాల్సిందేనా అనుకున్నారు. మళ్లీ ఇప్పుడు సరికొత్త చిగుళ్లతో రెట్టింపు ఉత్సాహంతో చూపరులను తనవైపునకు తిప్పుకుంటోంది పిల్లల మర్రి. మళ్లీ పర్యాటకుల సందడి మొదలయింది.రోజురోజుకూ హరించుకుపోతున్న పిల్లలమర్రికి ఎలాగైనా పూర్వ వైభవం తేవాలని స్థానిక జిల్లా కలెక్టర్ రొనాల్డ్ రాస్ పూనుకున్నారు. మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ చేసిన కృషి ఫలితంగా పిల్లల మర్రి మళ్లీ తన పూర్వ కళను సంతరించుకుంది. తక్షణమే అటవీ శాఖ అధికారులను పిలిపించుకుని వారి సలహాలు, సూచనలతో పిల్లల మర్రిని కాపాడుకునే ప్రయత్నాలు చేశారు. క్లోరోపెరిపాస్ లిక్విడ్ ను సెలైన్ బాటిళ్లలో నింపారు. ఎక్కడెక్కడ ఊడలకు చెదలు పట్టిందో ఆ ప్రాంతంలో సెలైన్ ద్వారా ద్రావకాన్ని పంపించారు. అలాగే చెట్టు మొదళ్లలో కూడా సేంద్రీయ ఎరువులతో కలిపిన మట్టిని పోశారు. రసాయనాలు కలవని, సహజసిద్ధంగా తయారయిన ద్రావకాలను చెట్టు సంరక్షణకు ఉపయోగించారు. ఎట్టకేలకు వారి కృషి ఫలించింది. మళ్లీ పిల్లల మర్రి చిగుళ్లు తొడగటం ఆరంభించింది. కలెక్టర్ రొనాల్డ్ రాస్ ను ప్రత్యేకంగా అందరూ అభినందిస్తున్నారు. ఇలాంటి కలెక్టర్ జిల్లాకు ఒక్కరైనా ఉన్నా చాలు ప్రతి జిల్లా హరితవనంగా మారుతుందని అంటున్నారు వృక్ష ప్రేమికలు.నాలుగేళ్లుగా దూరం నుంచే చూసి సరిపెట్టుకుంటున్న పర్యాటకులకు జిల్లా అటవీ శాఖ అధికారులు ఓ ప్రకటన చేశారు. ఇకపై పర్యాటకులు పిల్లల మర్రిని దగ్గరగా సందర్శించవచ్చని. కాకపోతే చెట్టు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు.ఎవరూ కూడా చెట్టును చేతితో తాకకూడదని సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. చెట్టు నీడన అత్యంత సమీపంలో దూరం నుండి పిల్లల మర్రిని చూస్తూ ప్రస్తుతం పర్యాటకులు ఎంజాయ్ చేస్తున్నారు.

# ఫిరాయింపుల రాజకీయం

హైదరాబాద్, తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల వ్యవహారంపై ఫిరంగులు పేలుతున్నాయి. ఫిరాయింపుల ఎపిసోడ్‌పై బీఆర్ఎస్– కాంగ్రెస్ మధ్య మాటలయుద్ధం జరిగింది. తమ ఎమ్మెల్యేలను ఎలా చేర్చుకుంటారని బీఆర్ఎస్ సీనియర్ నేత నిరంజన్‌రెడ్డి ప్రశ్నించగా.. గతంలో మీ పార్టీ చేసిందేంటి అని కౌంటర్ ఎటాక్ చేశారు మంత్రి జూపల్లి కృష్ణారావు. తెలంగాణ రాజకీయాల్లో వలసలు జోరుగా కొనసాగుతున్నాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్ నుంచి అధికార కాంగ్రెస్‌లోకి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు క్యూ కడుతున్నారు. ఈ క్రమంలోనే.. ఫిరాయింపుల వ్యవహారం తెలంగాణలో హాట్‌టాపిక్‌గా మారుతోంది. ఈ క్రమంలోనే.. అధికార కాంగ్రెస్ తీరుపై బీఆర్ఎస్ విరుచుకుపడుతోంది. కాంగ్రెస్ పార్టీ ఒకవైపు రాజ్యాంగం విలువలు గురించి చెప్తూ.. మరోవైపు పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తుందని మండిపడ్డారు మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత నిరంజన్‌రెడ్డి. ఏకంగా సీఎం రేవంత్‌రెడ్డే.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇళ్లకు వెళ్లి.. కాంగ్రెస్ కండువాలు కప్పుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా.. ద్వంద్వ విధానాలకు ఎంపీ రాహుల్ గుడ్ బై చెప్పి.. పార్టీ ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించాలని డిమాండ్ చేశారు.ఇక.. ఫిరాయింపుల విషయంలో బీఆర్ఎస్ కామెంట్స్‌కు కాంగ్రెస్ కౌంటర్ ఇస్తోంది. విలువలు గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కి లేదన్నారు మంత్రి జూపల్లి కృష్ణారావు. గత బీఆర్ఎస్ హయాంలో ఫిరాయింపులను ప్రోత్సహించినప్పుడు నిరంజన్‌రెడ్డి ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నీతులు చెప్తుంటే.. వినే స్థితిలో కాంగ్రెస్ లేదన్నారు మంత్రి జూపల్లి కృష్ణారావు. మొత్తంగా.. తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల వ్యవహారం రాజకీయ వర్గాల్లో కాక రేపుతోంది. ఇప్పటివరకు బీఆర్ఎస్ నుంచి ఏడుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌లో చేరడంతో అనర్హత వేటు వేయాలని స్పీకర్‌కు ఫిర్యాదు చేయడంతోపాటు హైకోర్టును ఆశ్రయించింది. ఈ క్రమంలోనే.. ఫిరాయింపుల విషయంలో రాహుల్ మాటలను గుర్తు చేస్తూ.. టీ.కాంగ్రెస్‌పై విరుచుకుపడుతున్నారు బీఆర్ఎస్ నేతలు. అటు.. బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ ఎదురుదాడికి దిగుతుండడంతో పొలిటికల్‌గా హీట్ పెరుగుతోంది.అదే క్రమంలో బీజేపీ కూడా చేరికలను ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే అనైతికంగా కాకుండా గెలిచిన అభ్యర్థులు రాజీనామా చేసి పార్టీలో చేరాలంటున్నారు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్. తెలంగాణలో ఇప్పటికే మంచి ఓటు బ్యాంకు సాధించి జోరు మీద ఉన్న కమలం పార్టీ మంచి నాయకులను తమ పార్టీ వైపు తిప్పుకునేందుకు రాజకీయ వ్యూహాలకు పదునుపెడుతోంది. అందులో భాగంగానే నేరుగా ఎమ్మెల్యేలను, ఎంపీలను చేర్చుకోకుండా రాజీనామా చేసిన తరువాత తమ పార్టీలోకి ఆహ్వానిస్తామని చెబుతోంది.

# అన్యాక్రాంతమవుతున్న ఆలయ భూములు

వరంగల్, అందరికీ వరాలిచ్చి ఆదుకునే దేవుడికే సమస్య వచ్చిపడింది. అన్యాక్రాంతమవుతున్న తన భూములను రక్షించుకోలేకపోతున్నాడు. స్వయంగా ఈ భూమి నాదే అని ఆ దేవుడే దిగివచ్చి కోర్టులో సాక్ష్యం చెప్పినా న్యాయం జరగని పరిస్థితి ఏర్పడింది. కొందరు రాజకీయ భూబకాసురులు తమ పలుకుబడి ఉపయోగించి భూకబ్జాలకు పాల్పడుతున్నారు. ఆలయాలకు సంబంధించిన రికార్డులను తారుమారు చేస్తూ ఇన్నాళ్లు అందినకాడికి దోచుకున్నారు. తెలంగాణలో మొత్తం దేవుడి ఆలయాలకు సంబంధించినవి 4 లక్షలకు పైగా ఎకరాలు ఉన్నట్లు అంచనా. చాలా ప్రాంతాలలో దేవుడికి సంబంధించిన స్థలాలలో కబ్జాదారులు యథేచ్ఛగా షాపింగ్ కాంప్లెక్సులు కట్టుకుని వాటిని అద్దెకు ఇస్తూ తమ జేబులు నింపుకుంటున్నారు.వీటికి సంబంధించిన రికార్డులు కూడా స్పష్టంగా లేకపోవడం కబ్జాదారులకు వరంగా మారింది. ఈ భూములకు సంబంధించిన కోర్టు కేసులు పెండింగ్ లో ఉండిపోవడంతో సంవత్సరాలు తరబడి కబ్జాదారులు తమ పేరిట భూములు మార్చేసుకుని బయట వ్యక్తులకు అమ్ముకుంటున్నారు. అందినకాడికి దండుకుంటున్నారు.పైగా కోర్టులో ఆ భూములకు నిజమైన హక్కుదారులు తామేనంటూ వాదిస్తున్నారు. అవన్నీ తరతరాలుగా తమ ఆధీనంలో ఉన్నాయని, నిజమైన హక్కుదారులు తామేనంటూ కోర్టులో వాదనలు చేస్తున్నారు. దీనితో ఆలయ భూముల వ్యవహారం ఎక్కడకక్కడే తేలడం లేదు.ఈ వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం దేవుడి మాన్యం భూముల ఆక్రమణపై ఉక్కుపాదం మోపనుంది. దేవుడి మాన్యాలు కేవలం ఒక్క తెలంగాణలోనే ఉన్నాయని అనుకోవడం పొరపాటు. అప్పట్లో ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాలకు ఆస్తులు ఉండేవి. రాష్ట్ర విభజన తర్వాత ఆలయాలకు సంబంధించిన భూములు కొన్ని ఏపీలోనే ఉండిపోయాయి. మరికొన్ని ఆలయాలకు తమిళనాడు, కర్ణాటక ప్రాంతాలలోనూ భూములు ఉండటం విశేషం. అయితే ఏ ఆలయానికి ఎక్కడెక్కడ భూములు ఉన్నాయో తెలుసుకోవడం ప్రభుత్వానికి తలనొప్పిగా మారింది. దేవుడి మాన్యం భూములకు ఇకనుంచి జియో ట్యాగింగ్ చెయ్యాలని రాష్ట్ర సర్కార్ భావిస్తోంది. దీనిపై దేవాదాయ శాఖను ఇప్పటికే ఆదేశించింది. ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి గత కొన్నాళ్లుగా దేవాదాయ శాఖ ప్రయత్నిస్తున్నప్పటికీ ఇప్పటికీ ఆలయ భూములపై క్లారిటీ రాలేదు. రికార్డుల పరంగా ఆయా భూముల సరిహద్దులు ఎవరి పొలాల ఆధీనంలో ఉన్నాయి, ఎంతెంత ఉన్నాయో తెలియడం లేదు. లంచాలు మరిగిన అప్పటి రెవెన్యూ అధికారులు రికార్డులు తమ ఇష్టారీతిలో మార్చేశారు. ఇప్పుడంటే కంప్యూటర్లలో రికార్డులు నిక్షిప్తం చేస్తున్నారు. అప్పుడు కేవలం మ్యాన్యువల్ పద్ధతిలోనే ఉండటంతో రికార్డులు మార్చేయడం కొందరు అధికారులకు చాలా సులభతరంగా మారింది.చాలా ప్రాంతాలలో రైతులు దేవుడి భూములను తమ పొలాలలోకి కలిపేసుకుని వాటికి ఉన్న సరిహద్దులను తొలగించి వ్యవసాయం చేసుకుంటున్నారు. పైగా వాటికి పక్కాగా పట్టాదారు పాస్ బుక్కులు కూడా క్రియేట్ చేసుకోవడంతో దేవాదాయ అధికారులకు పెద్ద తలనొప్పిగా మారింది. సంవత్సరాలకు తరబడి వీటిపై కేసులు కొనసాగుతుండటంతో ఇప్పుడు దేవాదాయ అధికారులు సంబంధిత రైతులకు నష్టపరిహారం ఇచ్చి స్వాధీనం చేసుకుందామా ? లేక కోర్టు తీర్పు వచ్చేవరకూ ఆగుదామా అనే మీమాంసలో ఉన్నారు. అనేక ప్రాంతాలలో ఆలయాలకు అపరిమిత ఆస్తులు ఉన్నా..కనీసం దేవుడికి ధూపదీప నైవేద్యాలకు సైతం నోచుకోని దీన స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయి.

# మహిళా సంఘాలకు మహర్దశ

హైదరాబాద్, మహిళా సాధికారత దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాలు, కీలక ప్రాంతాల్లో మహిళా సంఘాలతో  తెలంగాణ వంటకాల అమ్మకం దుకాణాలు ప్రారంభించిన ప్రభుత్వం...గ్రామీణ మహిళల ఆదాయ వనరలు పెంచే దశగా చర్యలు చేపట్టింది. వారితో నాటుకోళ్ల పెంపకం, పౌల్ట్రీ ఫారాలు, పాడి ఉత్పత్తులు విక్రయ కేంద్రాలు, సంచార చేపల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయించనుంది. బ్యాంకుల ద్వారా వారికి ఆర్థికసాయం అందించాలని నిర్ణయించింది.తెలంగాణలో మహిళా సంఘాలకు మహర్దశ పట్టనుంది. ఇప్పటికే డ్వాక్రా సంఘాలకు రుణాలు అందించడం, వడ్డీ రాయితీలతో వారి కాళ్లపై వారు నిలుదొక్కుకునేలా చేయూత అందించిన ప్రభుత్వం...వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు మరో కీలక ముందడుగు వేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో మహిళాల ఆదాయం పెంచే మార్గాలను అన్వేషిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో నాటుకోళ్ల పెంపకం, పౌల్ట్రీఫారాలు ఏర్పాటుతోపాటు పాడి ఉత్పత్తులు, చేపల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసుకునేందుకు ఆర్థికంగా అండగా నిలవాలని నిర్ణయించింది. ఈ మేరకు బ్యాంకులతో చర్చించి మహిళా సంఘాలకు రుణాలు ఇప్పించనుంది. ఆసక్తి, అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి జిల్లాకు 500 మంది డ్వాక్రా సభ్యులకు పాడి పశువులు అందజేయనున్నారు. దీనికి నాలుగున్నర కోట్లు ఖర్చు కానుంది. ఒక్కొక్క సభ్యురాలికి ఒకటి లేదా రెండు పాడి గేదెలను అందజేయనున్నారు. దీనికోసం లక్ష రూపాయలు రుణం ఇవ్వనున్నారు. పశువులు మేపుకునేందుకు అనువైన ప్రాంతం ఉన్న వారికే వీటిని మంజూరు చేయనున్నారు. నాటుకోళ్ల పెంపకం ద్వారా మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడానికి ప్రభుత్వం సాయం అందించనుంది. ఒక్కో జిల్లాకు 3 కోట్లతో రెండు వేల డ్వాక్రా గ్రూప్ సభ్యురాళ్లకు నాటుకోళ్లను అందించనున్నారు. దీనికోసం ఒక్కొక్కరికీ 15వేల రూపాయల రుణం అందజేస్తారు. వీటి ద్వారా దాదాపు 100 వరకు నాటు కోళ్ల పిల్లలను తెచ్చి పెంచుకునే అవకాశం ఉంది. వీటితోపాటు కోళ్ల ఫారాలు పెట్టుకునేందుకూ ఆర్థికసాయం చేయనున్నారు. ప్రతి మండలానికి ఒకటి చొప్పున ఒక్కో యూనిట్‌కు  రెండు లక్షల 91వేల రూపాయలు రుణం అందించనున్నారు. సొంతంగా స్థలం ఉండి షెడ్డు వేసుకుని ఫారం ఏర్పాటు చేసుకునేందుకు ముందుకొచ్చే డ్వాక్రా గ్రూప్ సభ్యురాళ్లకు వీటిని మంజూరు చేయనున్నారు. కోళ్ల ఫారం నిర్వహణపైనా వీరికి శిక్షణ ఇవ్వనున్నారు. అలాగే చేపల విక్రయ కేంద్రాల ఏర్పాటుకు సైతం ప్రభుత్వం రుణం మంజూరు చేయనుంది. పాల విక్రయ కేంద్రాలను సైతం మండలానికి ఒకటి చొప్పున మహిళా సంఘాలకు అందజేయనున్నారు. బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, సినిమా థియేటర్లు, రైతు బజార్లు ఉండే ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తారు. ఒక్కో యూనిట్‌కు లక్షా 90వేల రూపాయల రుణం ఇవ్వను న్నారు. డ్వాక్రా సంఘాలకు ఉమ్మడి ఏపీలోనూ ప్రభుత్వాలు సాయం అందించాయి. మహిళలు ఆర్థికంగా నిలదొక్కునేందుకు వారితో కుట్టు పరిశ్రమలు ఏర్పాటు చేయించారు.అలాగే డ్వాక్వా ఉత్పత్తుల విక్రయాలకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రోత్సహించారు. గేదెలు కొనుగోళ్లు రుణాలు, గొర్రెల పెంపకానికి సాయం వంటివి చేశారు. మళ్లీ ఇప్పుడు రేవంత్‌రెడ్డి సర్కార్ మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదిగేందుకు సాయం చేస్తున్నారు.


# ఓయూలో డీఎస్సీ అభ్యర్థుల ఆందోళన

హైదరాబాద్: డీఎస్సీని వాయిదా వేయాలని ఉస్మానియా వేదికగా డీఎస్సీ అభ్యర్థులు అర్థరాత్రి ఆందోళన నిర్వహించారు. నిన్న ప్రభుత్వం తమ సమస్యలను నెరవేర్చాలంటూ ఆందోళన చేసిన డీఎస్సీ అభ్యర్థులను అరెస్టు చేసి సిటీ కాలేజీ గ్రౌండ్ లో ఉంచారు.రాత్రి సిటీ కాలేజ్ నుండి ఉస్మానియా క్యాంపస్ వరకు అర్థరాత్రి డీఎస్సీ అభ్యర్థులు ర్యాలీగా ఉస్మానియా యూనివర్శిటీకి చేరుకొని ఆందోళన చేపట్టారు. రాత్రి అవుతున్నా మహిళలు అని చూడకుండా.. లైట్లు లేకపోయినా అక్కడే ఉంచారు. కనీసం తాగడానికి నీళ్ళు లేక లైట్లు ఆపేయడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వీరి ఆందోళన పట్టించుకోని విద్యాశాఖ ప్రకటించిన విధంగా జులై 11 నుండి హాల్ టికెట్స్ రిలీజ్ చేస్తామని వెల్లడించింది. యదావిధిగా జులై 18 నుండి డి.ఎస్.సి పరీక్షలు నిర్వహిస్తామని విద్యాశాఖ అధికారులు వెల్లడించింది. దీంతో మా ఆందోళనను అధికారులు పట్టించుకోవడం లేదని, వెంటనే డీఎస్సీని 3 నెలలు వాయిదా వేయాలని అభ్యర్థులు ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నారు. గతంలో టెట్ ఎగ్జామ్ వ్రాసి అర్హత సాధించిన అభ్యర్థులు ఇప్పటికే ఆలస్యమైందన్నారు. కావున వెంటనే డీఎస్సీ పరీక్షలు నిర్వహించాలని వారు కోరుకుంటున్నారు. అయితే ఇప్పుడు మధ్య టెట్ లో అర్హత సాధించిన వారే వాయిదా కావాలంటున్నారు. వీరి ఆందోళనకు విద్యార్థి నాయకులెవరు మద్దతు ఇవ్వకపోవడం గమనార్హం. కానీ ప్రభుత్వం మాత్రం వందల సంఖ్యలోనే ఉద్యోగాలు ఇస్తూ వారిని నిరాశకు గురిచేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని విద్యార్థులు హెచ్చరించారు. ఇక మరోవైపు తెలంగాణలో డీఎస్సీ పరీక్షలను వాయిదా వేయాలని ఉద్యోగార్థులు డిమాండ్ చేస్తుంటే, ప్రభుత్వం నో చెబుతోంది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే పరీక్షలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. డీఎస్సీ పరీక్షలు జులై 18 నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు యథావిధిగా జరుగుతాయని వెల్లడించింది. అభ్యర్థులు సాయంత్రం 5 గంటల నుంచి వెబ్సైట్లో డీఎస్సీ హాల్టికెట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపింది.

# డ్రగ్స్,గంజాయి నివారణలో యువత భాగస్వాములు కావాలి

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




జగిత్యాల, సమాజం నుంచి యువత మంచిని మాత్రమే నేర్చుకోవాలని చెడు వ్యసనాలు, అలవాట్లపై, ఆకర్షితులై జీవితాలు నాశనం చేసుకోకూడదని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.జిల్లా వ్యాప్తంగా మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాలపై అవగాహన చేయడంతో పాటు వినియోగించడం వల్ల కలిగే నష్టలపై  యువతకు, పాఠశాల, కళాశాల విద్యార్థులకు దిశా నిర్దేశం చేసే కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో అవగాహన నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ యువత విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా మంచిగా చదువుకొని ఉన్నత లక్షలను సాధించాలన్నారు. మత్తు పదార్థాలకు మానసికగా  బానిస కావడం ద్వారా అనుకోకుండా క్రైమ్ చేసే అవకాశం ఉందన్నారు. అనుకోకుండా ఏదైనా క్రైం చేసినట్లయితే ఎలాంటి ఉద్యోగం కూడా రాదని నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రాఫిక్ సబ్ స్టాన్స్ యాక్ట్ ప్రకారం శిక్షార్హులు అవుతారని అన్నారు. చట్టాలు బలంగా ఉన్నాయని  తర్వాత బాధపడి లాభం లేదని అన్నారు. కావున డ్రగ్స్,గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సత్ప్రవర్తనతో ఉన్నత లక్ష్యాల ను సాదంచాలనీ సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల నడవడికను, అలవాట్లను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయి గురించిన సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు గాని, డయల్ –100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అన్నారు.  ప్రస్తుత రోజుల్లో అనేక సైబర్ మోసాలు బాగా పెరిగాయి వీటి నుంచి బయటపడేందుకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరాల బారిన పడిన వెంటనే ఆలస్యం చేయకుండా టోల్ ఫ్రీ నెంబర్ 1930 ను ఆశ్రయించాలి అన్నారు. జిల్లాలో డ్రగ్స్ రహిత వాతావరణ నెలకొల్పేందుకు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందిని  డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాలుగా మార్చడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాలు సేవించడం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి విద్యార్థులకు వీడియోల ద్వారా అవగాహన కల్పించారు.. డ్రగ్స్ నివారణలో యువత యొక్క పాత్ర పై ఎస్పీ  అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన విద్యార్థిని, విద్యార్థులకు ఎస్పీ అశోక్ కుమార్ బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్,టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, కళాశాల ప్రిన్సిపాల్ రాజేందర్, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాజకీయాల్లోకి మళ్లీ టీడీపీ...

హైదరాబాద్: తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ఉనికి ఇప్పుడు లేదు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఆ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడు లేడు. కార్యవర్గం కూడా లేదు. అంటే ఓ రకంగా తెలంగాణ టీడీపీ అచేతన స్థితిలో ఉంది. కానీ ఏపీలో ఘన విజయం సాధించి సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత హైదరాబాద్ వచ్చిన చంద్రబాబుకు టీడీపీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. చంద్రబాబునాయుడు టీడీపీ ఆఫీసులో మీటింగ్ పెట్టి పార్టీని బలోపేతం చేస్తామని ప్రకటించారు. చంద్రబాబు పర్యటనపై బీఆర్ఎస్ ఎలాంటి స్పందన అధికారికంగా వ్యక్తం చేయలేదు. కానీ బీఆర్ఎస్ సోషల్ మీడియా మాత్రం అగ్రెసివ్ గా స్పందించింది. చంద్రబాబుపై ఆరోపణల మీద ఆరోపణలు చేసింది. సెంటిమెంట్ రాజకీయాలను ప్రారంభించేశారు. అయితే అనూహ్యంగా కాంగ్రెస్ బహిరంగంగా ఆరోపణలు చేయడం ప్రారంభించింది. కాంగ్రెస్ ను బలహీనం చేసే ప్రయత్నంలోనే బీజేపీ వ్యూహంలో భాగంగానే చంద్రబాబు తెలంగాణలో అడుగు పెట్టారని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆరోపించారు. తెలంగాణలో బీజేపీ గేమ్ స్టార్ట్ చేసిందని టీడీపీని ముందుపెట్టి బీజేపీ పొలిటికల్ గేమ్ ఆడుతోందని టీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గాంధీభవన్‌లో ప్రెస్ మీట్ పెట్టి మరీ విమర్శించారు. . తెలంగాణను కబ్జా చేసే ప్రయత్నం జరుగుతోందని.. ఈ విషయంలో కాంగ్రెస్ కేడర్ అలర్ట్‌గా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. సీఎం హోదాలో చంద్రబాబు తెలంగాణలో అడుగుపెట్టి చంద్రబాబు రెండు కళ్ల సిద్ధాంతంలో రాజకీయం మొదలు పెట్టారని.. కాంగ్రెస్‌ను దెబ్బ కొట్టేందుకు టీడీపీ, జనసేనను బీజేపీ రంగంలోకి దింపిందన్నారు. చంద్రబాబు పావుగా వ్యవహరిస్తున్నాడని.. ఏపీలో చేసిన పొలిటికల్ గేమ్‌ను తెలంగాణలో ఆడాలనుకుంటున్నారని ఆరోపించారు. విభజన సమస్యల పేరుతో చంద్రబాబు తెలంగాణలో ఎంటరయ్యారన్నారు. నిజానికి విభజన సమస్యల పరిష్కారం కోసం.. కాంగ్రెస్ పార్టీ సీఎం అయిన రేవంత్ రెడ్డినే ఆహ్వానించారు. అయినా ఇందులో కుట్ర ఉందని జగ్గారెడ్డి ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల్లో టీడీపీ మూలాలున్న నేతలు .. ముఖ్యంగా సీనియ్ర నేతలు చాలా మంది ఉన్నారు. వీరంతా చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌కు వచ్చిన సందర్భంలో ప్రత్యేకంగా కలిశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు బీఆర్ఎస్ ఎంఎల్ఏలు ఆరెకపూడి గాంధీ, ప్రకాష్ గౌడ్ రం చంద్రబాబుతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. వీళ్ళే కాకుండా మరికొందరు ఎంఎల్ఏలు మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానందగౌడ్, మాగంటి గోపి, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు కూడా చంద్రబాబుతో కలిసినట్లు రాజకీయవర్గాల్లో ప్రచారం జరుగుతోంది.కానీ ఫోటోలు బయటకు రాలేదు. అందరూ మాజీ టీడీపీ నేతలే. అయితే వీరు టీడీపీలో చేరుతారా లేదా అన్నదానిపై స్పష్టత లేదు. ఎందుకంటే రాజకీయంగా ఏ పార్టీలో ఉన్నా చాలా మంది నేతలు టీడీపీ అధినేత చంద్రబాబుపై ప్రత్యేకమైన అభిమానం చూపిస్తారు. తెలంగాణలో ఉన్న ప్రత్యేకమైన రాజకీయ పరిస్థితుల వల్లనే తాము టీడీపీని వీడాల్సి వచ్చిందని.. అంతకు మించి టీడీపీపై చంద్రబాబుపై ఎలాంటి వ్యతిరేకత లేదని చెబుతూ ఉంటారు. ఇలాంటి వారంతా చంద్రబాబును కలిశారు. కానీ వారిది మర్యాదపూర్వక భేటీనేననిచెబుతున్నారు. మళ్లీ టీడీపీలో చేరాలన్న లేదా చేరుతామన్న ఆలోచనను వారు వ్యక్తం చేయలేదు. తెలంగాణలో టీడీపీని బలోపేతం చేస్తామని చెబుతున్నారు కానీ ఇంకా ఎలాంటి కార్యాచరణ ప్రకటించలేదు. స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని అంటున్నారు కానీ అధ్యక్షుడి నియామకం విషయంలోనూ నిర్ణయం తీసుకోలేదు.చంద్రబాబు హైదరాబాద్‌లో బలప్రదర్శన చేయడంతో బీఆర్ఎస్ సోషల్ మీడియా అగ్రెసివ్ గా స్పందించింది. చంద్రబాబు తెలంగాణపై దాడికి వస్తున్నారని గతంలో అన్యాయం చేశారని ఆన్ లైన్ వార్ ప్రారంభించారు. బీఆర్ఎస్ పరాజయానికి తెలంగాణ సెంటిమెంట్ అడుగంటిపోవడమే కారణని.. టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్ గా మార్చడమే కారణమని ఆ పార్టీ నేతలు ఓ క్లారిటీకి వచ్చారు. ఇప్పుడు మళ్లీ తెలంగాణ సెంటిమెంట్ ఆయుధం తెచ్చుకోవాలంటే.. టీడీపీ ఎంట్రీని ఉపయోగించుకోవాలన్న నిర్ణయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. అయితే ఓ వైపు టీడీపీపై బీఆర్ఎస్ సోషల్ మీడియా ఎటాక్ చేస్తున్న సమయంలో పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చంద్రబాబుతో సమావేశం అయ్యారు. తెలంగాణ రాజకీయాల్లో చంద్రబాబు ఎంట్రీ కొన్ని రకాల మార్పులకు కారణం అయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అది బీఆర్ఎస్ కు ప్లస్ అవుతుందా లేదా మైనస్ అవుతుందా అన్నదానిపై ఇంకా లెక్కలు తేలలేదు. అందుకే బీఆర్ఎస్ అగ్రనేతలు అధికారికంగా స్పందించలేదు. కానీ టీడీపీని బూచిగా చూపించే రాజకీయంలో గతంలో బీఆర్ఎస్ ఘన విజయాల్ని సాధించింది. ఈ సారి అలాంటి పరిస్థితులకు అవకాశం వస్తే బీఆర్ఎస్ ఉపయోగించుకుంటుంది. కానీ ఇప్పుడా పరిస్థితి ఉందా లేదా అన్నది కీలకం. అదే సమయంలో తెలంగాణలో తమకు టీడీపీతో పొత్తులు ఉన్నాయని బీజేపీ చెప్పడం లేదు. గ్రేటర్ ఎన్నికల్లో అయినా పోటీ చేస్తామని చెప్పడం లేదు. చివరికి జనసేనతో అయినా కలసి నడుస్తామని చెప్పడం లేదు. ఏపీలో టీడీపీ అధికారంలో ఉంది.

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. ఇలాంటి సమయంలో తెలంగాణలో టీడీపీని ఊపిరి పోసే ప్రయత్నం చేస్తే రాజకీయంగా ఎలాంటి మలుపులు తిరుగుతాయన్నది ఆసక్తికరమే. టీడీపీ బలపడిపోయి ఏకాఏకిన అధికారంలోకి వచ్చే అవకాశం లేదు. కానీ ఆ పార్టీకి గట్టి ప్రజెన్స్ ఉంటి .. కార్యకలాపాలు గట్టిగా నిర్వహిస్తే.. సానుభూతిపరులు ఓటు వేసే అవకాశం ఉంటుంది. ఓటు బ్యాంక్ బలంగా ఉంటుంది. సామాజికవర్గ పరంగా ఓసీల్లో కొన్ని వర్గాలు.. బీసీల్లో కొన్ని వర్గాలు టీడీపీకి ఇప్పటికీ సానుభూతిపరులుగా ఉన్నారు. కానీ ఆ ఓట్లు విజయానికి సరిపోవు. కానీ కూటమిగా మారితే మాత్రం అవి గేమ్ ఛేంజర్ అయ్యే అవకాశాలు ఉంటాయి. ఈ విషయం తెలిసే జగ్గారెడ్డి కాంగ్రెస్ ను బలహీనపరిచే ప్రయత్నం చేస్తున్నారని కాస్త ఆలస్యంగా స్పందించారని అనుకోవచ్చు. మొత్తంగా తెలంగాణ రాజకీయాల్లో చంద్రబాబు మరోసారి సెంటరాఫ్ ఎట్రాక్షన్ అయ్యారు. ఆయన ముందు ముందు తీసుకునే నిర్ణయాలు మరిన్ని మార్పులకు కారణమయ్యే అవకాశాలు ఉన్నాయి.

# పొలిటికల్ స్క్రీన్‌పై పార్టీ ఫిరాయింపుల సినిమా

హైదరాబాద్: తెలంగాణ పొలిటికల్ స్క్రీన్‌పై పార్టీ ఫిరాయింపుల సినిమా సంచలనం రేపుతోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకునే విషయంలో తగ్గేదేలే అంటూ కాంగ్రెస్ ముందుకు వెళ్తుంటే.. తగ్గిన పర్వాలేదు తేల్చుకుంటాం, కొత్త రక్తాన్ని తయారు చేసుకుంటామని బీఆర్ఎస్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. ఎమ్మెల్యేలను ఫాం హౌస్‌కు పిలిపించుకుని కేసీఆర్ మంతనాలు జరిపినా బీఆర్ఎస్ నుంచి ఫిరాయింపులు ఆగడం లేదు. కారు గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యేలు మాజీ సీఎంకు షాక్‌ల మీద షాక్‌లు ఇస్తూనే ఉన్నారు.ఇప్పటికే ఏడుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు ఒక రాజ్యసభ సభ్యులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇంకా రాను రాను జంపింగ్ లు పెరిగే అవకాశం కనిపిస్తోంది. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తెల్ల వెంకట్రావు , కడియం శ్రీహరి , కాలే యాదయ్య, పోచారం శ్రీనివాస్ రెడ్డి, సంజయ్ కుమార్, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిలు కారు దిగి హస్తం నీడకు చేరారు. ఇక కంటోన్మెంట్ బైపోల్స్‌లో బీఆర్ఎస్ సిట్టింగ్ సీటు కోల్పోయింది. దాంతో గత అసెంబ్లీ ఎన్నికల్లో 39 స్థానాల్లో గెలిచిన బీఆర్ఎస్ బలం గడిచిన ఆరు నెలల్లో అసెంబ్లీలో 31 కు పడిపోయింది. ఇంకో 13 మంది అటూఇటు అయితే అసెంబ్లీలో కారు పార్టీకి ప్రతిపక్షహోదా కూడా ఉండదు.మరోవైపు జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశానికి గ్రేటర్ పరిధిలోని ముగ్గురు ఎమ్మెల్యేలు డుమ్మా కొట్టారు. బల్దియా సమావేశానికి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ శాసనసభ్యుడు ప్రకాష్ గౌడ్, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గైర్హాజరయ్యారు. కౌన్సిల్ మీటింగ్‌కు ఎమ్మెల్యేలు కచ్చితంగా హాజరు కావాలని బీఆర్ఎస్ ఆదేశాలు జారీచేసింది. అధిష్టానం ఆదేశాలను ఆ ముగ్గురు ఎమ్మెల్యేలు లైట్ తీసుకోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. దాంతో గ్రేటర్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్న ప్రచారానికి బలం చేకూరినట్లైందిఇక ఇప్పటికే రాజ్యసభ సభ్యుడు కేశవ రావు కాంగ్రెస్ తీర్థం తీసుకోగా.. తాజాగా ఆరుగురు ఎమ్మెల్సీలు భాను ప్రసాద్, సారయ్య, దండే విఠల్, ఎంఎస్ ప్రభాకర్, యెగ్గే మల్లేశం, బుగ్గారపు దయానంద్ లు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. రేపో మాపో మరింత మంది బీఆరెస్ నుంచి కాంగ్రెస్ లో చేరే పరిస్థితి కనిపిస్తుంది. అధికారంలోకి వచ్చిన రెండు సార్లూ అన్ని పార్టీల ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌లో చేర్చేసుకున్నారు కేసీఆర్.. ఆయన నేర్పించిన పాఠమే ఇప్పుడాయనకు బూమరాంగ్ అవుతోంది. ఆ క్రమంలో బీఆర్ఎస్ ఉనికి ప్రశ్నార్థకంగా మారింది.కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యలో పార్టీ ఫిరాయింపుల పర్వం రసవత్తరంగా నడుస్తున్న తరుణంలో ఈ ఎపిసోడ్ లోకి బీజేపీ ఎంట్రీ ఇచ్చింది. ఇప్పటికే పార్టీని వదిలి వెళ్లిన ఎమ్మెల్యేలపై కేసీఆర్ పార్టీ గుర్రుగా ఉంది. వారిపై అనర్హత వేటు వేయాలని డిమాండ్ సైతం చేస్తోంది. చేరుతున్నది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.. చేర్చుకుంటున్నది కాంగ్రెస్.. మధ్యలో బీజేపీకి పనేంటన్నది ఇంట్రెస్టింగ్‌గా మారింది. అదీకాక బీఆర్ఎస్ నుంచి ఏడుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లోకి జంపింగ్ చేస్తే కేవలం ఒకే ఒక్క ఎమ్మెల్యేనే బీజేపీ టార్గెట్ చేస్తోంది.బీజేపీ హిట్‌లిస్ట్‌లో ఉన్న ఆ ఏకైక ఎమ్మెల్యే మాజీ మంత్రి దానం నాగేందర్.. అయనది వాస్తవానికి కాంగ్రెస్ డీఎన్ఏనే, కాంగ్రెస్ పార్టీతోనే తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన దానం నాగేందర్ మధ్యలో ఒక సారి టీడీపీ నుంచి గెలిచినా.. తిరిగి కాంగ్రెస్‌లోకి వచ్చేశారు. రాష్ట్ర విభజన తరువాత మొదటి దఫా 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ తరుపున ఖైరతాబాద్ నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 2018 ఎన్నికలు వచ్చే సరికి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ టికెట్‌తో గెలిచారు. గత ఏడాది ఎన్నికల్లో ఆరో సారి ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన.. తిరిగి సొంత గూటికి చేరిపోయారు. కాంగ్రెస్ టికెట్‌పై సికింద్రబాద్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసి కిషన్ రెడ్డిపై ఓటమి పాలయ్యారు.ఇక్కడివరకు ఆయన రాజకీయ ప్రస్థానం బానే ఉన్నప్పటికి, బీజేపీ దృష్టిలో ఎందుకు పడ్డారు..? దానంపై బీజేపీ ఎందుకు ఫోకస్ చేస్తోంది.? ఆయన మీద అనర్హత వేటు వేయాలని ఎందుకు టార్గెట్ చేస్తోంది..? స్పీకర్ చర్యలు తీసుకోకపోతే హై కోర్టు కెళ్ళి లీగల్ గా ఫైట్ చేస్తామని కాషాయ దళం ఎందుకు హెచ్చరిస్తోంది..? అసలు వారి వ్యూహాలు ఏంటి అనేది ఇప్పుడు పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది.దానం నాగేందర్ పై అనర్హత వేటు వేయిస్తే, ఇక్కడి నుంచి ఉప ఎన్నిక జరిగే అవకాశం ఉంటుంది. ఒకవేళ అదే జరిగితే అదే ఖైరతాబాద్ స్థానం నుంచి పోటీ చేసి గెలువొచ్చనే ప్రణాళికలకు పదును పెడుతోంది కాషాయ దళం 2014 తెలంగాణ మొదటి దఫా ఎన్నికల్లో ఖైరతాబాద్ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకుంది. అప్పట్లో ఆ పార్టీకి టీడీపీతో పొత్తు, జనసేన మద్దతు కలిసి వచ్చాయి. ఇప్పుడు కూడా అదే తరహాలో విజయం సాధించి, మరో స్థానాన్ని తన ఖాతాలో వేసుకోవచ్చనే అంచనాలో బీజేపీ ఉన్నట్లు కనిపిస్తోంది. అందులో భాగంగానే దానం నాగేందర్ ను టార్గెట్ చేసి అనర్హత వేటు వేయించేందుకు బీజేపీ కసరత్తులు చేస్తోంది.మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తు మీద గెలిచిన దానం నాగేందర్, పార్లమెంట్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ లో చేరి, హస్తం గుర్తు పై సికింద్రాబాద్ ఎంపీగా పోటీ చేయడం చట్ట విరుద్ధమంటోంది బీజేపీ.. అన్ని సాక్ష్యాధారాలు అందజేస్తాం దానం నాగేందర్ పై చర్యలు తీసుకోవాలని స్పీకర్ కు కంప్లయింట్ చేదామంటే స్పీకర్ అందుబాటులోకి రావటంలేదంటోంది. ఆయన కార్యాలయంలో ఇస్తే తీసుకోవడంలోదని అందుకే పోస్టల్ ద్వారా స్పీకర్ కు ఫిర్యాదు లెటర్ ను పంపించామని బీజేఎల్పీ చెబుతోంది. చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే లీగల్ గా కోర్టును సంప్రదిస్తామని హెచ్చరిస్తోంది.పార్టీ మారిన ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ ఇప్పటికే ఫిర్యాదు చేసింది. అనర్హత వేటు వేయాలని గులాబీ నేతలు స్పీకర్‌కు ఫిర్యాదు చేసినా వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. ఆ క్రమంలో బీఆర్ఎస్‌తో ఉన్న రహస్య స్నేహంతో ఆ పార్టీ మనుగడను కాపాడేందుకే బీజేపీ ఇప్పుడు అనర్హత రాగం అందుకుందని కాంగ్రెస్ విమర్శిస్తోంది. ఏదేమైనా బీఆర్ఎస్, కాంగ్రెస్ పంచాయతీలోకి బీజేపీ దూరడం హాట్ టాపిక్‌గా మారిందిప్పుడు.

# పాలక పక్షానికి టైమ్ రెమిషన్

హైదరాబాద్: తెలంగాణ ప్రజాక్షేత్రం గుంబనంగా ఉన్నా సుస్పష్టంగానే ఉంది. ఆరు మాసాల కింద ప్రజలిచ్చిన తీర్పు భారీ మార్పుతో పాత ప్రభుత్వం పోయి, కొత్త ప్రభుత్వం కొలువుతీరినా... ఆశించిన వేగంతో మార్పు రావటం లేదనే భావన జనంలో నెమ్మదిగా బలపడుతోంది. 'ఇప్పుడిప్పుడే కద! చూద్దాం ముందెలా ఉంటుందో?' అన్న టైమ్ రెమిషన్ కూడా ఇప్పటికైతే ప్రజలు పాలకపక్షానికి ఇస్తున్నారు. ఈ భావనే పార్టీకి ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో మిశ్రమ ఫలితాలనిచ్చింది. నిరుద్యోగం, వ్యవసాయం (రైతుబంధురుణమాఫీ), పెన్షన్ల పెంపు, రేషన్ కార్డుల జారీ, ఇళ్ల నిర్మాణం... వంటి విషయాల్లో ఆశించిన వేగంతో మార్పు రావట్లేదనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. అసంతృప్తి అక్కడక్కడ పొడసూపుతోంది.లోడ్ షెడ్డింగ్ అని 'సర్కారువారు' ఎన్ని చెబుతున్నా, క్షేత్రంలో కరెంట్ కోతల కటకట ప్రజలు పసిగట్టే స్థాయిలోనే ఉంది. హామీల వల్ల ధరణి విషయంలో జనమింకా ఆశావహంగా ఉన్నారు. ఫిర్యాదులు అపరిష్కృతంగానే ఉండటంతో ఆచరణలో వారికింకా పూర్తితృప్తి లభించడం లేదు. కొత్త ప్రభుత్వమన్న బెరుకేమీ లేకుండా అన్ని స్థాయిల్లో 'కాంగ్రెస్ తరహా' అవినీతి మొదలైందని, అది వికేంద్రీకృతమౌతోందనే భావన ప్రజల్లో వచ్చింది.అధికారుల పాలనలానే సాగుతోంది తప్ప ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్క్ గానీ, అసలు కాంగ్రెస్ మార్క్ గానీ ఇంకా రాలేదంటున్నారు. రాబోయే నాలుగున్నరేళ్ల కోసం కాంగ్రెస్ సర్కారు గ్రాఫ్... పైకా? కిందికా..? అన్నది ఇక్కడ్నుంచే మొదలవచ్చు, అదిప్పుడు 'బాయిలింగ్ పాయింట్' వద్ద ఉంది. ఆరు మాసాల గడువు, సార్వత్రిక ఎన్నికలూ, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్... అన్నీ ముగిసాయి కాబట్టి, సానుకూలతైనా, వ్యతిరేకతైనా వేగం పుంజుకునేది ఇప్పట్నుంచే అని తాజా పరిస్థితుల్ని బట్టి తెలుస్తోంది.పార్టీగా కాంగ్రెస్‌ను ఎలా నడుపుతారనే విషయమై సొంత శ్రేణుల్లోనూ సందేహాలున్నాయి. పార్టీ అధికారంలో ఉన్నపుడు తలెత్తే సమస్య ఇది. అటు పాలనకు, ఇటు పార్టీకి నేతృత్వం వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నుంచి తప్పించి పార్టీ పగ్గాలు మరో నేతకు అప్పగించే కసరత్తు ఢిల్లీ స్థాయిలో జరుగుతోంది.ఎన్నికైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకునే విషయానికి ప్రజలు పెద్దగా ప్రాధాన్యత ఇస్తున్నట్టు లేదు. ఈ చర్యలకు వారి ఆమోదం ఉందనుకోవడానికీ లేదు. 'ఇది అవసరమా?' అని కాంగ్రెస్ శ్రేణులు భావిస్తున్నాయి. బీఆర్ఎస్ చేసిన తప్పే, కాంగ్రెస్ కూడా చేస్తే... ఇద్దరికీ తేడా ఏముంటుంది, ప్రజాతీర్పుకు విలువేముంది? అన్నది వారి ప్రశ్న. దాని వల్ల అదనపు ప్రయోజనం కూడా ఏమీ లేదని, కిందటి సారి ఎన్నికైన కాంగ్రెస్ ఎమ్మెల్యేలంతా బీఆర్ఎస్ చంకన చేరి, కడకు అయిదుగురే మిగిలినా.... ప్రజలు స్పష్టమైన మెజారిటీతోనే కాంగ్రెస్‌ను గెలిపించుకోవడాన్ని వారుదహరిస్తున్నారు.వలసల'ని ప్రోత్సహించడం ద్వారా నాటి బీఆర్ఎస్ పొందిన అదనపు ప్రయోజనం ఏమీ లేకపోగా కడకు ప్రజాగ్రహానికి గురికావాల్సి వచ్చిన సందర్భాన్ని వారు గుర్తుచేస్తున్నారు. జగిత్యాల పాలకపక్ష ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను తాజాగా కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం కొంత దుమారమే లేపింది.ఇది తప్పని, ఇదే నియోజకవర్గానికి పలు దఫాలు ప్రాతినిధ్యం వహించి, ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు టి.జీవన్‌రెడ్డి ఈ చర్యలను వ్యతిరేకిస్తున్నారు. ఎమ్మెల్సీ పదవి రాజీనామాకు ఆయన సిద్ధపడిపోతున్నారు. తనను కనీసం సంప్రదించకుండా జరిపిన ఈ దుందుడుకు చర్యను తానైనా, పార్టీ కార్యకర్తలైనా జీర్ణించుకోలేక పోతున్నారనేది ఆయన వాదన. అధినాయకత్వం ఢిల్లీ పిలిపించి నచ్చజెప్పినప్పటికీ ఆయన వినేలా లేరని తెలుస్తోంది. పార్టీ తరపున పట్టభద్రుల నియోజకవర్గం నుంచి 2019 లో గెలిచిన జీవన్‌రెడ్డి, ప్రస్తుతం శాసనమండలిలో ఉన్నారు. రాజకీయ పార్టీల అంచనాలకు, వాస్తవాలకు కొంత సామ్యం ఉన్నా... పలు విషయాల్లో వ్యత్యాసమే కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. స్వీయ బలం గురించిన బీజేపీ సొంత అంచనాలకు, క్షేత్రంలోని వాస్తవాలకు చాలా వ్యత్యాసం ఉంది.వచ్చే సాధారణ ఎన్నికల నాటికి పదిహేనేళ్ల వరుస పాలన తర్వాత బీజేపీ-ఎన్డీయే ప్రభుత్వం జాతీయ స్థాయిలో గట్టి ప్రజావ్యతిరేకతను ఎదుర్కొంటూ ఉంటుందనేది కాంగ్రెస్ వర్గాల ఆశగా ఉంది. 'ఇండియా' కూటమి తరపున రాహుల్ గాంధీ ప్రధాని అభ్యర్థిగా ప్రొజెక్ట్ అయి ఉంటారని, ఈ అయిదేళ్లు ఇక్కడ సర్కారును కాస్త జాగ్రత్తగా నడుపుకుంటే, కనీసం మరొక్క టర్మ్ అయినా తెలంగాణలో భవిష్యత్తు కాంగ్రెస్‌దే అనే భావన పార్టీ వర్గాల్లోనే కాక వారి సానుభూతిపరుల్లోనూ వ్యక్తమౌతోంది.ఎన్నికల సందర్భంగా ఇచ్చిన 'ఆరు గ్యారెంటీల' మేర హామీల అమలును, పరిపాలనా తీరును ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. కాంగ్రెస్ ఆశిస్తున్నట్టు, ప్రత్యర్థి భయపడుతున్నట్టు... ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్ పూర్తిగా కొట్టుకొని పోలేదు. జనాదరణ కోల్పోయి ప్రభుత్వాన్ని నిలబెట్టుకోలేకపోయినా.... ప్రజాక్షేత్రంలో ఇంకా బలమైన శక్తిగానే బీఆర్ఎస్ కనబడుతోంది.ఎన్నికైన ఎమ్మెల్యేలతో పాటు వివిధ స్థాయి ఇతర నాయకులను ఎంత మేర నిలబెట్టుకోగలుగుతుంది? పార్టీ శ్రేణులకు నాయకత్వం ఏ మేర ధీమా ఇవ్వగలుగుతుంది అన్నదే ప్రశ్న. 'వలస' పరిణామాలతో నిమిత్తం లేకుండా సంస్థాగతంగా, ప్రజా ఉద్యమాల పరంగా పార్టీ కార్యకర్తల్ని క్రియాశీలంగా ఉంచడం, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను ఒక అవకాశంగా మలచుకోవడం పైనే బీఆర్ఎస్ 'పునర్వైభవం' పొందడం ఆధారపడి ఉంటుంది.'వీళ్లు కాకపోతే... మళ్లీ వాళ్లే' అనే జనవాక్యాన్ని బట్టి బీఆర్ఎస్ ఇంకా ప్రజల మదిలో ఉందనే తెలుస్తోంది. విపక్షంగా బీఆర్ఎస్ నిర్మాణాత్మక పాత్ర పోషిస్తూ, ప్రజాపక్షంవహిస్తే దానికి మనుగడ, ప్రత్యామ్నాయంగా నిలిచే సత్తా ఉంటుందనేది జనంలో వ్యక్తమౌతున్న సగటు భావన. ఎమ్మెల్యేలు, ఇతర సీనియర్ నాయకులు పార్టీని వీడి పాలకపక్షంలోకి పోయినా.... బీఆర్ఎస్ బలపడటానికి ఆస్కారం ఉందన్నది వారి అభిప్రాయం.పార్టీ నాయకులు, కార్యకర్తల శ్రేణులతో భేటీ సందర్భంగా వారి అధినేత, మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖరరావు కూడా ఇదే చెబుతున్నారు. 'జనం అవసరాలు, కార్యకర్తల బలం ఆధారంగా కొత్త నాయకత్వాన్ని తయారు చేసుకుందాం' అంటున్నారాయన. తెలంగాణ అస్తిత్వంతో ముడివడి ఉన్న పార్టీ అయినందున, జరిగిన తప్పులకు క్షమాపణ కోరి, సరిదిద్దుకొని చిత్తశుద్ధితో ప్రజా ఉద్యమాలు నడిపితే తిరిగి అధికారంలోకి రాగల అవకాశం బీఆర్ఎస్‌కు ఉంటుంది.

## మొయినాబాద్ ఫాం హౌస్ లో ముజ్రా పార్టీ భగ్నం

రంగారెడ్డి: రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ లోని నజీబ్ నగర్ గ్రామ రెవెన్యూ పరిధిలో గల సాగర్ రిట్రీట్ ఫామ్ హౌస్ లో సోమవారం రాత్రి ఎస్ఓటి పోలీసులు దాడి చేసి ముజ్రా పార్టీ నిర్వహిస్తున్న వారిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. అందులో 6 మంది పురుషులు నలుగురు మహిళలు ఉన్నారు అందులో ముగ్గురు మహిళలు ఢిల్లీ ప్రాంతానికి చెందినవారుగా హైదరాబాద్ లో స్థిరపడి డాన్సర్స్ గా వృత్తిని నిర్వహిస్తున్నారు మీరు హైదరాబాదులో స్థిరపడినట్టు పోలీసులు తెలిపారు. ఒక మహిళ హైదరాబాద్ ప్రాంతానికి చెందినది సింగర్ గా పనిచేస్తుంది తెలుస్తుంది. ఆరుగురు పురుషులు టోలిచౌకి ప్రాంతానికి చెందిన మధ్యతరగతి వ్యక్తులు వీరు వృత్తిపరంగా మటన్ షాపులు నిర్వహింస్తుంటారు వ్యక్తులు గా నిర్ధారించారు పోలీసులు. వీరు ఎలాంటి మాదకద్రవ్యాలు సేవించలేదని కేవలం మద్యం మాత్రమే సేవించారని వారి నుంచి 3 మద్య సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు...

## సెప్టిక్ ట్యాంక్ లో పడిన బాలుని పరిస్థితి విషమం

పెద్దపల్లి: సెప్టిక్ ట్యాంక్ లో పడి బాలుడు తీవ్ర అస్వస్థతకు గురైన సంఘటన పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చోటుచేసుకుంది. మహబూబాబా ద్ కు చెందిన కూలీలు రాముల మ్మ శ్రీనివాస్ ఏడేళ్ల కుమారుడు విలియమ్స్ ప్రభుత్వాసుపత్రిలోని సెప్టిక్ ట్యాంక్ లో పడిపోయాడు. వివరాల్లోకి వెళ్లితే మంగళవారం బాలుడి తండ్రి శ్రీనివాస్ విరోచనాలతో ఆసుపత్రిలో చేరాడు. ఈ క్రమంలో బాలుడు ఆడుకుంటూ సెప్టిక్ ట్యాంక్ లో పడిపోయినట్లు పలువురు గుర్తించి బయటకు తీశారు. అప్పటికి బాలుడు మురుగు నీరు తాగడంతో తీవ్ర అస్వస్థ కు గురయ్యాడు. వైద్య చికిత్సల అనంతరం మెరుగైన వైద్యం కోసం బాలున్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా బాలుని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వాసుపత్రి లో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వల్ల సెప్టిక్ ట్యాంక్ హోల్ తెరిచి ఉండటంతోనే ఈ ప్రమాదం జరిగిందని తల్లిదండ్రులు, పలువురు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రికి వైద్యం కోసం వస్తే ఇంత ఘోరం జరుగుతుందని అనుకోలేదని ఆ తల్లితండ్రులు రోదిస్తుంటే పలువురి కళ్ళు చెమర్చాయి. జిల్లా కేంద్రంలోనే ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఇక మండల, గ్రామాల్లోని ఆసుపత్రుల పరిస్థితి ఎలా ఉంటుందో ఉన్నతాధికారులు అర్థం చేసుకోవాలి. బాధ్యులపై చర్యలు తీసుకొని, ఆ బాలునికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### బల్దియా చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని జగిత్యాల బల్దియా చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ వెల్లడించారు. జిల్లా కేంద్రంలో బల్దియా కార్యాలయంలో మంళవారం బల్దియా చైర్ పర్సన్ అధ్యక్షతన“ ప్రజా దర్బార్ “ కార్యక్రమం నిర్వహించారు. కరెంటు స్తంభాలు, వీధిలైట్లు, డ్రైనేజీల, రోడ్డు, ఖాళీ స్థలంలో చెత్త చెదారం పలు వివిధ సమస్యలున్నాయని తెలుపగా బల్దియా చైర్ పర్సన్ కు ఫిర్యాదులు, వినతుల ద్వారా తెలుపగా బల్దియా అధికారులతో ప్రజల సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని చైర్పర్సన్ ఆదేశించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు.బల్దియా కార్యాలయంలో ప్రతి మంగళవారం నిర్వహించే ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రజలు వార్డుల్లో నెలకొన్న సమస్యలు చేసి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బల్దియా కమిషనర్ సమ్మయ్య, బల్దియా అధికారులు, అర్జీదారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## పిర్జాదీగూడ లో కాంగ్రెస్ కార్పోరేటర్ల ధర్నా

మేడ్చల్: మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు కాంగ్రెస్ కార్పొరేటర్లు ధర్నా దిగారు. సమయానికి జరగవల్సిన కౌన్సిల్ సమావేశం జరపకుండా, బీఆర్ఎస్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి కి అనుగుణంగా వ్యవహరిస్తున్నారని కమిషనర్ పై కాంగ్రెస్ డిప్యూటీ మేయర్ శివ కుమార్ గౌడ్, కాంగ్రెస్ కార్పొరేటర్లు ఆరోపిస్తూ ఆందోళన చేపట్టారు. చివరకు ఈటెల రాజేందర్ రాకతో గొడవ సద్దుమణిగింది. తరువాత వారంతా కౌన్సిల్ మీటింగ్ లో పాల్గొన్నారు. పాలక వర్గంతో కౌన్సిల్ సమావేశంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి పాల్గొన్నారు.

## ఓయూలో విద్యార్థుల అరెస్టు

హైదరాబాద్: రాత్రి నుండి ఓయూలో డీఎస్సీ అభ్యర్థుల ఆందోళన కొనసాగడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసారు. వారిని అరెస్టు చేసారు. ఓయూ ల్యాండ్ స్కేప్ గార్డెన్ వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు. డీఎస్సీ ని వాయిదా వేసి మెగా డీఎస్సీ నిర్వహించాలని అభ్యర్థుల డిమాండ్. నిరుద్యోగుల ఓట్ల తో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు విద్యార్థులను నేడు పట్టించుకోకపోవడం విచారకరమని నినాదాలు చేసారు. ఈ నేపథ్యంలో ఓయూ లో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసారు.

# తెలంగాణ వివిధ కార్పొరేషన్లకు నూతన ఛైర్మన్ల నియామకం

హైదరాబాద్: పలు కార్పొరేషన్ల ఛైర్మన్ల నియామకంపై ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది. 35 మంది ఛైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వం జివొ విడుదల చేసింది. రెండో రోజుల్లో కార్పొరేషన్ ఛైర్మన్లు బాధ్యతలు చేపట్టనున్నారు. మార్చి 15నే జివోలను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసింది. కానీ పార్లమెంట్ కోడ్ ఉన్న నేపథ్యంలో ఇవాళ తిరిగి విడుదల చేశారు.

మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఛైర్‌పర్సన్: శోభారాణి, వికలాంగుల కార్పొరేషన్ ఛైర్మన్: ఎం వీరయ్య, విత్తనాభివృద్ధి ఛైర్మన్: అన్వేష్ రెడ్డి, ఆగ్రో పరిశ్రమల అభివృద్ధి సంస్థ: కాసుల బాలరాజు, సంగీత నాట్య అకడామీ ఛైర్‌పర్సన్: అలేఖ్య పుంజాల, ఎంబిసి కార్పొరేషన్ ఛైర్మన్: జైపాల్, ఆయిల సిడ్స్ అభివృద్ధి సంస్థ ఛైర్మన్: జంగా రాఘవరెడ్డి, బిసి కార్పొరేషన్ ఛైర్మన్: నూతి శ్రీకాంత్, ఎస్‌సి కార్పొరేషన్ ఛైర్మన్: ఎన్ ప్రీతం, ఎస్‌టి కార్పొరేషన్ ఛైర్మన్: బెల్లయ్య నాయక్, గిరిజన కార్పొరేషన్ ఛైర్మన్: కె తిరుపతి, మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్: ఎంఎ జబ్బార్, రాష్ట్ర సహకార సంఘం ఛైర్మన్: మానాల మోహన్‌రెడ్డి, గిడ్డంగుల సంస్థ ఛైర్మన్: నాగేశ్వర్ రావు, ముదిరాజ్ కార్పొరేషన్ ఛైర్మన్: జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మత్స్యసహకార సమాఖ్య ఛైర్మన్: మెట్టు సాయికుమార్, గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్-రియాజ్ , అటవీ అభివృద్ధి చైర్మన్: పొదెం వీరయ్య, ఆర్య వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్: కాల్వ సుజాత, పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్: గురునాథ్ రెడ్డి, సెట్ విన్ ఛైర్మన్: గిరిధర్ రెడ్డి, హస్త కళల అభివృద్ధి ఛైర్మన్: నాయుడు సత్యనారాయణ, ఖనిజాభివృద్ధి సంస్థ ఛైర్మన్: అనిల్, టిజిఐఐసి ఛైర్‌పర్సన్: నిర్మలా జగ్గారెడ్డి, వాణిజ్య ప్రోత్సాహక కార్పొరేషన్ ఛైర్‌పర్సన్: ప్రకాశ్ రెడ్డి, సాంకేతిక సేవల అభివృద్ధి సంస్థ ఛైర్మన్: మన్నె సతీష్ కుమార్, పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఛైర్మన్: చల్లా నరసింహారెడ్డి,

శాతవాహన పట్టాణాభివృద్ధి సంస్థ ఛైర్మన్: కె నరేందర్ రెడ్డి, కాకతీయ పట్టాణాభివృద్ధి చైర్మన్: ఇ వెంకటరామిరెడ్డి, రహదారి అభివృద్ధి సంస్థ ఛైర్మన్: మల్‌రెడ్డి రంగారెడ్డి, పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్: పటేల్ రమేశ్ రెడ్డి,

తెలంగాణ ఫుడ్స్ ఛైర్మన్: ఎంఎ ఫహీమ్

# కౌలు రైతులను గుర్తించే పనిలో సర్కార్...

హైదరాబాద్, రైతు భరోసా స్కీమ్ విధివిధానాల తయారు కోసం రైతుల నుంచి వ్యవసాయ శాఖ సలహాలు, సూచనలు తీసుకుంటున్నది. ఇప్పటివరకు సుమారు 31 వేల మంది రైతులు ఈ స్కీమ్‌పై తమ అభిప్రాయాలు తెలుపగా, అందులో మెజార్టీ రైతులు ఐదెకరాలకు కటాఫ్ పెట్టి రైతు భరోసా స్కీమ్ అమలు చేయాలని కోరినట్లు ప్రభుత్వవర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కటాఫ్ లేకుండా స్కీమ్ అమలు చేయడం వల్ల ప్రజాధనం వృథా అవడంతో పాటు అనుకున్న లక్ష్యం నెరవేరదని అభిప్రాయపడుతున్నట్టు సమాచారం.రైతు భరోసా స్కీమ్ కోసం ఎలాంటి కండీషన్లు పెట్టాలనే అంశంపై త్వరలో జరగనున్న బడ్జెట్ సమావేశాల్లో చర్చకు పెట్టాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఈ లోపు రైతుల నుంచి కూడా అభిప్రాయాలు, సూచనలు తీసుకుంటున్నది. రైతు వేదిక లు, వ్యవసాయ సహకార సంఘాలు, జిల్లా, మండల పరిషత్ సమావేశాల సమయంలో అక్కడికి వచ్చిన రైతులు, రాజకీయ నాయకుల నుంచి వ్యవసాయ శాఖ సలహాలు స్వీకరిస్తున్నది. ఇప్పటివరకు సుమారు 31 వేల మంది నుంచి లిఖిత పూర్వకంగా సలహాలు సేకరించినట్టు తెలిసింది. అందులో మెజార్టీ మంది ఐదెకరాలకు కటాఫ్ పెట్టి, రైతు భరోసా స్కీమ్ అమలు చేయాలని చెప్పినట్టు సమాచారం. అసలైన రైతులకు ప్రయోజనం కలగాలంటే, కండీషన్లు పెట్టాలని సూచించినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు వ్యవసాయ శాఖ సేకరించిన అభిప్రాయాలు, సూచనలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలోని సబ్ కమిటీకి సమర్పించే చాన్స్ ఉంది.త్వరలో మంత్రుల సబ్ కమిటీ రైతులు, రైతు సంఘాలు నుంచి అభిప్రాయాలు సేకరించే అవకాశం ఉంది. అందుకోసం ప్రత్యేకంగా జిల్లాలో పర్యటించే చాన్స్ ఉందని తెలుస్తోంది. ఈ ప్రక్రియ మొత్తం ఈ నెల చివరిలోపు పూర్తి చేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నట్టు తెలిసింది. ఈ లోపు వ్యవసాయ శాఖ మరిన్ని జిల్లాలకు చెందిన రైతుల నుంచి సలహాలు తీసుకోవాలని భావిస్తోంది. లిఖిత పూర్వకంగా మాత్రమే సలహాలు తీసుకోవాలని, వీలైతే రైతు పేరు, ఫోన్ నెంబర్ వివరాలను సేకరించాలని భావిస్తున్నట్టు సమాచారం.రైతు భరోసా స్కీమ్‌ను కౌలు రైతులకు సైతం వర్తింపజేస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్నది. దీంతో కౌలు రైతులను గుర్తించడం పెద్ద సమస్యగా మారిందనే చర్చ జరుగుతున్నది. ఎలా గుర్తించాలి అనే అంశంపై ప్రభుత్వం మల్లగుల్లాలు పడుతున్నట్లు తెలిసింది. కౌలు చేస్తున్న రైతు ఇచ్చిన సమాచారం సరిపోదని, భూ యజమాని తన భూమిని ఫలాన రైతుకు కౌలుకు ఇచ్చినట్టు అఫడవిట్ సమర్పిస్తేనే సమస్యకు పరిష్కారం లభిస్తుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఎంత మంది అఫిడవిట్ ఇచ్చేందుకు ముందుకు వస్తారనే అనుమానం అధికారులకు పట్టుకున్నది.

# తెలంగాణలో టీడీపీ ఫోకస్....

హైదరాబాద్, తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పునర్నిర్మాణం పై చంద్రబాబు ఫోకస్ పెట్టారు. 2023 ఎన్నికల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పోటీ చేయలేదు. దీంతో పార్టీ అధ్యక్షుడిగా ఉన్న కాసాని జ్ఞానేశ్వర్ బిఆర్ఎస్ లోకి వెళ్లిపోయారు. అప్పటినుంచి టీటీడీపీ అధ్యక్ష పదవి ఖాళీగా ఉంది. ఏపీ ఎన్నికలతో బిజీగా ఉండడంతో చంద్రబాబు భర్తీ చేయలేకపోయారు.ఇప్పుడు ఏపీలో పార్టీ అధికారంలో రావడంతో తెలంగాణలో పావులు కదపడం ప్రారంభించారు. నిన్న తెలంగాణ సీఎం రేవంత్ తో ప్రత్యేకంగా భేటీ అయిన చంద్రబాబు విభజన సమస్యలపై చర్చించారు. చర్చలు సానుకూలంగా కొనసాగాయి.గతం మాదిరిగా చంద్రబాబుతెలంగాణ సమాజంలో వ్యతిరేకత తగ్గింది. అందుకే పార్టీ పునర్నిర్మాణంపై దృష్టి పెట్టారు టిడిపి అధినేత చంద్రబాబుతెలుగుదేశం పార్టీపై ఏపీ ముద్ర వేయడంలో సక్సెస్ అయ్యారు కెసిఆర్. ఆంధ్రా పార్టీగా అభివర్ణిస్తూ దాని మూలాలను తెలంగాణలో దెబ్బతీశారు. టిడిపిలోని నాయకత్వాన్ని, క్యాడర్ ను తీసుకున్నారు. అయితే టిడిపి పట్ల చెక్కుచెదరని అభిమానం కూడా ఉంది. ఇప్పటికీ నాలుగు నుంచి ఐదు శాతం సాలిడ్ ఓటు బ్యాంకు తెలుగుదేశం పార్టీకి ఉంది. గ్రేటర్ హైదరాబాదులో సైతం ఆ పార్టీకి బలం ఉంది. అందుకే 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. హైదరాబాద్ తో పాటు ఖమ్మంలో భారీ బహిరంగ సభలు నిర్వహించారు. దీంతో పార్టీ యాక్టివ్ అయ్యింది. కాసాని జ్ఞానేశ్వర్ ను టిడిపిలోకి తీసుకుని నాయకత్వ బాధ్యతలు అప్పగించారు చంద్రబాబు. ఆయన చాలా బాగా పనిచేస్తూ ముందుకు సాగారు. బిజెపితో పొత్తు పెట్టుకోవడం ద్వారా కొన్ని స్థానాలు కైవసం చేసుకోవాలని చంద్రబాబు ఆలోచన చేశారు.తెలంగాణ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన సమయంలో చంద్రబాబు అవినీతి కేసుల్లో చిక్కుకున్నారు. రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉండిపోయారు. బెయిల్ దక్కకపోవడంతో 52 రోజులు పాటు జైల్లో ఉండి పోవాల్సి వచ్చింది. అయితే మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణలో పోటీ చేయకూడదని నిర్ణయించుకున్నారు. ఈ నిర్ణయంతో విభేదించిన కాసాని జ్ఞానేశ్వర్ టిడిపిని విడిచిపెట్టారు. బిఆర్ఎస్లో చేరారు.నాడు బిజెపి విన్నపం మేరకు తెలుగుదేశం పార్టీ పోటీ చేయలేదని టాక్ నడిచింది. అదే సమయంలో టిడిపి క్యాడర్ కాంగ్రెస్ గొడుగు కిందకు చేరింది. తెలంగాణలో అనూహ్యంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడైన రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు. తెలుగుదేశం పార్టీని తొక్కి పెట్టిన కేసీఆర్ అధికారానికి దూరమయ్యారు. ఆ పార్టీ రోజురోజుకు బలహీనమవుతూ వస్తోంది. దీనిని క్యాష్ చేసుకునే పనిలో పడ్డారు చంద్రబాబు. దూరమైన పార్టీ నేతలను టిడిపిలోకి రప్పించి యాక్టివ్ చేయాలని భావిస్తున్నారు. సుదీర్ఘ విరామం తర్వాత ఆయన ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో అడుగుపెట్టారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ చంద్రబాబు నివాసం నుంచి టిడిపి శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించాయి. చంద్రబాబు నాలుగో సారి సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో అడుగుపెట్టనున్నారు. దీంతో టీడీపీ శ్రేణులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఈరోజు తెలంగాణ టిడిపి విషయంలో చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. పార్టీ అధ్యక్ష బాధ్యతలను భర్తీ చేసే ఛాన్స్ కనిపిస్తోంది. తెలంగాణలో పార్టీ అభివృద్ధిపై ఫోకస్ పెట్టేందుకు చంద్రబాబు ప్రత్యేక వ్యూహరచనతో ముందుకు వెళ్తున్నట్లు సమాచారం.

# లోకల్ బాడీ ఎన్నికలపై కమలం గురి...

హైదరాబాద్, లోక్‌సభ ఎన్నికల్లో ఎనిమిది ఎంపీ స్థానాల గెలుపు జోష్ ను భారతీయ జనతా పార్టీ కంటిన్యూ చేయాలని చూస్తోంది. ఢిల్లీలో గద్దెనెక్కిన కాషాయ పార్టీకి గల్లీలో గెలుపు కోసం పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని చూస్తోంది. అందుకు బీజేపీ కార్యవర్గ సమావేశం వేదికగా కార్యాచరణ సిద్ధం చేయబోతోంది.తెలంగాణ బీజేపీ లోకల్ బాడీ ఎన్నికలపై ఫోకస్ పెట్టింది. స్థానిక సంస్థల ఎన్నికలకు క్యాడర్ ను సమాయత్తం చేయడమే ప్రధాన ఎజెండాగా పెట్టుకుని కాషాయ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించబోతుంది. ఈ నెల12న హైదరాబాద్ శివారులోని శంషాబాద్ ప్రాంతంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర కార్యవర్గ సమావేశాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశాలకు ముందుగా పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సమావేశం నిర్వహించనున్నారు. కోర్ కమిటీలో తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో బీజేపీ నేతలు ప్రకటించనున్నారు. ఈ సమావేశాలకు బీజేపీ జాతీయ సంస్థాగత ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ హాజరయ్యే అవకాశాలున్నాయి. గ్రౌండ్ లెవల్‌లో పార్టీ బలంగా ఉంటేనే తెలంగాణలో అధికారం సాధించడం ఈజీ అవుతుందని గుర్తించిన కాషాయ పార్టీ అగ్రనేతలు.. ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. 8 లోక్‌సభ స్థానాల్లో విజయం సాధించిన తెలంగాణ బీజేపీ.. కేవలం ఢిల్లీలో గెలిచే పార్టీ అనే ముద్రను తొలగించుకుని గల్లీలో కూడా సత్తా చూడాలని కమలనాథులు భావిస్తున్నారు. రాబోయే ఆరు మాసాల వ్యవధిలోనే పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలు జరిగే అవకాశముంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 14 శాతానికి పైగా ఓట్లు.. 8 అసెంబ్లీ స్థానాలను సాధించిన బీజేపీ.. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో 35 శాతానికి పైగా ఓట్లతో 8 పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్ల శాతాన్ని పెంచుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. లోక్ సభ ఎన్నికల్లో వచ్చిన ఓట్ల శాతాన్ని తిరిగి లోకల్ బాడీలో సాధించడం బీజేపీ ముందున్న పెద్ద సవాల్. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా.. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో మాదిరిగా కొట్లాడతామని చెబుతున్నారు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్.రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో 8 స్థానాల్లో గెలిపించిన తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ ఓ తీర్మానాన్ని ప్రవేశపెట్టబోతున్నారు. తెలంగాణ నుంచి ఇద్దరికి కేంద్ర మంత్రివర్గంలో అవకాశం ఇచ్చినందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు చెబుతూ మరో తీర్మానాన్ని ప్రవేశపెట్టబోతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై ఎలాంటి పోరాటాలు చేయాలనే దానిపై రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో చర్చించనున్నారు. మొత్తానికి లోకల్ బాడీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది.

రాష్ట్ర కొత్త సారథి పేరును ప్రకటిస్తారా? మరికొన్నాళ్లు వాయిదా వేస్తారా? కిషన్ రెడ్డి సారథ్యంలోనే లోకల్ బాడీ ఎన్నికలకు వెళ్తారా? అన్నది మాత్రం సస్పెన్స్ గానే మిగిలింది.

# పెరుగుతున్న డెంగ్యూ కేసులు

నిజామాబాద్, వర్షాకాలం వచ్చిందంటే దోమల బెడద పెరుగుతుంది, వాటితో రోగాలు పెరుగుతాయి. గత కొద్దిరోజులుగా తెలంగాణలో డెంగ్యూ కేసుల సంఖ్య పెరుగుతోంది. వర్షాలు కురుస్తుండటంతో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. రాష్ట్రంలో గత నెల జూన్ లో మొత్తం 263 డెంగ్యూ పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఇక 9 మలేరియా కేసులు రికార్డు అయినట్లు రాష్ట్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది.గతేడాదితో పోల్చితే ఈ ఏడాది డెంగ్యూ పాజిటివ్ కేసులు స్వల్పంగా తగ్గాయని పేర్కొంది. సీజనల్ వ్యాధులు విజృంభించేందుకు అనుకూలమైన వాతావరణం ఉన్న నేపథ్యంలో?. అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను ఆదేశించింది.గతేడాది జూన్ లో తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 284 కేసులు నమోదు కాగా... ఈ ఏడాది జూన్ లో 263 కేసులు నమోదైనట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది. గతేడాదితో పోల్చితే 21 కేసులు తగ్గాయి. ఇక గతేడాది జూన్ లో మొత్తం 14 మలేరియా కేసులు నమోదవ్వగా.. గత నెల జూన్ లో కేవలం 9 కేసులు రికార్డయ్యాయి. అయితే ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో? కేసుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయి.డెంగ్యూ కేసులు పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో?. మానవ వనరులు, మందులు, ఔషధాల లభ్యతపై దృష్టి పెట్టాలని ఆరోగ్యశాఖ? జిల్లా అధికారులకు సూచించింది. రోజువారీ కేసు రిపోర్టింగ్ తో పాటు అవగాహన కార్యక్రమాలకు సంబంధించి జిల్లా అదనపు కలెక్టర్లతో పాటు పంచాతయతీ కార్యదర్శులతో సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవాలని వైద్యారోగ్యశాఖ కార్యదర్శి ఆదేశించారు.మరోవైపు అన్ని ప్రైవేటు ఆస్పత్రుల నుంచి డెంగ్యూ కేసుల వివరాలను సేకరిస్తున్నట్లు ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. దోమల ఉత్పత్తిని అరికట్టేందుకు 10 నుంచి 15 రోజులకు ఒకసారి ఫాగింగ్ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఫాగింగ్ లాగ్‌బుక్స్‌ను సక్రమంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.డెంగ్యూ కూడా దోమల ద్వారా సంక్రమించే వ్యాధి. ప్రత్యేకంగా ఏడిస్ ఈజిప్టి అనే దోమ కాటు ద్వారా వ్యాప్తి చెందుతుంది, ఈ దోమలు రాత్రి కంటే కూడా పగటిపూట ఎక్కువ దాడి చేస్తాయి.

కాబట్టి పగటివేళలో కుట్టే దోమలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.చెప్పలేని జ్వరం, నిరంతర తలనొప్పి, కళ్ళలో నొప్పి (కనురెప్పల చుట్టూ), ఒళ్లు నొప్పులు, మంటతో కూడిన కీళ్ల నొప్పులు, అనారోగ్యానికి గురైన కొద్ది రోజులలో దద్దుర్లు కనిపించడం వంటి లక్షణాలు ఉంటాయి. అదనంగా నిరంతర వాంతులు, చిగుళ్లలో రక్తస్రావం, సులభంగా గాయాలు, కడుపు నొప్పి వంటి ఇతర సూచికలను గమనించాలి. ఈ లక్షణాలలో ఏవైనా వ్యక్తమైతే, తక్షణ వైద్య సహాయం తీసుకోవడం అత్యవసరం అని డాక్టర్లు చెబుతున్నారు.దోమకాటుకు గురికాకుండా ఉండేందుకు శరీరాన్ని నిండుగా కప్పి ఉంచే దుస్తులు, ఫుల్ స్లీవ్‌లు ధరించాలని సూచిస్తున్నారు. అలాగే శరీరానికి దోమల వికర్షక క్రీములు కూడా రాసుకోవాలని, ఇంటి పరిసరాల్లో దోమలు వృద్ధి చెందకుండా ఉండేందుకు నీరు నిల్వకాకుండా చూసుకోవాలని చెబుతున్నారు. దోమల నివారణ మందులు, దోమతెరలు వాడాలని సూచించారు.

# రేషన్ కార్డులలో మార్పులకు..ఓకే...

వరంగల్, రేషన్ కార్డులకు సంబంధించి మరో కీలక అప్డేట్ వచ్చేసింది. ఓవైపు కొత్త రేషన్ కార్డుల మంజూరుకు కసరత్తు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం? మరోవైపు ఎడిట్ ఆప్షన్ ను అందుబాటులోకి తీసుకొచ్చింది.ప్రభుత్వ తాజా నిర్ణయంతో రేషన్ కార్డుల్లో మార్పులు చేసుకునే వీలు ఉంది. మీసేవా కేంద్రాల్లో అందుబాటులోకి వచ్చింది. ఇప్పటికే ఉన్న రేషన్ కార్డుల్లో పేరు మార్పులతో పాటు ఇప్పటి వరకు పేర్లు ఎక్కనివారు కూడా ఎంట్రీ చేసుకునే వీలు ఉంది. సవరణల కోసం మీసేవా కేంద్రాలకు వెళ్లి అప్లికేషన్ సమర్పించాల్సి ఉంటుందిమరోవైపు త్వరలోనే తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నారు. పాత వాటిస్థానంలో కొత్త రూపంలో కార్డులు అందించనున్నారు. కొత్తకార్డుల మంజూరు దిశగా ఇప్పటికే సర్కార్ కసరత్తు చేయగా.. ఎన్నికల కోడ్ తర్వాత ఆగిపోయింది. కోడ్ ఎత్తివేయటంతో కీలక నిర్ణయాలు తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది.కొత్త కార్డుల మంజూరుపై కేబినెట్ భేటీలో చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఆ వెంటనే ఉత్తర్వులు జారీ అవుతాయని తెలుస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. కొత్త కార్డుల కోసం అవకాశం ఇస్తే? మరో 10 లక్షలు కుటుంబాల నుంచి దరఖాస్తులు వస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు.ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా తెల్ల కాగితంపై రేషన్ కార్డుల కోసం ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించింది. అంతేకాకుండా కుటుంబ సభ్యుల వివరాలను చేర్చే వారి నుంచి కూడా అప్లికేషన్లను తీసుకుంది. అయితే వీటి కోసం సదరు కుటుంబాలు? తెల్ల కాగితంపై రాసి దరఖాస్తు చేసుకున్నాయి.కొత్త రేషన్ కార్డులపై నిర్ణయం తీసుకుంటే? ఈసారి మీసేవా పోర్టల్ ద్వారా స్వీకరించే అవకాశం ఉంది.ఉమ్మడి రాష్ట్రంలో ఒక చిన్న పుస్తకం తరహాలో రేషన్ కార్డులు ఉండేవి. కుటుంబ యాజమాని పేరుపై కార్డు జారీ చేశారు. కార్డులు కుటుంబ సభ్యుల ఫొటో, పూర్తి వివరాలు ఉండేవి. ఆ తర్వాత వీటిస్థానంలో రైతు బంధు పాస్‌బుక్ సైజ్‌లో రేషన్ కార్డులు అందించారు. ఈ కార్డుల్లో ముందువైపు కుటుంబ సభ్యుల ఫొటో, కుటుంబ సభ్యుల వివరాలు ఉండేవి.వెనుక భాగంలో చిరునామా, ఇతర వివరాలు ఉండేవి. అయితే అనంతరం ఆ తర్వాత రేషన్ కార్డుల స్థానంలో ఆహార భద్రత కార్డులు జారీ చేశారు. సింగిల్ కార్డులో యజమాని, కుటుంబ సభ్యుల ఫొటో లేకుండా ముద్రించారు. కార్డుదారు, కుటుంబ సభ్యులు, రేషన్ షాపు వివరాలు మాత్రమే కార్డులో ఉండేవి. ఇప్పుడు వీటి స్థానంలో కొత్త తరహాలో రేషన్ కార్డులను ఇవ్వాలని తెలంగాణ సర్కార్ భావిస్తోంది. దీనిపై కేబినెట్ లో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.ప్రతి స్కీమ్ కు రేషన్ కార్డును ప్రమాణికంగా పరిగణిస్తున్న నేపథ్యంలో?. కొత్త కార్డుల కోసం చాలా మంది ఎదురుచూస్తున్నారు. త్వరలోనే వీటిపై ప్రభుత్వం ప్రకటన చేసే అవకాశం ఉంది.

# బ్యాంకులపై ఆర్బీఐ కొరడా..

ముంబై, దేశ ఆర్థిక వ్యవస్థ సక్రమంగా ఉండేలా చూడడంలో భారతీయ రిజర్వ్ బ్యాంకు (ఆర్బీఐ) చాలా కీలకంగా వ్యవహరిస్తుంది. దేశంలో డబ్బు ప్రవాహాన్ని నియంత్రించడం, ద్రవోల్బణం లేకుండా చూడడం, వివిధ బ్యాంకులకు సహాయ సహకారాలు అందజేయడం దీని ప్రధాన విధులు. తద్వారా దేశంలో ఆర్థిక స్థిరత్వం కలగడం, అభ్యున్నతి దిశగా పయనించడానికి అవకాశం కలుగుతుంది.రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా దేశంలోని వివిధ బ్యాంకుల కార్యకలాపాలను పర్యవేక్షిస్తుంది. వాటికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుంది. ఒకవేళ ఆ బ్యాంకులు నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటుంది. దీనిలో భాగంగా ఇటీవల పంజాబ్ నేషనల్ బ్యాంకుకు రూ.1.31 కోట్ల జరిమానా విధించింది. అలాగే షింషా సహకార బ్యాంకు లైసెన్స్ ను రద్దు చేసింది. ఆయా బ్యాంకులు నిబంధనలను సక్రమంగా పాటించకపోవడంతో ఈ చర్యలు తీసుకుంది.పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్బీ) రుణాలు, అడ్వాన్స్ లు, కేవైసీకి సంబంధించి కొన్ని నిర్దిష్ట ఆదేశాలను పాటించలేదు. ఆ బ్యాంక్ ను 2022 మార్చి 31న తనిఖీ చేసినప్పుడు రిజర్వ్ బ్యాంక్ ఈ విషయాన్ని గమనించింది. వాటిపై సమాధానం చెప్పాలని బ్యాంకుకు నోటీసులు జారీ చేసింది. దానికి పీఎన్బీ నుంచి వచ్చిన ప్రత్యుత్తరాన్ని పరిగణనలోకి తీసుకున్న తర్వాత జరిమానా విధించింది.సబ్సిడీలు / వాపసులు / రీయింబర్స్‌మెంట్ల ద్వారా ప్రభుత్వం నుంచి స్వీకరించదగిన మొత్తాలకు వ్యతిరేకంగా రెండు రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యంలోని కార్పొరేషన్‌లకు వర్కింగ్ క్యాపిటల్ డిమాండ్ రుణాలను పీఎన్బీ మంజూరు చేసినట్లు ఆర్బీఐ గుర్తించింది. అలాగే కొన్ని ఖాతాలలో వ్యాపార సంబంధాల సమయంలో కస్టమర్ల గుర్తింపు, వారి చిరునామాలకు సంబంధించిన రికార్డులను భద్రపరచడంలో విఫలమైంది. దీంతో పంజాబ్ నేషనల్ బ్యాంక్‌పై రూ. 1.31 కోట్ల ద్రవ్య పెనాల్టీ విధించింది.కర్ణాటకలోని షింషా సహకార బ్యాంక్ పైనా ఆర్బీఐ చర్యలు తీసుకుంది. ఆ బ్యాంకు ఆర్థిక పరిస్థితి దిగజారుతున్న నేపథ్యంలో దాని లైసెన్స్‌ను రద్దు చేసింది. దీంతో జూలై 5వ తేదీ సాయంత్రం నుంచి బ్యాంకింగ్ వ్యాపారం నిలిచిపోయింది. బ్యాంకును మూసివేయడానికి, అలాగే బ్యాంకు కోసం లిక్విడేటర్‌ను నియమించడానికి ఆర్డర్ జారీ చేయాలని కర్ణాటక సహకార సంఘాల రిజిస్ట్రార్‌ను కూడా కోరింది. లిక్విడేషన్ ప్రకారం డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ (డీఐసీజీసీ) నుంచి రూ. 5 లక్షల వరకు ఖాతాదారులు డిపాజిట్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ స్వీకరించడానికి అర్హులు. షింషా బ్యాంకులో 99.96 శాతం డిపాజిటర్లు డీఐసీజీసీ నుంచి తమ డిపాజిట్ల పూర్తి మొత్తాన్ని స్వీకరించడానికి అర్హులు అని ఆర్‌బీఐ తెలిపింది.షింషా బ్యాంకుకు తగిన మూలధనం, సంపాదన అవకాశాలు లేవని ఆర్బీఐ తెలిపింది. అందువల్ల దాని కొనసాగింపు డిపాజిటర్ల ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తుందని వివరించింది. ఈ ఏడాది మార్చి 31 నాటికి ఆ బ్యాంకు ఖాతాదారులకు సంబంధించి బీమా చేసిన డిపాజిట్లలో రూ.11.85 కోట్లను ఇప్పటికే డీఐసీజీసీ చెల్లించింది.

# 20 ఏళ్లలో 20 కోట్లు

హైదరాబాద్, గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి సీనియర్లు గెలిచినా, సంగారెడ్డిలో మాత్రం షాకింగ్ ఫలితం వచ్చింది. రెబల్ అండ్ ఫైర్ బ్రాండ్ అయిన జగ్గారెడ్డి ఓటమితో కుంగిపోలేదు, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. ఈ క్రమంలో సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసినా, ఎమ్మెల్యేగా ఓడిపోయినందుకు చాలా ప్రశాంతంగా ఉన్నానని చెప్పి భిన్నమైన కామెంట్లు చేశారు. తన కూతురికి పెళ్లి చెయ్యాల్సి ఉందని, మరోవైపు కొడుకు బిజినెస్ పెడుతా డబ్బులు కావాలని అడుగుతున్నాడని చెప్పారు. అయితే తన జీవితం మొత్తం అప్పులు తీర్చడానికే సరిపోతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. సంగారెడ్డిలో బోనాలు, దసరా ఉత్సవాల కోసం ఈ 20 ఏళ్లలో దాదాపు 20 కోట్ల రూపాయలు ఖర్చు చేశానన్నారు జగ్గారెడ్డి. సంగారెడ్డి ప్రజల కోసం తాను అందుబాటులో ఉంటానన్నారు. రెండు నెలల తర్వాత ప్రతి సోమవారం సంగారెడ్డిలోని రాంనగర్ లో జగ్గారెడ్డి తన ఇంటి వద్ద అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తా అన్నారు. కార్యకర్తలు ఎవరు గాంధీ భవన్ కి రావొద్దు అని, మీరు వచ్చినా తాను కలవలేను, మాట్లాడలేను అని స్పష్టం చేశారు. మొన్నటి ఎన్నికల్లో ఓడిపోవడంతో తాను రిలాక్స్ అవుతున్నానని, ఆ మాటలు మనస్ఫూర్తిగా చెబుతున్నా అన్నారు. ఎన్నికల్లో ఓడినా ప్రశాంతంగా ఉన్నానని చెప్పడంతో ఆయన అనుచరులు, స్థానిక కాంగ్రెస్ నేతలు జగ్గారెడ్డి తీరుతో ఆశ్చర్యపోతున్నారు. అయితే సంగారెడ్డి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎవరు కూడా తాను ఎమ్మెల్యేగా ఓడిపోయనని ఫీల్ కావొద్దని జగ్గారెడ్డి చెప్పారు. తెలంగాణలో తమ ప్రభుత్వమే అధికారంలో ఉంది కనుక నియోజకవర్గ అభివృద్ధి కోసం పనులు చేసుకుందాం అన్నారు. సంగారెడ్డి ప్రజల కోసం మనం జవాబుదారీగా ఉండాలని స్థానిక పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎన్నికలకు ముందు తన విజయంపై ఎంత ధీమా వ్యక్తం చేశారో, ఓటమి అనంతరం సైతం జగ్గారెడ్డి తీరులో ఏ మార్పు లేదు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**